



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 109, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 మంగళవారం - 21 - మే - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

ఒకే ఫోన్ నంబర్‌ను అనేక బ్యాంక్ ఖాతాలకు లింక్ చేసిన వారికి కొత్త నోటీసు

## ఒకే ఫోన్ నెంబర్ తో రెండు బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్నవారికి హెచ్చరిక.!

ఢిల్లీ: ఈరోజుల్లో ప్రతి ఒక్కరు కూడా బ్యాంక్ ఖాతా ను కలిగి ఉన్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరికి కనీసం ఒక బ్యాంకు ఖాతా ఉంటుంది. ఎందుకంటే నేటి కాలంలో బ్యాంకు ఖాతా లేకుండా ఏ పని జరగడం లేదు. అయితే బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలి అనే నిబంధన అయితే లేదు కానీ ప్రభుత్వ హామీలు పొందాలంటే కచ్చితంగా మిగతా 2లో..



## లోయలో పడిన వ్యాన్.. 17 మంది మృతి

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి 20 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 25 మంది గాయాలపాలయ్యారు. కవార్ధాలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. సెమ్హరా గ్రామానికి చెందిన గిరిజనులు తునికాకు సేకరణ కోసం సమీపంలోని అడవికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న పికప్ వ్యాన్ కుక్‌దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహపానీ గ్రామ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి 20 అడుగుల మిగతా 2లో..

- మోడీ వర్సెస్ రాహుల్ గాంధీ
- ఆసక్తికరంగా ఆ రెండు స్థానాలు
- అమేథీ, రాయబరేలీపైనే అందరి దృష్టి
  – గాంధీ కుటుంబానికి కంచుకోటలుగా రెండు నియోజకవర్గాలు
- ఈ సారి పట్టు నిలుపుకుంటే బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినట్టే : రాజకీయ విశ్లేషకులు


# ఐదేండ్ల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరు



న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో యూపీలోని రాయబరేలీ, అమేథీ లోక్సభ స్థానాలు ప్రత్యేకమైనవి. ఎందుకంటే.. ఆ రెండు స్థానాలు కాంగ్రెస్కు కంచుకోటలు. రాయబరేలీకి ఇందిరాగాంధీ, ఆమె భర్త, అలాగే సోనియా గాంధీలు ప్రాతినిధ్యం వహించారు. ఇక అమేథీ నుంచి రాజీవ్ గాంధీ, సోనియా, రాహుల్ గాంధీలు విజయం సాధిస్తూ వచ్చారు. గత లోక్సభ ఎన్నికల్లో అమేథీ నుంచి రాహుల్ గాంధీ ఓడిపోయినా.. రాయబరేలీ నుంచి మాత్రం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విజయం సాధించారు. ఇప్పుడు ఇదే రాయబరేలీని సోనియా గాంధీ ప్రస్తుతం రాహుల్ గాంధీ కోసం త్యజించారు. దీంతో రాయబరేలీ నుంచి రాహుల్ బరిలో నిలవటంతో ఈ స్థానం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. '2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయినప్పటికీ రాయబరేలీ, అమేథీ స్థానాలను మాత్రం గాంధీ కుటుంబం గెలవగలిగింది. అప్పటి వరకు ఈ రెండు నియోజకవర్గాలు గాంధీ కుటుంబానికి పర్యాయపదాలుగా ఉన్నాయి. భారత రాజకీయాలలో గాంధీ కుటుంబం 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు దేశాన్ని పాలించింది. మూడు తరాల ప్రధానులు.. జవహర్లాల్ నెహ్రూ, అతని కుమార్తె ఇందిరా గాంధీ, మనవడు రాజీవ్ గాంధీలు ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, దాని నుంచి బయటికి వచ్చినప్పుడు.. అమేథీ, రాయబరేలీలు వేరు చేయబడ్డాయి. ఆ రెండు స్థానాలు చాలా వరకు ఆ కుటుంబానికి అండగా నిలిచాయి' అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేశారు. 2019లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అమేథీలో 55,000 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి మిగతా 2లో..

**రాహుల్ రాయబరేలీ నుంచి పోటీ చేస్తుండగా.. అమేథీ నుంచి ఇరానీపై గాంధీ కుటుంబానికి దగ్గరి వ్యక్తి అయిన కిషోరీ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు. యూపీలో కాంగ్రెస్కు అతిపెద్ద మిత్రపక్షమైన సమాజ్వాదీ పార్టీ(ఎస్పీ) జాతీయ అధికార ప్రతినిధి అమీక్ జమీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో బీజేపీకి సవాలు విసురుతున్న కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి యూపీలోని 80 సీట్లలో 20 వరకు గెలుచుకోగలదని ఆయన జోస్యం చెప్పారు.**

## ముగిసిన లోక్ సభ ఐదో విడత పోలింగ్



2

- వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో పోలింగ్
- సాయంత్రం 5 గంటల వరకు 56.68 శాతం పోలింగ్ నమోదు
- మిగిలి ఉన్న మరో రెండు విడతల పోలింగ్

## అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్



2

కేజ్రీవాల్ కస్టడీని 14 రోజులు పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్

ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి

## నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం..
# కోతలప్పుడు వేస్తే ఏం లాభం..?

- మాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు
- ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ప్రజలకు అర్థమయిందన్న కేటీఆర్
- పదేళ్ల కాలంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడి
- తాము చేసిన పనులకు ప్రచారం చేసుకోలేకపోయామని వ్యాఖ్య



వివరాలు 2లో..

ఇల్లందు : బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. తెలంగాణలో ఏ గ్రామానికి, పట్టణానికి, జిల్లా కేంద్రానికి వెళ్లిన ప్రస్ఫుటమైన మార్పు కనబడుతుంది. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే.

## 150 పేజీలతో కూడిన నివేదికను
# డీజీపీకి అందించిన సిట్

- ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత హింసాత్మక ఘటనలు
- దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు
- తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై సిట్ దర్యాప్తు
- సిట్ నివేదికను సీఈవో, సీఈసీకి పంపనున్న ఏపీ ప్రభుత్వం




వివరాలు 2లో..

అమరావతి: ఏపీలోని పలు జిల్లాల్లో పోలింగ్ నేపథ్యంలో జరిగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సిట్ నియామకానికి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో సిట్ ను నియమించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పోలింగ్ రోజున, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ మేరకు 150 పేజీలతో ప్రాథమిక నివేదిక రూపొందించిన సిట్... ఆ నివేదికను నేడు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు సమర్పించింది. సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను

## మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

- రిమాండ్‌ను జూన్ 3 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు
- జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు
- రెండు నెలలుగా తీహార్ జైల్లో కవిత



ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం పొడిగించింది. కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం పాలసీ కేసులో కవితను రెండు నెలల క్రితం ఈడీ అరెస్ట్ చేసింది. రెండు నెలలుగా ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. మిగతా 2లో..

## పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంతవరకూ రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరు



వివరాలు 2లో..

- మోదీ మరోసారి ప్రధాని అయితే రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేస్తున్నారు
- పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంత వరకు రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరు
- ఎన్నికల తర్వాత బైనాక్యులర్‌తో వెతికినా కాంగ్రెస్ కనిపించదు
- బుజ్జగింపు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ఆర్టికల్ 370ని రద్దు చేయలేదు

# వైఎస్ఆర్, ఇరాన్ అధ్యక్షుడి మరణ ఘటనల్లో సామీప్యతలు



- నాడు వైఎస్ఆర్, నేడు ఇరాన్ అధ్యక్షుడు మరణం వెనుక ఆ కంపెనీ హెలికాప్టరే
- ఇరాన్–అజర్ బైజాన్ పర్వత శ్రేణుల్లో హెలీకాప్టర్ కుప్పకూలింది
- ఇరాన్ దేశాధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో పాటు విదేశాంగమంత్రి అమీరబ్దుల్లాహియాన్ సహా 10 మంది మృతి
- 15 ఏళ్ల క్రితం నల్లమల అడవుల్లో కుప్పకూలిన నాటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రయాణించిన హెలీకాప్టర్ ఘటనను గుర్తు చేస్తోంది
- ఇద్దరూ రెండోసారి ఎన్నికల్లో గెలిచిన తరువాత హెలీకాప్టర్ ప్రమాదం

ఢిల్లీ: ఇరాన్-అజర్ బైజాన్ పర్వత శ్రేణుల్లో హెలీకాప్టర్ కుప్పకూలింది. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణంతో ఛాపర్ క్రాష్ అయింది. ఇందులో ప్రయాణిస్తున్న ఇరాన్ దేశాధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో పాటు విదేశాంగమంత్రి అమీరబ్దుల్లాహియాన్ సహా 10 మంది మరణించారు. ఈ ప్రమాదం 15 ఏళ్ల క్రితం జరిగిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హెలీకాప్టర్ దుర్ఘటనను గుర్తు చేస్తోంది. ఇరాన్-అజర్ బైజాన్ సరిహద్దుల్లో నిర్మించిన డ్యామ్ ప్రారంభోత్సవానికి హాజరై తిరిగొస్తుండగా దేశాధ్యక్షుడు ఇబ్రహీం రైసీ, విదేశాంగమంత్రి

# ముగిసిన లోక్ సభ ఐదో విడత పోలింగ్

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల ఐదో విడత పోలింగ్ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 56.68 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పటి వరకు 5 విడతల్లో 430 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తి అయింది. ఈ నెల 25వ తేదీన ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల సంఘం వివరాల ప్రకారం మొదటి నాలుగు విడతల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైంది. ఉత్తరప్రదేశ్ (14), మహారాష్ట్ర (13), పశ్చిమ బెంగాల్ (7), బీహార్ (5), ఒడిశా (5), జార్ఖండ్ (3) రాష్ట్రాలలో పోలింగ్ జరిగింది. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్(1), లడఖ్(1) లలోనూ పోలింగ్ పూర్తైంది.

### అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని
# పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఆయన కస్టడీని 14 రోజులు పొడిగించాలని కోరింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆయన జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కస్టడీని పొడిగించాలని కోరుతూ ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. మద్యం పాలసీ కేసులో ఈడీ ఆయనను మార్చి 21న అరెస్ట్ చేసింది. కేంద్ర ఏజెన్సీ గతవారం మద్యం పాలసీ కేసులో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిందితులుగా పేర్కొంది. ఓ సిట్టింగ్ ముఖ్యమంత్రి, ఓ రాజకీయ పార్టీ మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి.

# పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంతవరకూ రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరు

ఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అయితే రిజర్వేషన్లను తొలగిస్తారని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హర్యానాలోని ఝజర్‌లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ... పార్లమెంట్‌లో బీజేపీ ఉన్నంతవరకూ రిజర్వేషన్లను ఏ ఒక్కరూ కదిలించలేరన్నారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఎన్నికల అనంతరం బైనాక్యులర్స్‌తో వెతికినా కాంగ్రెస్ కనిపించదని ఎద్దేవా చేశారు. కాషాయ పార్టీ రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని, రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ దుష్ప్రచారం సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బుజ్జగింపు రాజకీయాల కోసమే ఆర్టికల్ 370ని రద్దు చేయలేదు

కాంగ్రెస్ పార్టీ ఆరు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ బుజ్జగింపు రాజకీయాల కోసమే ఆర్టికల్ 370ని రద్దు చేయలేదని విమర్శించారు. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదం పెరిగినా కాంగ్రెస్ ఆర్టికల్‌ను రద్దు చేయలేదన్నారు. పీవోకే కచ్చితంగా మనదేనని.. దానిని వెనక్కి తీసుకుంటామని పునరుద్ఘాటించారు. మైనార్టీ ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ వంటి అగ్రనేతలు అయోధ్య బాలరాముడి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనలేదన్నారు. 'మీరంతా 2019లో నరేంద్ర మోదీని రెండోసారి ప్రధానిగా చేశారు. దీంతో ఆగస్టు 5, 2019 న, మోదీ ఆర్టికల్ 370ని రద్దు చేశారు. ఇప్పుడు మన త్రివర్ణ పతాకం కశ్మీర్‌లో సగర్వంగా రెపరెపలాడుతోంద'ని వ్యాఖ్యానించారు. మల్లికార్జున ఖర్గేకు 80 ఏళ్లు వచ్చాయని... కానీ ఆయన ఇంకా మన దేశాన్ని అర్థం చేసుకోలేదని విమర్శించారు. హర్యానా యువత కశ్మీర్ కోసం ప్రాణాలు అర్పించగలరన్నారు.

### ఒకే ఫోన్ నెంబర్ తో రెండు బ్యాంక్ ఖాతాలు
# కలిగి ఉన్నవారికి హెచ్చరిక.!

మొదటి పేజి తరువాయి

బ్యాంకు ఖాతా ఉండాల్సిందే. అంతేకాక ఒకే నెంబర్ తో మరిన్ని ఖాతాలు కూడా తెరవడానికి అవకాశం ఉండడంతో చాలా మంది అనేక రకాల బ్యాంకు ఖాతాలను తీసుకుంటున్నారు. అలాగే కొందరు ఉద్యోగరీత్యా బ్యాంకు ఖాతాలను తీసుకుంటుంటే , మరి కొంతమంది హెూమ్ లోన్ ,వెహికల్ లోన్ కోసం బ్యాంకు ఖాతాలను తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ రోజుల్లో ప్రజల యొక్క సొమ్ముకు భద్రత కల్పించేందుకు ఆర్బీఐ కూడా బ్యాంకులకు కఠిన చర్యలను అమలు చేస్తూ వస్తుంది. దీంతో చాలామంది వారి యొక్క సొమ్మును బ్యాంకులలో భద్రపరిచేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకుల సహకారంతో ఆర్.బి.ఐ కూడా ఖాతాల భద్రతలో మార్పులు తీసుకురావడానికి కొత్త నిబంధనలను అమలు చేస్తూ వస్తుంది. అయితే నేటి కాలంలో చాలామంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్న వారికి ఆర్బీఐ కొత్త నిబంధనలను అమలులోకి తీసుకువచ్చింది. అయితే ఈ రోజుల్లో బ్యాంకు ఖాతాను ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేయడం తప్పనిసరి. ఇదే సమయంలో ఎక్కువ ఖాతాలు కలిగి ఉన్న వారు కూడా ఒకే మొబైల్ నెంబర్ ను అన్నిచోట్ల నమోదు చేస్తున్నారు. అయితే ఇకపై అలా కుదరదని ఆర్బీఐ స్పష్టం చేస్తుంది.అయితే మీరు కొత్తగా బ్యాంకు ఖాతాను తెరిచినప్పుడు కచ్చితంగా కేవైసీ ఫారమ్ ను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనికోసం ఆర్.బి.ఐ కేవైసీ యొక్క ప్రమాణాలు నియమాలను కూడా మార్చడం జరిగింది. ఈ క్రమంలోనే ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండి ఒకే నెంబర్ కు లింక్ చేసిన ఖాతాదారులకు కేవైసీ చేయించుకోమని అప్డేట్ చేయవచ్చు. ఉమ్మడి ఖాతాలు కలిగి ఉన్నట్లయితే మరో మొబైల్ నెంబర్ ను కేవైసీ ఫారమ్ లో అప్డేట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ రోజుల్లో బ్యాంక్ ఖాతా తెరవాలి అంటే కచ్చితంగా కేవైసీ అవసరం అవుతుంది. ఎందుకంటే ఒక వ్యక్తి బ్యాంకు ఖాతాను తెరిచినప్పుడు అతను ఇచ్చిన సమాచారం సరైనదే అని తెలుసుకోవడానికి కేవైసీ తప్పనిసరిగా చేపించాలి. అందుకే కొత్తగా ఖాతాలను తీసుకునేవారు తప్పనిసరిగా కేవైసీ చేయించుకోవాలని బ్యాంకులు వినియోగదారులకు తెలియజేస్తున్నాయి.

# లోయలోపడిన వ్యాన్.. 17 మంది మృతి

మొదటి పేజి తరువాయి

లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుమారు 25 మంది గాయాలపాలయ్యారు. ప్రమాద సమయంలో వాహనంలో 35 నుంచి 45 మందిదాకా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు స్థానికుల సాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

మొదటి పేజి తరువాయి

ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు పలుమార్లు పొడిగించింది. జూన్ 3వ తేదీ వరకు కవిత రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. అధికారులు కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు.

# 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్

మొదటి పేజి తరువాయి

సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిసి నివేదికను అందించారు. పోలింగ్ నేపథ్యంలో... పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో 33 ఘటనలు జరిగినట్టు సిట్ గుర్తించింది. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్ ను పరిశీలించింది. స్థానికులు, పోలీసులను కూడా సిట్ సభ్యులు విచారించారు. కాగా, ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్ లలో కొత్త సెక్షన్లు చేర్చే విషయంలో సిట్ కీలక సిఫారసులు చేసింది. కొత్త ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాలా, వద్దా? అనే విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది. చట్ట ప్రకారం నేరాల నమోదు అనే అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్టు సిట్ స్పష్టం చేసింది. మూడు జిల్లాల్లో జరిగిన ఘటనలు తీవ్రమైన నేరాలుగా పరిగణించాలని సిఫారసు చేసింది. నేరాల తీవ్రత మేరకు అదనపు సెక్షన్లు జోడించడంపై ఆదేశాలు ఇచ్చినట్టు వివరించింది. జరిగిన నేరాల్లో డిజిటల్ ఆధారాలను కూడా సేకరించాలని ఆదేశించినట్టు తెలిపింది. కేసుల దర్యాప్తులో తీవ్ర లోపాలు గుర్తించినట్టు వెల్లడించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని సిట్ అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి పర్యటనలో బాధితుల నుంచి తమకు విజ్ఞాపనలు వచ్చాయన్న విషయాన్ని కూడా సిట్ తన నివేదికలో పొందుపరిచింది. బాధితుల విజ్ఞాపనలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకుని, నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారా, లేదా? అనే అంశాలు నివేదికలో పొందుపరిచినట్టు సిట్ వెల్లడించింది. 33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ల ప్రకారం 1,370 మంది నిందితులుగా ఉన్నారని, ఇప్పటివరకు 124 మందిని అరెస్ట్ చేసినట్టు సిట్ వివరించింది. ఆయా కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారులు మిగతా నిందితులను కూడా అరెస్ట్ చేయాలని తన నివేదికలో సిఫారసు చేసింది. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసి కూడా కొందరు నిర్లక్ష్యం చేశారని, హింసాత్మక ఘటనలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. స్థానిక నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, అందుకు బలం చేకూర్చేలా సిట్ పలు ఆధారాలు సేకరించినట్టు సమాచారం. సిట్ ప్రాథమిక నివేదిక నేపథ్యంలో... రాష్ట్రంలో హింసాత్మక ఘటనలకు సంబంధించి కొందరు అధికారులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. కాగా సిట్ అందించిన నివేదికను ఏపీ ప్రభుత్వం కాసేపట్లో ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో), కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)కి పంపనుంది.

# ఐదేండ్ల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరు

మొదటి పేజి తరువాయి



స్మృతి ఇరానీ చేతిలో ఓడి పోయారు. జాతీయ స్థాయిలో 2014లో సోనియాగాంధీ రాయబరేలీ స్థానాన్ని నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద రాష్ట్రం యూపీలో గెలిచిన ఏకైక స్థానం ఇదే.ఇప్పుడు.. ఐదేండ్ల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరు.. మోడీ వర్సెస్ రాహుల్గా మారింది. రాహుల్ ఈసారి రాయబరేలీ నుంచి బరిలోకి దిగుతున్నారు. బీజేపీకి చెందిన స్మృతి ఇరానీ అమేథీ నుంచి మళ్లీ ఎన్నికకు ప్రయత్నిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో పార్టీ నుంచి గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. అమేథీ, రాయబరేలీ స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ రాయబరేలీని గెలుచుకుని అమేథీని నిలబెట్టుకుంటే.. అది యూపీ నుంచి గాంధీ కుటుంబాన్ని, కాంగ్రెస్ను సమర్థవంతంగా తుడిచిపెట్టినట్లవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిస్తే.. జాతీయంగా ఎవరు పాలించాలనేది తరచుగా నిర్ణయించే రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక ఊపుకు బీజం పడుతుందని వారు విశ్లేషిస్తున్నారు. అమేథీ, రారు బరేలీ స్థానాలలో రాజకీయ గాలులు కాంగ్రెస్ వైపు వీస్తున్నాయనీ, ఇది మొత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అలాగే దీని ప్రభావం దేశం మొత్తమ్మీదా పడి కాంగ్రెస్ పూర్వవైభవం పొందే అవకాశానికి దారి తీస్తుందని చెప్తున్నారు. రారుబరేలీలో కాంగ్రెస్ కేవలం మూడుసార్లు మాత్రమే ఓడిపోయింది. 1975లో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించినందుకు కాంగ్రెస్కు వ్యతిరేకంగా ప్రజలు ఎదురు తిరిగారు. 1996, 1998లలో.. బీజేపీ జాతీయ స్థాయిలో పుంజుకున్నప్పుడు, కేంద్రంలో మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు.. ఇక్కడ నుంచి కాంగ్రెస్ను ఓడించింది.

# నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం..?

మొదటి పేజి తరువాయి



2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. కేసీఆర్ హయాంలో రైతుబంధు నాట్లు వేసేటప్పుడు పడ్డది. కానీ రేవంత్ ప్రభుత్వంలో ఓట్లు వేసేటప్పుడు పడ్డది. కోతలప్పుడు వేస్తారా రైతుబంధు. నాట్లప్పుడు వేస్తే విత్తనాలకు, ఎరువులకు ఆ నగదు ఉపయోగపడేది అని కేటీఆర్ తెలిపారు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు 39 సీట్లు వచ్చాయి. 1.8 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం. 15 సీట్లలో ఐదారు వేల ఓట్ల తేడాతో ఓడిపోయాం. ఈ పదిహేనులో 7 నుంచి 10 గెలిచినా ప్రభుత్వం వచ్చేది అని కేటీఆర్ తెలిపారు.

మాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు: కేటీఆర్


కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆరు నెలల కాలంలోనే ప్రజలకు పూర్తిగా అర్థమయిపోయిందని చెప్పారు. ఉపాధి కల్పన కోసం తాము ఎంతో కృషి చేశామని... పదేళ్ల కాలంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఏ రాష్ట్రంలో కూడా పదేళ్ల కాలంలో ఈ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగలేదని చెప్పారు. తెలంగాణలో సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ కు లోటు లేకుండా చేశామని అన్నారు. తాము చేసిన పనులపై ఎక్కువగా ప్రచారం చేసుకోలేక పోయామని... అదే బీఆర్ఎస్ కు మైనస్ పాయింట్ అయిందని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై సరిగా ప్రచారం చేసుకోకపోవడం తమ తప్పే అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని... త్వరలోనే తమ పార్టీ పూర్వ వైభవం పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం బాగుంటుందనే అభిప్రాయం ప్రజల్లో నెలకొందని చెప్పారు.



# బాబుతో టచ్ కోసం తహతహ?

అమరావతి : ఏపీలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. అధికార.. విపక్షాలకు అత్యంత కీలకమైన ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ పూర్తి కావటం.. తదనంతర పరిణామాల గురించి తెలిసిందే. గెలుపు ధీమాను అధికార.. విపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. విపక్ష నేతతో పోలిస్తే అధికారపక్ష అధినేత నోటి నుంచి గెలుపు మాట బలంగా వినిపించటం తెలిసిందే. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. విపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇద్దరూ విదేశీ పర్యటనలో ఉండటం తెలిసిందే. పోలింగ్ ముగిసిన తర్వాత ఏపీలోని పలు జిల్లాల్లో హింసాత్మక పరిణామాలు చోటు చేసుకోవటం.. ఈ సందర్భంగా వాటిని కట్టడి చేయటంలో పోలీసు అధికారులు ఫెయిల్ కావటంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఈ అంశంపై సీరియస్ కావటం.. చర్యలు తీసుకోవటం.. సిట్ ను ఏర్పాటు చేయటం లాంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి.ఇదంతా ఓవైపు కాగా.. మరోవైపు ఎన్నికల పోలింగ్ మీద విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. పోలింగ్ జరిగిన తీరు.. ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయన్న దానిపై అధికార.. విపక్ష వర్గాలు లెక్కలు వేసుకుంటున్నాయి. మాజీల ధ్వజం గెలుపుపై ఎవరి ధీమా వారిదే అయినప్పటికీ అధికారుల తీరులో కొత్త మార్పు రెండు రోజులుగా మొదలైనట్లుగా చెబుతున్నారు. అత్యంత కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులు విపక్ష నేత చంద్రబాబు టచ్ కోసం తహతహలాడుతున్నట్లుగా తెలుస్తోంది. ప్రజల నాడిని అంచనా వేసిన సదరు అధికారులు.. అధికారంలోకి టీడీపీ వచ్చే వీలుందన్న అంశాన్ని నమ్ముతున్నట్లుగా తెలుస్తోంది. టీడీపీకి ప్రస్తుతానికి టచ్ లోకి వెళ్లిన అధికారుల్లో ఎక్కువ మంది గత ప్రభుత్వంలో పక్కన పెట్టేసిన వారే కాదు.. ఇప్పటి ప్రభుత్వంలో ఉన్న వారు కూడా ఉండటం గమనార్హం. తమపై టీడీపీ ముద్ర వేసి పక్కకు పెట్టారని.. తమ సంగతిని చూడాలన్న సందేశాల్ని పంపుతున్నారు. ప్రభుత్వ విధానాలకు తగ్గట్లుగా తాము నడుచుకుంటామని.. తమకు కీలక పోస్టింగులు ఇవ్వాలన్న అంశాన్ని తెస్తున్నట్లుగా చెబుతున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఇదే తరహా సందేశాన్ని జగన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు సైతం కొందరు ఉండటం గమనార్హం. శిక్షలు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది తాము రిటైర్మెంట్ కు దగ్గర్లో ఉన్నాని.. చివర్లో అయినా కీలకమైన పదవి నుంచి రిటైర్ అయితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. తాను టీడీపీకి.. చంద్రబాబుకు వ్యతిరేకం కాదన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుకోవటం ఆసక్తికరంగా మారింది. తమను టీడీపీ వ్యతిరేకుల జాబితాలో చేర్చవద్దన్న విషయాన్ని కొందరు నేతల ద్వారా అధినేతకు రాయబారాలు చేస్తున్న వైనం ఇప్పుడు ఎక్కువైంది. కొందరు అధికారులు ఓట్ల లెక్కింపునకు ముందుగానే ప్రయత్నాలు చేసుకోవటం ద్వారా.. తమకు అధిక ప్రాధాన్యం లభిస్తుందన్న భావనలో ఉన్నట్లుగా చెప్పాలి. కొందరు అధికారులు బీజేపీకి చెందిన ముఖ్యనేతలతో ఫోన్లు చేయించటం ఇప్పుడో కొత్త పరిణామంగా చెప్పాలి. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు అధికారుల్ని ఎప్పుడూ టార్గెట్ చేయలేదని.. కానీ గడిచిన ఐదేళ్ల అనుభవ పాఠాలతో మాత్రం ఈసారి భిన్నంగా వ్యవహరించాలన్న ఆలోచనతో ఉండటం తెలిసిందే. ఇప్పటికే లోకేశ్ రెడ్ బుక్ పేరుతో తమను ఇబ్బంది పెట్టిన అధికారుల పేర్లను రాయటం.. ఆ విషయాన్ని ఓపెన్ గా చెప్పటం తెలిసిందే. తమకు టచ్ లోకి వస్తున్న అధికారులకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా గుంభనంగా ఉంటున్నట్లుగా తెలుస్తోంది. 2019లో తమకు లభించిన సీట్ల కంటే ఎక్కువ సీట్లతో విజయాన్ని సాధిస్తామని సీఎం జగన్ చెబుతుంటే.. అందుకు భిన్నంగా అధికారుల లోగుట్టు లాబీయింగ్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్న దానిపై మరింత ఉత్కంట పెంచేలా చేస్తుందని చెప్పాలి.

# కొత్త రేషన్ కార్డుల జారీ పై రేవంత్ ప్రభుత్వం కీలక ప్రకటన..!!




హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని నాడు కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పైనా భరోసా కల్పించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు వీటి పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల సమస్య పరిష్కారం కోసం మంత్రి పొంగులేటి కీలక ప్రకటన చేసారు.

కొత్త కార్డుల జారీ

తెలంగాణలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వాటిని స్క్రూటినీ చేసింది. ఎంత మందికి రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందనే అంచనాకు వచ్చింది. రేషన్ కార్డు ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటంతో..ప్రతీ నిర్ణయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తోంది. కేసీఆర్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవటంతో చాలా మంది ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవటం పైన లబ్దిదారుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. దీనిని గుర్తించిన కాంగ్రెస్ నేతలు కొత్త కార్డుల జారీకి నిర్ణయించారు.

### కోడ్ పూర్తయిన వెంటనే

తాజాగా మంత్రి పొంగులేటి ఈ అంశం పైన స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఎన్నికల కోడ్ పూర్తయిన వెంటనే దీని పైన స్పష్టమైన నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని, కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపై కూడా కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. రాష్ట్రంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మంత్రివర్గం కసరత్తు

ఇందిరమ్మ ఇళ్లతో పాటు త్వరలోనే అర్హులు అందరికీ కొత్త పెన్షన్లు, పెంచిన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. దీంతో వీటన్నింటిపై రాష్ట్ర ప్రజలు ఎంతగానో ఆశలు పెట్టుకున్నారు. అలాగే పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ ముగియగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలు పెడాతానని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. ఇక..ఆగస్టు 15 లోగా రైతు రుణ మాఫీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ పదే పదే చెప్పారు. ఈ రోజు జరుగుతున్న మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని భావించినా.. ఎన్నికల సంఘం ఆంక్షలతో వాయిదా పడింది. కోడ్ ముగిసిన తరువాత నిర్ణయం తీసుకోనున్నారు.

# వైఎస్ఆర్, ఇరాన్ అధ్యక్షుడి మరణ ఘటనల్లో సామీప్యతలు

మొదటి పేజి తరువాయి



అమీరబ్దుల్లాహియాన్, ఉన్నతాధికారులు ప్రయాణిస్తున్న బెల్ 212 హెలీకాప్టర్ అజర్ బైజాన్ పర్వత శ్రేణుల్లో, దట్టమైన అడవుల్లో కుప్పకూలిపోయింది. దట్టమైన పొగమంచు ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మొత్తం 10 మంది ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఛాపర్ ప్రమాదం 15 ఏళ్ల క్రితం నల్లమల అడవుల్లో కుప్పకూలిన నాటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రయాణించిన హెలీకాప్టర్ ఘటనను గుర్తు చేస్తోంది. అప్పుడు కూడా ప్రమాదం జరిగిన 14 గంటల తరువాత రెస్క్యూ బృందాలు తీవ్రంగా గాలించిన తరువాత ఛాపర్ శకలాలు బయటపడ్డాయి. ఇప్పుడు కూడా ప్రమాదం జరిగిన 18 గంటల తరువాతే ఎక్కడ కుప్పకూలిందో గుర్తించగలిగారు.

వైఎస్ఆర్, ఇరాన్ అధ్యక్షుడి మరణ ఘటనల్లో సామీప్యతలు

నాడు వైఎస్ఆర్, నేడు ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీని పొట్టనబెట్టుకున్నది ఒకే కంపెనీ హెలీకాప్టర్ కావడం గమనార్హం. నాడు వైఎస్ఆర్‌ను పొట్టన బెట్టుకున్నది బెల్ కంపెనీకు చెందిన 430 ఛాపర్ అయితే నేడు ఇరాన్ అధ్యక్షుడి మరణానికి కారణమైంది అదే కంపెనీకు చెందిన బెల్ 212 హెలీకాప్టర్. ఇద్దరూ రెండోసారి ఎన్నికల్లో గెలిచిన తరువాత హెలీకాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఇద్దరూ మంచి ప్రజాకర్షణ కలిగిన నేతలుగా గుర్తింపు పొందినవారే. ప్రపంచవ్యాప్తంగా బెలి హెలీకాప్టర్ దుర్ఘటనలు ఎప్పుడు ఎక్కడ జరిగాయి, ఎంతమంది మరణించారో తెలుసుకుందాం. ఈ హెలీకాప్టర్ ఇంకెంతమందిని బలి తీసుకుంటుందోననే ఆందోళన వ్యక్తమౌతోంది ఇప్పుడు.

బెల్ హెలీకాప్టర్ ప్రమాదాలు, మృతుల సంఖ్య

1982 సెప్టెంబర్ 14వ తేదీన బెల్ 212 హెలీకాప్టర్ నార్త్ సీలో కుప్పకూలడంతో 6 మంది మరణించారు. 1986 జూన్ 18 వతేదీన బెల్ 206 హెలీకాప్టర్ గ్రాండ్ కాన్యాన్ ఫ్లైట్‌ను ఢీ కొనడంతో 5 మంది మరణం. 1990 ఆగస్టు 27 వతేదీన బెల్ 206 హెలీకాప్టర్ దుర్ఘటనలో 5 మంది మృతి. 1991 ఏప్రిల్ 4వ తేదీన బెల్ 412 హెలీకాప్టర్ ఫిలడెల్ఫియాలో కుప్పకూలడంతో 5 మంది సిబ్బంది మృతి. 2006 డిసెంబర్ 10న బెల్ 412 హెలీకాప్టర్ కాలిఫోర్నియాలో కుప్పకూలడంతో ముగ్గురు మరణించారు. 2009 మార్చ్ 25వ తేదీన బెల్ 206 హెలీకాప్టర్ టర్కీలోని కేస్ పర్వతాల్లో కుప్పకూలి 6 మంది మరణించారు. 2009 సెప్టెంబర్ 2వ తేదీన బెల్ 430 హెలీకాప్టర్ నల్లమల అడవుల్లో కుప్పకూలి నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణించారు.. 2016 జూలై 6వ తేదీన బెల్ 525 హెలీకాప్టర్ ఇటలీలో కుప్పకూలడంతో ఇద్దరు మృతి. 2018 జనవరి 17న బెల్ యూహెచ్-1 హెలీకాప్టర్ మెక్సికోలో కుప్పకూలి 5 గురి మరణానికి కారణమైంది.


## వె"సైదాపూర్ మండల భారతీయ జనతా మండల పార్టీ అధ్వర్యంలో మండల తహసీల్దార్ కి వినతి పత్రం



సైదాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** సైదాపూర్ మండలంలో రాష్ట ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు ఎకరాకు 15000 రైతు భరోసా వెంటనే ఇవ్వాలి, కౌలు రైతులకు కూడా ఎకరానికి 15000 రూపాయలు రైతు భరోసా ఇవ్వాలి, రైతు కూలీలకు 1200 రూపాయలు ఇవ్వాలి, ప్రతి క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయలు బొనస్ అందించాలి, రెండు లక్షల రూపాయల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది,, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి విరమళ్ళ రవీందర్ రెడ్డి, ఎస్‌టి మోర్చా మండల అధ్యక్షులు కెమ్మసారపు కుమార్, బీజేపీ నాయకులు బాషావేనా సంపత్,మ్యాకల ముకుందరెడ్డి, ఓజ్జే రాజు,దొమ్మటి వీరన్న, వంగ సాగర్, మునిగంటి వేణు, బండి మహేందర్, దొడ్డి శ్రీనివాస్,నిర్ల సతీష్,అనిల్ రెడ్డి, మధుకర్,తదితరులు పాల్గొన్నారు,,

## మాజీ ఎమ్మెల్యే విగ్రహానికి కౌన్సిల్ తీర్మానం చేయాలి!!

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** వనపర్తి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ జయరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలని సోమవారం వనపర్తి జిల్లా అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ,ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సిపిఐ కార్యదర్శి రమేష్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదితరులు ఈనెల 24 మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మూలముల్ల జయరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన తీర్మానాలు చేయాలని కోరడం జరిగింది. దానికి స్పందించిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, దాని తర్వాత ఎమ్మెల్యే తోపాటు కలెక్టర్ ను సంప్రదించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేయడంతో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు దానికి స్పందించలేదని ,ఇప్పటివరకు స్వర్గీయ జయరాములు గారి విగ్రహం నిర్మాణనికి తీర్మానం చేయకపోగా ఆయన పేరు మీద ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ స్వాధీనం చేసుకొని, ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకున్నారని ఇలాంటి చర్యల వలన ప్రజలకు నాయకులు దూరమవుతారని వెంటనే మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మూలమల్ల జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు, ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఎన్నికల కోడ్ తర్వాత సంప్రదించి జయ రాములు గారి స్మారక గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి, వారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## సకలం లో ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి

### స్థానిక సంస్థలు పి.శ్రీజ



ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఉపాధి హామీ పథకం లో పనులు చేసిన కూలీలకు సకలం లో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు పి.శ్రీజ డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని లో కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలని, దినసరి వేతనం 250 రూపాయలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, అర్హతలు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను ఫీల్డ్ కు వెళ్లి తనిఖీ చేయాలని , ఎలాంటి అవకతవకులు లేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీల లెక్కలు



ఉండాలని ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు తాగునీరు, ఎండ వేడిమి తగలకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకట నారాయణ , ఎంపీడీవో లు, ఎపిఓ లు , ఈ సి లు, టెక్నికల్ అసిస్టెంట్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విలు విద్యలో జాతీయస్థాయిలో పలు పథకాలు సాధించండి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఉచిత ఆర్చరీ (విలువిద్య) శిక్షణా కేంద్రానికి రూ/- 3.50 లక్షల విలువగల రికర్వ్ బో (యుఎస్ఏ మేడ్ బ్రాండ్ )ని ఆర్చరీ కోచ్ టి. కళ్యాణ్ కు అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల. ఈ సందర్భంగా క్రీడా శిక్షణ పరికరాలను ఉపయోగించుకుని క్రీడాకారులు జాతీయస్థాయిలో పలు పథకాలు సాధించాలని ఆమె కోరారు. ప్రస్తుతం 38 మంది క్రీడాకారులు ఆర్చరి శిక్షణ పొందుతున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడ శాఖ అధికారి ఎం. పరంధామ రెడ్డి, సూపర్డెంట్ ఆర్. ఉదయ్ కుమార్ ,సీనియర్ క్రీడాకారుడు లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది.

# పార్లమెంట్ ఎంపీ అభ్యర్థుల భవిత ఈవీయంలో భద్రత !!

### నాగర్ కర్నూల్ డిఎస్పి పర్యవేక్షణలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లు !!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల అభ్యర్థుల భవిత ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ లో భద్రంగా ఉన్నాయి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థుల ఎన్నికల కౌంటింగ్ నాగర్ కర్నూల్ జిల్లా సమీపంలోని నెల్లికొండా మార్కెట్



యార్డ్ లో నాగర్ కర్నూల్ డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మధ్యన భద్రంగా ఉన్నాయి, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని వనపర్తి, కొల్లాపూర్, అల్లంపూర్, గద్వాల, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అవతరించింది, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు గాను ఒకటి నాగర్ కర్నూల్, మరొకటి మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాలు ఉన్నాయి, ఈ పార్లమెంటు ఎన్నికలలో ఎవరి ధీమా వాళ్లకు ఉన్నప్పటికీ ఈవీఎం ఎలక్ట్రానిక్స్ యంత్రాలలో ప్రజల ఓటు బ్యాంక్ దాగి ఉన్న సంగతి అందరికీ తెలుసు ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కోసం యావత్తు భారతదేశం ఎదురుచూస్తున్న తరుణంలో వచ్చే నెల జూన్ 4వ తారీఖు రోజు పార్లమెంట్ భవనాన్ని



శాసించే నాయకులు కేంద్ర ప్రభుత్వం లో పార్లమెంట్ సభ్యులు ఎవరన్న సంగతి బయటపడుతుంది, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఈవీఎం స్ట్రాంగ్ రూముల దగ్గర నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల ఓటర్ నాడీ అంతుచిక్కలేక పోతుంది, ఒకపక్క బిజెపి మరొక అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ఎవరికి వారు గెలుపు మాది అంటే మాది అనే రీతిలో ఉన్నారు, ఎన్నికల ఫలితాల కోసం ఇప్పటినుంచే నాగర్ కర్నూల్ జిల్లా సమీపంలోని నెలికొండ గ్రామంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల దగ్గర నాగర్ కర్నూల్ జిల్లా



ఎస్పీ వైభవ్ గైక్వాండ్ రఘునాథ్ సూచనల మేరకు ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ నిరంతరం పర్యవేక్షణలో ఉన్నాయి, డి.ఎస్.పి స్థాయి అధికారి అనుభవం కలిగిన వ్యక్తిగా నాగర్ కర్నూల్ జిల్లా నే కాక తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో వివిధ హోదాల్లో పనిచేసి ప్రస్తుతం నాగర్ కర్నూల్ డిఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాస్ యాదవ్ కు ఈ బాధ్యతలు అప్పజెప్పడం వల్ల నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలుపుతున్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించి అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడడం సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది,

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

# జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మే 24 తేదీ నుండి 31 తేదీ వరకు పరీక్షలు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ ఫస్టియర్. మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు. ములుగు జిల్లాలో 782 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు,255 మంది విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారు.ఈ నెల 24 తేదీ నుండి





31 తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ పై సంబంధిత విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను చేయాలని , పరీక్ష కేంద్రాలకు ప్రతిరోజు తాగునీటిని అందించాలని, విద్యార్థులకు మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వంటి వైద్య సౌకర్యాలు కల్పించాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకునేలా బస్సులు చెప్పడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని టి ఎస్ ఆర్ టి సి అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ములుగు జిల్లాలో 782 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 255 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించడం జరిగిందని, మాల్ ప్రాక్టీస్ ను అరికట్టేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఇద్దరు సభ్యులతో కూడిన సిట్టింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి అలెం అప్పయ్య , సర్కిల్ ఇన్స్పెక్టర్ మేకల రంజిత్, డి పి ఆర్ ఓ ఎం.డి రఫీక్, పోస్టల్ అసిస్టెంట్ ఎండి షారుక్ సోహెల్ , టీఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ వెంకట్ రెడ్డి, ఎల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యర్థుల ఆత్మీయ సమ్మేళనము



## త్రివేణి విద్య సంస్థలలో 2002-2003 పదవతరగతి చదివిన విద్యర్థుల కలయిక.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెంలో త్రివేణి పాఠశాలలో చదువుకున్న 2002-2003 లో పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం పాల్వంచ పెద్దమ గుడి దగ్గర అమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విద్యను బోధించిన పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం కు ఓల్డ్ స్టూడెంట్స్ సన్మాన కార్యక్రమం అనంతరం త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ మాట్లాడుతూ 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులతో ఎంతో సన్నిహితంగా ఉండేవారని మీ అందరితో నాకు మర్చిపోలేని జ్ఞాపకాలు ఉన్నాయని మీరందరూ ఈ రోజున వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నందుకు మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెందారని చెప్పుకోవడానికి నాకు గర్వంగా ఉంది అని వారి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 21 సంవత్సరాల తరువాత కలయికను అందరూ ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ నా దగ్గర చదువుకున్న పిల్లలు ఈ రోజున ఇంత గొప్ప స్థాయిలో ఉన్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులకు ఇంతకన్నా మీరిచ్చే బహుమతి ఏముందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ 2003 లో పద వ తరగతి విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా ఉండేవారని అందరితోనూ నేను ఎంతో స్నేహశీలిగా ఉండేవాడినని నాకు మీ అందరికీ సన్నిహితంగా ఎంతో సంతోషంగా ఉండేవారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ మాట్లాడుతూ నా తోటి మిత్రులు చాలామంది గొప్ప గొప్ప స్థాయిలో ఉన్నారని అందరం 21 సంవత్సరాల తరువాత కలవడం నాకు చాలా సంతోషంగా ఉందని త్రివేణి పాఠశాలలో చదివినందుకు ఈ రోజున మనం ఇలాంటి స్థాయిలో ఉన్నామని మనకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు నా శిరస్సు వంచి పాదాభివందనం చేసిన వారిని రుణం తీరదని ఇంకా విద్యార్థులతో చిన్నప్పుడు గడిపిన జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ చిలిపి చేష్టలను గుర్తుకు చేస్తూ మనం ఎప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పృధ్వి, జగదీష్, కుమార్ రాజా, కార్తీక్, రామ్మోహన్, శ్రీనివాస్ రెడ్డి, సంధ్య, ఇందిరా ప్రియదర్శిని పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు

## బుక్ ఆఫ్ రికార్డ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్న

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : సింగరేణి ఉద్యోగి కొట్టూరు. నుర్వి రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్)ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కొరకు గత జులై ఫస్ట్ 2020 నుండి అనగా 1399 రోజులుగా ప్రతిరోజు మొక్కని నాటినందుకుగాను మరియు క్రితంలో ప్లాస్టిక్ బొకేలు బదులు పచ్చని మొక్కలే ముద్దు అనే నినాదానికి శ్రీకారం చుట్టి ప్రతి అతిథులకి మొక్కలతో శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాలను గాను, తన వాహనంపై ప్రతిరోజూ ఒక మొక్కను పెట్టుకొని ప్రచారం చేస్తున్నందుకు గాను అంతర్జాతీయ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు ప్రశంసాపత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు, ఈ యొక్క కార్యక్రమంలో విశిష్ట అతిథులు డాక్టర్ ఎన్ గోపాల్ కృష్ణ సినీ సీనియర్ డైరెక్టర్, పద్మశ్రీ డాక్టర్ వేలు ఆనంద చారి , ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింత పట్ల .వెంకట చారి , జ్యూ రీ మెంబ ర్స్ టి వి అశోక్ కుమార్, అక్షర ప్రభాకర్, వనపర్తి పద్మ పాల్గొన్నారు, ఈ అవార్డు వచ్చినందుకు గాను ప్రకృతి ప్రేమికులు సంఘం వెంకట పుల్లయ్య, మొక్కల వెంకటయ్య, డాక్టర్ బత్తుల కృష్ణయ్య, ఇంగ్లీష్ టీచర్ షేక్ దస్తగిరి, ఇంగ్లీష్ మీడియా బాలు , యంగ్ ఇండియన్ బాలు,లగడపాటి రమేష్ చంద్, ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా అధ్యక్షుడు బరిగెల భూపేష్ ,ప్రకృతి వైద్యులు డాక్టర్ సుగుణ రావు , రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తఫా, జి. సతీష్ గణేష్ కుమార్,బుసు మల్ల.కనకరాజు,రాజు హెచ్చం గారు, టీచర్ రాణి,గౌస్ బాయ్, యోగా రాణి ,సంపత్, తూముల శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, తెనాలి శేషగిరి నాయుడు,దాట్ల వెంకటేశ్వర్లు,సాంబయ్య, భోగా లక్ష్మీ,శకుంతల , తన తోటి ఉద్యోగులు బంధుమిత్రులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## గేట్ వాల్ ల లీకేజీ మయం తాగునీరు కలుషితమయం



నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్** ): మండల కేంద్రంలోని నీటి సరఫరా లీకేజీలమయంగా మారింది లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన పైపులైనులు తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయి దీంతో నీరు కలుషితం అవడంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు మండల కేంద్రంలోని ప్రజలు తాగునీటి అవసరాలు తొలగించేందుకు శాశ్వత ప్రతిపాదికన మంచినీటి పైప్లైన్లు ఏర్పాటు చేశారు ఇటీవల మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చారు కాగా మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన గేటు వాల్ లీకేజీ ఏర్పడడం పైపుల నాణ్యత లోపంతో లింకాలపల్లి క్రాస్ రోడ్ కాసింపుర కాలనీలో పైప్ లైన్ లీకేజీలు ఏర్పడి తాగునీరు వృధా పోతూ సమీపంలో మురుగు గుంతలు ఏర్పడడంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి లీకేజీల నివారణకు అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు .ఎంపిఓ కూచన ప్రకాష్ మాట్లాడుతూ లీకేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం ఇప్పటికే కొన్ని చోట్ల మరమ్మతులు చేపట్టాం వేసవిలో ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా చేపడుతున్నాం గేట్ వాల్ పైప్ లైన్ లీకేజీలు కూడా మరమ్మత్తు చేపడతాం అన్నారు. ఏది ఏమైనా నీరు రోడ్లపైకి రాకుండా లీకేజీలను మరమత్తు చేసి ప్రజలకు తాగునీరు స్వచ్ఛంగా అందించాలని ప్రజల అభిప్రాయం.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## కాంగ్రెస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

### పులిమామిడి నవీన్ గుప్తా





నర్సాపూర్(**గౌతమ్ న్యూస్** ): శివంపేట మండలం తిమ్మాపూరు లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకుడు నవీన్ గుప్తా రైతులు ఎదుర్కొంటున్న సెంటర్లో జరుగుతున్న ఇబ్బందులను రైతులు నవీన్ గుప్త దృష్టికి తీసుకువచ్చినారు ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడిన నవీన్ గుప్త కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతి గింజ కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు పిఎసిఎస్ కార్యదర్శి మధు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి రవాణా సమాచారం

## ఇచ్చిన సైలెంట్ అయిన రెవెన్యూ అధికారులు



కొండాపూర్ (**గౌతమ్ న్యూస్** ): కొండాపూర్ మండలంలో అక్రమ మట్టి రవాణా రోజురోజుకు ఎక్కువైపోతుంది. మండల పరిధిలోని సోమవారం చర్ల గోపులారం గ్రామంలో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రెండు జెసిబిలు టిప్పర్ల సహాయంతో ఉదయం నుండి అర్ధరాత్రి వరకు సంగారెడ్డి పట్టణానికి అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం సంబంధిత తాసిల్దార్, గిర్ధవర్ మహదేవ్ కి సమాచారం తెలిసిన నామమాత్రంగా వాహనాలు నిలిపివేశామని చెప్పారు. కానీ అక్రమ మట్టి రవాణా ఆగలేదు. రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తుంటే అడ్డుకోడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. గ్రామ ప్రజలు కనీస అవసరాలకు వాడుకుంటేగ్రామ ప్రజలను రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారు. కానీ పట్టణాలకు తరలిస్తుంటే ఎందుకు అడ్డుకున్నడం ఇందులో భూ యజమానులు రెవెన్యూ అధికారులు కుమ్మక్కై నిర్లక్ష్యం వహిస్తున్నారా తెలియని పరిస్థితి నిర్లక్ష్యం వహించిన కొండాపూర్ తాసిల్దార్ ఆర్ఐ లపై పై అధికారులు ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (09), ఉద్యోగాలకు సంబంధించినవి (06), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి (05), మొత్తం (20) దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చంద్ర, డి డబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అబ్బుగూడెం గ్రామంలో

## పలు కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే





అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలో అబ్బుగూడెం గ్రామంలో సోమవారం నాడు పాస్టర్ నాగభూషణం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చర్చ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే అధినారాయణ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. సధరు ఇటీవలే వివాహమైన మిద్దె శివాజీ నూతన దంపతులను అక్షింతలేసి ఆశీర్వదిస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. సధరు బండి ఆరాధన ఇటీవలే షుగర్ వల్లా హాస్పటల్లో ట్రీట్మెంట్ చేసి ఆమె కుడి కాలు తొలిగిన్చారు అమే ఇంటి వద్ద వుంటూ విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పర్సా వెంకటి చెరుకూరి రవి, మరకాల లక్ష్మారెడ్డి, చిలుకూరు శ్రీనివాస్ రెడ్డి, తుమ్మూరి రామిరెడ్డి, మిద్దె సీతారాములు, గుడిమెట్ల శ్రీను , గ్రామ ప్రజలు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజాలు , అన్నదాన కార్యక్రమం



అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): ఓం నమశ్శివాయ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఈరోజు విశేషంగా సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అభిషేకాలు గోత్రనామార్చిన కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయంలో నిర్వహించబడింది ఇట్టి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో శ్రీనివాసరావు ,మౌనిక దంపతులు ఖమ్మం పట్టణ వాస్తవ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు సుదూర ప్రాంత భక్తులు స్వామివారి మహా ప్రసాదాన్ని స్వీక రించి ఉన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ పీవీ రమణ, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్ ఎల్ సి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు

## మొదటి పాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని

### విస్తృతంగా ప్రచారం చేస్తున్న టిపిసిసి నియమించిన అశ్వారావుపేట

### నియోజకవర్గ ఎమ్ ఎల్ సి ప్రచార కో ఆర్డినేటర్ :- డా.పిడమర్తి.రవి



అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని పట్టభద్రుల కలుస్తూ అన్నపురెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మీటింగులో డా.పిడమర్తి.రవి మాట్లాడుతూ,ఎమ్ ఎల్ సి ఓటు ప్రాధాన్యత వివరిస్తూ..., విస్తృతంగా ప్రచారం చేస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్ ఎల్ సి ప్రచార కో ఆర్డినేటర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి గారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రాడ్యుయేట్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




పెరుమాండ్ల రామకృష్ణ పట్టభద్రులతో మాట్లాడుతూ...



హన్మకొండ(**గౌతమ్ న్యూస్** ): హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని గ్రంథాలయంలో డాక్టర్ తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక, ప్రజా సమస్యల గురించి తెలిసిన వ్యక్తి. ప్రజల కొరకు నిరంతరం ప్రశ్నించే గొంతుక అని, గత ప్రభుత్వం చేసిన అరాచకాలను,ఆగడాలను నిరంతరం ప్రశ్నిస్తూ తన పైన ఎన్ని కేసులు పెట్టిన తెలంగాణ ప్రజలను చైతన్యం చేసే దిశగా ముందుకెళ్లారన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ లోపాలను ఎత్తిచూపుతూ ముఖ్యమంత్రి దృష్టికి ప్రజా సమస్యలను తీసుకెళ్లి వాటిని అమలు పరిచేలా కృషి చేస్తారని, పట్టభద్రులందరికి న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరూ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## గుండెపోటుతో మృతి చెందిన పార్టీ కార్యకర్త

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే





హన్మకొండ(**గౌతమ్ న్యూస్** ): హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జంపాల మురళి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు హసన్పర్తి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ

## లీడర్ బంధువుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



హన్మకొండ (**గౌతమ్ న్యూస్** ): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45 డివిజన్ తరాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ చంద్రు వారి చిన్నమ్మ ఏల్పుగొండ మరియమ్మ అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆమె భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తరాలపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనుమాముల వ్యవసాయ

## మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూముల తనిఖీ




హనుమకొండ(**గౌతమ్ న్యూస్** ): పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలను వరంగల్ పెనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. కాగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం తనిఖీ చేశారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరచిన తీరును పరిశీలించి భద్రత సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## ప్రమాదకరమైన మత్తుమందు 'హాషీష్' స్వాధీనం



హన్మకొండ (**గౌతమ్ న్యూస్** ): వరంగల్ లో డ్రగ్స్ కేసు కలకలం సృష్టించింది. నగరంలోని హంటర్ రోడ్డు వెళ్లే ఏడు మోరీల వద్ద ప్రమాదకరమైన మత్తుమందు హాషీష్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఏ సి పి నందిరాం నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన అంతరాష్ట్ర స్మగ్లర్ చింతల వెంకటరాజును అరెస్టు చేశారు. సుమారు ఐదు లక్షల విలువ గల మత్తుమందును తెలంగాణ నార్కోటిక్, మట్టేవాడ పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# 'బ్రాండ్ మోదీ' అలా వచ్చిందే



ఇంటర్నెట్ డెస్క్: పదవులు, హోదా ఇలా గుర్తింపు సాధించేందుకు ఈ భూమ్మీదకు రాలేదని, ప్రజలకు తనవంతు సేవ చేసేందుకే తన జీవితం అంకితమని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాను కేవలం కార్యసాధకుడిని మాత్రమేనని అన్నారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా 'బ్రాండ్ మోదీ అంటూ తనపై వస్తున్న ప్రశంసలకు ఆసక్తికరంగా స్పందించారు. ప్రజా విశ్వాసమే తనకు ఆ పేరు పెట్టిందన్నారు. "2047 నాటికి దేశాన్ని వికసిత భారత్‌గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. దాన్ని సాధించేందుకు నేను ఏం చేసేందుకైనా వెనుకాడను. నేను కేవలం కార్యసాధకుడిని మాత్రమే. ఎవరు ఎక్కడ ఉండాలో, ఏమవ్వాలో నిర్ణయించేది దేశ ప్రజలే. 'బ్రాండ్ మోదీ' అనే పేరు సాధించేందుకు నేనేం ప్రత్యేకంగా ఏం చేయలేదు. రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రజా జీవితంలో ప్రజల్లో నేను చూరగొన్న విశ్వాసం ఫలితమే ఆ పేరు. వారి జీవితాలను బాగు చేసేందుకు నేను చేస్తున్న నిస్వార్థ సేవ, నిరంతర ప్రయత్నాలు వారు ప్రత్యక్షంగా చూస్తున్నారు. నేనూ మనిషినే. తప్పులు జరుగుతుంటాయి. కానీ, ఇప్పటివరకు చెడు ఉద్దేశంతో నేనేదీ చేయలేదు" అని మోదీ తెలిపారు.

## మేం వస్తే అమల్లోకి యూసీసీ, జమిలి..

ఈ సందర్భంగా ఉమ్మడి పౌరస్మృతి జమిలి ఎన్నికలపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో యూసీసీ, ఒకే దేశం - ఒకే ఎన్నిక పై చట్టం తీసుకొస్తారా అని ప్రశ్నించగా.. "ఈ రెండూ భాజపా మేనిఫెస్టోలో భాగమే. ఇచ్చిన హామీలను మేం తప్పకుండా నెరవేరుస్తాం. అధికారం చేపట్టాక తొలి 100 రోజుల్లో అమలుచేయాల్సిన ప్రణాళికను ముందే నిర్ణయించుకోవడం నాకు సీఎంగా ఉన్నప్పటి నుంచే అలవాటు. కేంద్రంలోనూ గత రెండు పర్యాయాలు అలాగే చేశా. మూడోసారి అధికారంలోకి వచ్చాక దీనికి మరో 25 రోజులు అదనంగా చేర్చాలనుకుంటున్నాం. ఈసారి 125 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం" అని మోదీ వివరించారు.

## దక్షిణాదిలోనూ భారీ మెజార్టీ..

దక్షిణాదిలో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో భాజపా కు మద్దతు లేదనే అపోహలను ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "2019 ఎన్నికలను చూస్తే ఆ సమయంలోనూ భాజపా మెజార్టీ సాధించిన అతిపెద్ద పార్టీగా గుర్తింపు పొందింది. ఇప్పుడు కూడా అలాగే జరుగుతుంది. ఈసారి మిత్రపక్షాలు ఎన్డీయేకు మరిన్ని సీట్లను జత చేస్తాయి. ఈ ఎన్నికల్లో దక్షిణాదిలో భాజపాకు సీట్ల వాటా, ఓట్ల శాతంలో పెరుగుదల కనిపిస్తుంది" అని ఆయన అన్నారు. 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణ భారతదేశంలోనే 131 స్థానాలు ఉన్నాయని, కర్ణాటక నుంచి భాజపాకు మెజార్టీ సభ్యుల మద్దతుందని మోదీ అన్నారు. ఇప్పటివరకు వివిధ దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే ముందుందని, ఇండియా కూటమి కొన్ని రాష్ట్రాల్లో ఖాతా తెరవడానికి కూడా కష్టపడుతుందని మోదీ విమర్శించారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన పుష్ప కమాల్ ప్రచండ

నేపాల్ ప్రధాని పుష్ప కమాల్ దహాల్ ప్రచండ ... పార్లమెంట్‌లో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ నుంచి ఆయన బలపరీక్షలో పాల్గొన్నారు. ప్రతిపక్ష నేపాలీ కాంగ్రెస్ పార్లమెంట్ కార్యకలాపాలను అడ్డుకున్నా.. ప్రచండ మాత్రం తన బలనిరూపణ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 100 క్లాజ్ 2 ప్రకారం 69 ఏళ్ల ప్రధాని విశ్వాస పరీక్షలో పాల్గొన్నారు. కూటమి సర్కారు నుంచి జనతా సమాజ్‌బాదీ పార్టీ వైదొలగడంతో ప్రచండ విశ్వాస పరీక్షకు నిలిచారు. హోంమంత్రి రాబి లబిచానేకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేశాయి. కోఆపరేటివ్ నిధుల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించాయి. ఒకవేళ కూటమి సర్కారులో చీలికలు వస్తే, అప్పుడు ప్రధాని 30 రోజుల తేడాలోనే విశ్వాస పరీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. గత ఏడాదిన్నర కాలంలో ప్రచండ బలపరీక్షలో పాల్గొనడం ఇది నాలుగవసారి. 275 మంది ఉన్న హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 138 ఓట్లు అనుకూలంగా పోల్ కావాల్సి ఉంటుంది. బలపరీక్షలో ఆయనకు 157 ఓట్లు పడ్డాయి. ప్రతిపక్ష నేపాలీ కాంగ్రెస్ ఓటింగ్‌ను బహిష్కరించింది.

# పెట్రోల్ బంక్ లోనే పేలిన లారీ డిజీల్ ట్యాంక్..!



పెట్రోల్ బంక్ లో డిజీల్ కొట్టించుకునేందుకు వచ్చిన లారీ డిజిల్ ట్యాంక్ ఒక్కసారిగా పేలింది. దీంతో అక్కడున్న వారంతా పరుగో పరుగో పెట్టారు. కానీ.. పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఓ వ్యక్తి మాత్రం తన ప్రాణాలను సైతం లెక్కచే యకుండా.. పేలిన డిజిల్ ట్యాంక్ నుండి చెలరేగిన మంటలను అదుపు చేసేందుకు ముందుక వచ్చాడు. బంక్ లో ఉన్న ఫైర్ సెఫ్టీ పరికారాలను ఉపయోగించి ట్యాంకర్లో చేలరేగిన మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేశాడు. అయితే.. ఒక్కడే ఇదంతా చేస్తున్నా.. అక్కడ ఉన్న వారు ప్రమాదం నుంచి బయటపడేందుకే ప్రయత్నించారు తప్పా తనకు సహాయం చేసేందుకు ముందుకు రాలేదు. కొంత సేపటికి పెట్రోల్ బంక్లో పనిచేసే మరో వ్యక్తి తనతో కలిసి మంటలను పూర్తి ఆర్పివేశారు. దీంతో అక్కడ పెను ప్రమాదం తప్పింది. స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. యాదాద్రిలోని నాయర పెట్రోల్ బంక్లో చోటు చేసుకుంది. పెట్రోల్ బంక్ లోకి వచ్చిన లారీ ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. "అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే మంటలను ఆర్పే యంత్రాన్ని తీసి మంటలను ఆర్పారు. డయల్ 100 లేదా ఫైర్ డిస్ట్రెస్ కాల్స్ చేయలేదు" అని భువనగిరి పోలీసులు తెలిపారు. భువనగిరి నుంచి నల్గొండ రహదారిలో ఉన్న నయారా పెట్రోల్ బంక్ వద్ద ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. మంటలు చల్లార్చడంలో ఏమాత్రం అశ్రద్ధ వహించిన భారీ ప్రమాదం జరిగి ఉండేది. ఈ మధ్య తరచూ ఏదో ఓ చోట అగ్నిప్రమాదాలు జరుగుతుండగం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. వేసవి కాలం నేపథ్యంలో మంటలు వేగంగా అంటుకుంటున్నాయి. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం చర్చనీయాంశమైంది.

# స్కూల్ ఫీజులను నియంత్రించేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



పాఠశాలలు ప్రతి విద్యాసంవత్సరంలో 10% నుండి 30% వరకు ఫీజులను పెంచుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న విద్య ఖర్చులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం ఈ చొరవ లక్ష్యం. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) తరహాలో కొత్త కమిటీ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పర్యవేక్షణ, నియంత్రణ బాధ్యతలను నిర్వహిస్తుంది. ప్రస్తుత సంవత్సరం అడ్మిషన్లు ఇప్పటికే ముగియడం, జూన్ 12 న తెలంగాణ పాఠశాలలు తమ కొత్త సెషన్‌ను ప్రారంభించబోతున్నందున, వచ్చే విద్యా సంవత్సరం వరకు ఇది అమలులోకి రానప్పటికీ, ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం చట్టంపై కసరత్తు చేస్తోంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తెస్తాం. ఈ ఏడాది కొత్త నిబంధనలు అమలు కానప్పటికీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వ (విద్యాశాఖ) ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇంతకుముందు, పాఠశాలలు తమ ఫీజు నిర్మాణాలను పాలకమండలి ద్వారా నిర్ణయించడానికి అనుమతించబడ్డాయి, ఇందులో పాఠశాల అధ్యక్షుడు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రతినిధి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు, జిల్లా విద్యా అధికారి నామినేట్ చేసిన తల్లి ఉంటారు. పాలకమండలి.. సంస్థ వార్షిక రుసుమును నిర్ణయించడానికి, సిబ్బంది జీతాలు, భవన అద్దె, నిర్వహణ, తరగతి గది అవసరాలు, విద్యా సెస్‌కు విరాళాలు వంటి వివిధ వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటుంది. పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో మరింత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఫీజులు ఉండేలా చూస్తారని భావిస్తున్నారు.

# ఉన్న బియ్యం అమ్మి. సన్న బియ్యం కొని..



హైదరాబాద్, సన్నబియ్యం కొనుగోలు వ్యవహారంలో భారీగా అక్రమాలకు తెరలేచినట్టు పౌరసరఫరాల సంస్థలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సన్న ధాన్యం టెండర్ల వెనుక గూడుపుఠాణీ జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రతిపక్షాలు కూడా గ్లోబల్ టెండర్ల మాటున భారీ కుంభకోణానికి తెరతీశారంటూ తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకే లభించే అవకాశం ఉన్నప్పటికీ గ్లోబల్ టెండర్ల పేరుతో ఎక్కువ ధరకు కొనడం వెనుక మతలబు ఏంటని బీఆర్ఎస్, బీజేపీ ప్రశిస్తున్నాయి. పౌరసరఫరాల సంస్థ వద్ద ఉన్న సన్న వడ్లను అగ్గువకే అమ్మి.. ఇప్పుడు అధిక ధరకు బియ్యం కొనుగోలు చేయడం వెనుక మతలబు ఏమిటని నిలదీస్తున్నాయి. ధాన్యం కొనుగోలు చేసిన సంస్థలకే సన్న బియ్యం సరఫరా చేసే టెండర్లు కట్టబెట్టడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల సంస్థ నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి రూ.530 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉన్నదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపిస్తుండగా.. మొత్తం కుంభకోణాన్ని త్వరలోనే బయటపెడతానని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వానికి కలుగుతున్న ఈ నష్టం.. ఎవరికి లాభం చేకూర్చుతున్నదో చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గురుకులాలు, అంగన్‌వాడీలు, మధ్యహ్న భోజన పథకానికి సన్నబియ్యం సరఫరా కోసం ఇటీవల పౌరసరఫరాల సంస్థ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్లు ద్వారా 2.20 లక్షల టన్నుల సన్నబియ్యం సేకరించాలని నిర్ణయించింది. నాలుగు సంస్థలు టెండర్ దాఖలు చేసినట్టు తెలిసింది. సదరు సంస్థలు కిలో రూ.57 వరకు ధర కోడ్ చేసినట్టు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం సన్న బియ్యం రూ. 42-45 వరకు లభించే అవకాశం ఉంది (ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంది కాబట్టి తక్కువ ధరకు వస్తాయి). మిల్లర్లు కూడా ఇదే ధరకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అయినప్పటికీ ఇటు బహిరంగ మార్కెట్ ధరను, మిల్లర్లను పక్కనపెట్టి కిలో రూ.57కు కొనుగోలుకు సిద్ధమవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ లెక్కన కిలోకు సుమారు రూ.15 చొప్పున టన్నుకు రూ. 15వేలు అదనంగా చెల్లిస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ 2.20 లక్షల టన్నులు సేకరించనున్న నేపథ్యంలో రూ.330 కోట్లు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ 330 కోట్లు ఎవరి జేబులోకి వెళ్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాయి.మూడు నెలల క్రితం పౌరసరఫరాల సంస్థ ధాన్యం విక్రయించేందుకు గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్లలో పాల్గొన్న కేంద్రీయ భండార్, హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్, నాకాఫ్‌తో పాటు మంచుకొండ అగ్రోటెక్ సంస్థలు ధాన్యం టెండర్లను దక్కించుకున్నాయి. కేంద్రీయ భండార్, హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్‌తోపాటు మరొక సంస్థ ఇప్పుడు సన్న బియ్యం టెండర్లను కూడా దక్కించుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. టెండర్లలో దక్కించుకున్న ధాన్యాన్ని నిబంధనల ప్రకారం 60 రోజుల్లో మిల్లుల నుంచి ఖాళీ చేయాలి. మరో వారం గడిస్తే ఆ గడువు పూర్తికానుంది. కానీ ఇప్పటికి కేవలం 20 శాతం ధాన్యాన్ని మాత్రమే ఆయా సంస్థలు ఖాళీ చేశాయి. అవి ధాన్యం ఎత్తితేనే ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి. లేనిపక్షంలో వడ్డీ కూడా ప్రభుత్వం నష్టపోనుంది. ఇలాంటి కంపెనీలకే మళ్లీ సన్నబియ్యం టెండర్లు కట్టబెట్టడం ఏమిటని, దీని వెనుక మతలబు ఏమిటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అంటే సదరు సంస్థలు, అధికారులు, ప్రభుత్వ పెద్దలు కలిసి కుమ్మక్కయ్యారా అంటూ నిలదీస్తున్నాయి.ఎవరైనా సన్న వడ్లను, సన్న బియ్యాన్ని దాచుకొని వాడుకుంటారు. వాటి విలువ అలాంటిది. పౌరసరఫరాల సంస్థకు మాత్రం సన్న వడ్ల విలువ తెలియడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దాచుకొని వాడుకోవాల్సిన సన్న వడ్లను అగ్గువ ధరకే అమ్మేసి.. ఇప్పుడు అధిక ధరకు సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నది. సన్నబియ్యం టెండర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల సంస్థ చేసిన మరో నిర్వాకం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు నెలల క్రితం పౌరసరఫరాల సంస్థ 35 లక్షల టన్నుల ధాన్యాన్ని విక్రయించింది. ఇందులో 1.59 లక్షల టన్నుల సన్న ధాన్యం కూడా ఉంది. ఈ ధాన్యాన్ని గన్నీ, మార్కెట్ ఫీజు కాకుండా కిలో రూ. 22.59 చొప్పున విక్రయించింది. ఈ ధాన్యాన్ని విక్రయించకుండా మిల్లర్లకు ఇచ్చి వారి నుంచి సన్న బియ్యం తీసుకోవచ్చు.తద్వారా సుమారు లక్ష టన్నుల సన్న బియ్యం వచ్చే అవకాశం ఉంది. ఈ లక్ష టన్నులు పోగా.. మిగిలిన అవసరాలకు టెండర్లు పిలిస్తే సరిపోయేది. కానీ పౌరసరఫరాల సంస్థ మాత్రం చేతిలో ఉన్న ధాన్యం అమ్ముకొని కొత్తగా సన్నబియ్యం కోసం టెండర్లు పిలవడంపై ప్రతిపక్షాలు నిప్పులు చెరుగు తున్నాయి. సన్న వడ్లను బియ్యంగా మార్చితే ప్రభుత్వానికి కిలోకి రూ. 37 వరకు మాత్రమే ఖర్చు అయ్యేది. కానీ కిలోకి రూ. 57 చొప్పున వెచ్చించి కొనుగోలు చేయడంతో కిలోకు రూ. 20 వరకు నష్టం వాటిల్లుతున్నది. ఈ లెక్కన లక్ష టన్నులకు రూ. 200 కోట్లు ప్రభుత్వం నష్ట పోయిందనే వాదన వినిపిస్తున్నది. ఇది యాధృచ్ఛికంగా జరిగిందా లేక పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందా అనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.సన్న బియ్యం టెండర్లను పౌరసరఫరాల సంస్థ అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నది. ఇందుకు సంబంధించి ఏ చిన్న విషయం కూడా బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడుతున్నది. మొత్తం టెండర్ ప్రక్రియలో అధికారులను పూర్తిగా పక్కకు పెట్టినట్టు తెలిసింది. ప్రత్యేకమైన అధికారులతో ఈ వ్యవహారాన్ని నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ టెండర్లకు సంబంధించి వ్యవహారం మొత్తం సచివాలయం నుంచి సాగిస్తున్నట్టు చెప్తున్నారు. దీనిపై సివిల్ సైప్లై ఉద్యోగులు కూడా ఆందోళనలో ఉన్నట్టు తెలిసింది. ఇది ఎక్కడికి వెళ్లి ఎవరి మెడకు చుట్టుకుంటుందోననే భయం పట్టుకున్నట్టు చర్చ జరుగుతున్నది.పేద విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని సంకల్పించిన నాటి సీఎం కేసీఆర్ గురుకులాల్లో, మధ్యాహ్న భోజనంలో, అంగన్‌వాడీలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీతో పౌరసరఫరాల సంస్థపై ఆర్థికంగా భారం పడకుండా నాటి అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసే దానిలో వచ్చే సన్న ధాన్యాన్ని సీఎంఆర్ కింద ఎఫ్‌సీఐకి ఇవ్వకుండా రాష్ట్ర కోటా కింద సన్న బియ్యం తీసుకునేది. ఆ బియ్యాన్ని గురుకులాలు, ఇతర సంస్థలకు సరఫరా చేసేది. ఒకవేళ సన్న ధాన్యం తక్కువగా వస్తే దొడ్డు ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చి క్వింటాలుకు రూ.140 చొప్పున చెల్లించి సన్న ధాన్యం తీసుకునేది. ఈ లెక్కన కిలోకు రూ. 1.4 పైసలు ధర పడేది. ఈ విధంగా గత ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలు పేరుతో ఏనాడూ సంస్థపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు కాకముందే సన్న బియ్యం కోసం టెండర్లు పిలిచి సంస్థపై ఆర్థిక భారాన్ని మోపుతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఉద్యోగులు కుతకుత!

'తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణ (పీఆర్సీ)లో తగిన న్యాయం చేస్తాం. నాలుగు పెండింగ్ డీఏలపై, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలపై ఈ నెల 12న మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం. సీపీఎస్ రద్దును పరిశీలిస్తాం. బదిలీలు, పదోన్నతులు కల్పిస్తాం. కేసీఆర్ ప్రభుత్వం సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే.. ప్రజలు ఆ సర్కారును గద్దెదించారు. ప్రభుత్వ శాఖల వారీగా సంఘాలు ఉండాల్సిందే. ఇద్దరు, ముగ్గురితో కొన్ని రిజిస్టర్డ్ సంఘాలు ఉంటాయి. అలాకాకుండా గుర్తింపు సంఘాలను ఎన్నుకోవాలి. వాటితో మంత్రివర్గ ఉపసంఘం శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుంది. -2024 మార్చి 10న ఎంసీహెచ్ఆర్డీలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్టుగా తమ పరిస్థితి మారిందని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు వాపోతున్నాయి. వారితోపాటు కార్మికులు, పెన్షనర్లు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కొత్త హామీలు దేవుడెరుగు ఎన్నికల ముంగిట ఇచ్చిన హామీలనూ అమలు చేయడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సంఘం అనుమతించినా గతంలో కేసీఆర్ విడుదల చేసిన డీఏను చెల్లించేందుకూ కాంగ్రెస్ సర్కారుకు చేతులు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. తమకు న్యాయంగా దక్కాల్సిన సౌకర్యాలను కల్పించకపోగా 'మీరే చూస్తున్నారుగా..' అని నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తున్నారని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తామిచ్చిన వినతలు సంబంధిత శాఖలకు చేరేవని, ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించేవారని, ఇప్పుడా పరిస్థితే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం సీఎంకు, మంత్రులకు సమర్పించిన వినతిపత్రాలు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థమే కావడం లేదని చెప్తున్నారు. అసలు మంత్రులు తామేం చెప్తున్నామో కూడా వినకుండానే 'ఓకే.. చూద్దాం.. చేద్దాం' అంటూ కాగితాలను పారేస్తున్నారని అంటున్నారు. బదిలీల విషయంలో ప్రభుత్వానికి ఒక విధానమంటూ లేకుండాపోయిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇక విద్యాశాఖ విషయానికి వస్తే అప్పటికప్పుడు 317 జీవోపై మంత్రివర్గ ఉపసంఘాన్ని అయితే వేశారు కానీ, దానిపై ఏం చేయబోతున్నారో అన్నదానిపై సర్కారుకు ఇంకా స్పష్టత రాలేదని ఉపాధ్యాయ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. మొత్తానికి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఆరు నెలలు కావస్తున్నా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న హామీల్లో తక్షణం పరిష్కరించగలిగిన వాటినైనా అమలు చేయడం లేదని ఉద్యోగ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదవీ విరమణ చేసే ఉద్యోగులకు రావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు చెల్లించే విషయంలో సర్కారుకు స్పష్టత లేదనే వాదన వినిపిస్తున్నది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అన్నిరకాల ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 ఏండ్ల నుంచి 61 (2021 మార్చి 31 నుంచి 2024 మార్చి 30తో ఆ గడువు పూర్తి) ఏండ్లకు పొడిగించిన విషయం తెలిసిందే. అంటే ఈ సంవత్సరం మార్చి 31 నుంచి రాష్ట్రంలో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారు. ఉద్యోగ విరమణ సమయంలో ప్రభుత్వం చెల్లించాల్సిన చెల్లింపులు చేయడమే లేదు. దీంతో ఈ ప్రభుత్వానికి ఉద్యోగుల పదవీ విరమణ అంశంలో కార్యాచరణ లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే వివిధ విభాగాల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు చెల్లించాల్సి ఉండగా, దానికి పదవీ విరమణ ఉద్యోగుల బెనిఫిట్స్ అంశం అదనం. దేవుడు కరుణించినా గుడిలో పూజారి కనికరించలేదన్న చందంగా మారింది ఈ పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో సీఎంగా కేసీఆర్ విడుదల చేసిన డీఏను చెల్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనసొప్పడం లేదని ఉద్యోగులు, పెన్షనర్లు మండిపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ మంత్రివర్గం డీఏ చెల్లించాలని నిర్ణయం తీసుకున్నది. ఎన్నికల సంఘం అనుమతి కోరితే ఎన్నికల అనంతరం చెల్లించుకోవచ్చని ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయి పార్లమెంట్ ఎన్నికలు అయిపోయినా ఆ డీఏను చెల్లించేందుకు కాంగ్రెస్ సర్కారుకు చేతులు రావడం లేదని ఆయా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ మ్యానిఫెస్టో తయారు చేసేనాటికి పెండింగ్‌లో మూడు డీఏలు ఇవ్వాల్సి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై గత మార్చిలో సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగ సంఘాలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసేనాటికి ఆ పెండింగ్ డీఏల సంఖ్య నాలుగుకు చేరింది. అనంతరం పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి.. జూలై వస్తే ఆ డీఏల సంఖ్య ఐదు అవుతుంది. అయితే ఇటీవల తనను కలిసిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులతో ఓ కీలక నేత వ్యాఖ్యలు ఆయా వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నది. 'జూలై వస్తే 5 డీఏలు చెల్లించాల్సి ఉంటుంది. దాంతో సర్కారు ఖజానాకు పెద్ద దెబ్బ తప్పదు. మధ్యేమార్గంగా పెండింగ్ డీఏల్లో ఒక్కటి చెల్లించి నాలుగింటిని ఎత్తేసి ఫిట్‌మెంట్‌ను పెంచితే ఎట్లా ఉంటుంది? అనే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నాం' అని పేర్కొన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. అదే గనక జరిగితే ఉద్యోగుల్లో సర్కారుకు చెడ్డపేరు వస్తుందనే వాదనను మరో కీలకనేత వాదించినట్టు సమాచారం. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్ శివశంకర్ చైర్మన్‌గా నియమితులైన రెండో వేతన సవరణ సంఘం గడువు పూర్తయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నిరుడు అక్టోబర్ 2న పీఆర్సీ కమిటీని నియమించింది. ఈ ఏడాది ఏప్రిల్‌తో ఈ కమిటీ గడువు పూర్తయింది. 6 నెలల్లో కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రాష్ట్ర రెవెన్యూ వృద్ధిరేటు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రస్తుతం, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని వేతన సవరణ సిఫార్సులతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వివిధ ఉద్యోగ సంఘాలు, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు తమ వినతులను కమిటీకి ఇప్పటికీ నివేదిస్తూనే ఉన్నారు. కమిటీ కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో ఆ కమిటీ కాలపరిమితిని పొడిగిస్తారా? లేక ఇప్పటివరకు స్వీకరించిన వినతులను, నియమిత మార్గదర్శకాల ఆధారంగా సర్కారుకు సిఫారసులు చేయనున్నదా? అన్నదానిపై ఉద్యోగుల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను సరిగా చదవలేదని, ఒకవేళ చదివినా అందులోని లోగుట్టును అర్థం చేసుకోలేదని ఆ పార్టీకి చెందిన కీలక నేత ఒకరు తమ అనుకూల ఉద్యోగసంఘం నేతతో పేర్కొన్నట్టు తెలిసింది. మ్యానిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీని ప్రకటించి, ఆ కమిటీ ఇచ్చే సిఫార్సులను ఆర్నెల్లల్లో అమలు చేస్తామని చెప్పాం కానీ, ప్రస్తుతం ఉన్న పీఆర్సీ ఇచ్చే ప్రతిపాదనలు అమలు చేస్తామని కాదు కదా? అని సదరు నేత ఆ ఉద్యోగ సంఘం నేతతో పేర్కొన్నారని చెప్తున్నారు. అదే నిజమైతే ప్రస్తుతం ఉన్న కమిటీకి ఇచ్చే వినతులు, సుదీర్ఘ కసరత్తు అనంతరం కమిటీ సర్కారుకు చేసే ప్రతిపాదనలు బుట్టదాఖలేనా? అన్న అనుమానాలు ఆయా వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలతోపాటు పెన్షనర్లు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో 11 క్యాటగిరీలుగా ప్రభుత్వ/ప్రయివేట్ ఉద్యోగుల సంక్షేమాన్ని తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి ఉన్న విజన్ ఏమిటో అర్థంకావడం లేదని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సిస్టమ్ అంతా వేరే ఉండె. కనీసం వారు (కేసీఆర్) పిలిచిన వారైనా లోపలికి వెళ్లి ఏదైనా చెప్తే నోట్ చేసుకునేది.. ఆ తర్వాత ఎవరో ఒకరు ఫాలోఅప్ చేసేవారు. ఇప్పుడు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. నో అపాయింట్‌మెంట్ అట.. ఈ సిస్టం ఏందో అర్థమే కావడం లేదు. మేమైతే అన్ హ్యాపీగా ఉన్నాం' అని పేరు చెప్పడానికి నిరాకరించిన ఒక ఉద్యోగ సంఘం నాయకుడు వాపోయారు. సీఎం దగ్గరికి పోదామంటే అదటు.. ఇదిటు అన్నట్టే తయారైందని సదరు నేత పేర్కొన్నారు. తీరా అతికష్టం మీద సీఎంను కలిసి వినతిపత్రం ఇస్తే కనీసం చదవనన్నా చదవడం లేదని, వాటిని చూడకపోతే ఎట్లా అని ఆయన వాపోతున్నారు. తాము ఇచ్చిన వినతిపత్రం శాఖల వారీగానైనా సెక్షన్‌కు అయినా పోవాలి కదా.. అదీ జరగడం లేదని ఉద్యోగులు దిగులు చెందుతున్నారు. గతంలో తాము వినతిపత్రం ఇస్తే దానిపై స్పందన ఉండేదని, కనీసం సంబంధిత శాఖ సెక్షన్ అధికారిని వాకబు చేస్తే తమ అర్జీ వచ్చిందని చెప్పేవాళ్లు.. ఇప్పుడా పరిస్థితి ఎక్కడుంది? అని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జవాబుదారీతనం లోపించిందని ఉద్యోగ, పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. 'కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసినం. గొప్ప మ్యానిఫెస్టో పెట్టిరి. అందులో ఒక్కటన్నా అటెండ్ చేసిండ్లా సార్ అంటే నవుతున్నడు' అని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురించి పేరు చెప్పడానికి నిరాకరించిన పెన్షనర్ సంఘం నాయకుడొకరు పేర్కొన్నారు పైగా 'సిచ్యుయేషన్ బాగాలేదండి.. రైతులు, మహిళలు, చేనేత వర్గాలు ఇలా అనేకవర్గాల సమస్యలు ఉన్నాయి. మీరే చూస్తున్నారుగా' అంటూ మంత్రి బదులిస్తున్నారని సదరు నేత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్నివర్గాలకు న్యాయం చేయాల్సిందేనని, కానీ తమకు అన్యాయం చేయొద్దని సదరు నేత పేర్కొనడం గమనార్హం. రాష్ట్రంలో అన్నివర్గాలను వంచించడమే కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ వర్గాల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధే లేదు. డీఏ చెల్లింపు విషయంలో ప్రభుత్వ వైఖరి దారుణం. గత ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎన్నికల తర్వాత ఇవ్వొచ్చని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెప్పినా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇప్పటికి నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేవు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. అధికారంలోకి రావడమే పరమావధిగా అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిఅమలులో చిత్తశుద్ధి చూపడం లేదు.



గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

## వాహనాలేమో 1 శాతం.. ప్రమాదాలేమో 11 శాతం!

### (విశ్లేషణ)

ప్రపంచం మొత్తం మీద జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 11 శాతానికి పైగా ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. అయితే మన దేశంలోని వాహనాల శాతం ప్రపంచంతో పోలిస్తే.. ఒకే ఒక్క శాతం. ఒక్క శాతం వాహనాలతో పదకొండు శాతం ప్రమాదాలు చేస్తున్నామంటే రహదారి భద్రతలో మనం ఎంత దయనీయ స్థితిలో ఉన్నామో తెలుస్తోంది. రోడ్డు ప్రమాదాలను అంకెలు, శాతాల దృష్టిలో చూస్తే ఏదో మామూలు విషయంలానే అనిపిస్తుంది. కానీ ఆ అంకెలు ప్రాణాలవి. ప్రతి గంటకు దేశంలో జరుగుతున్న ప్రమాదాలు 53 అయితే పోతున్న ప్రాణాలు 19 అంటే రోజుకు 456. సంవత్సరానికి రోడ్డు బలి తీసుకుంటున్న ప్రాణాలు లక్షా అరవై ఐదు వేలకు పైగానే.. ఇలా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారిలో అత్యధికులు యుక్త వయస్కులే..! రోడ్లు సరిగా లేకున్నా.. పది పదిహేనేళ్ళ క్రితం ఈ రోడ్డు ప్రమాదాలను, మరణాలనూ చూసి పలు దేశాలు కలవరపాటుకు గురయ్యాయి. అందుకే ఆ దేశాలు అత్యంత విశాలమైన రహదారులు నిర్మించుకున్నాయి. అయితే, యూరప్ దేశాలు వాహనాల వేగాలను నియంత్రించడం ద్వారా 50 శాతానికి పైగా మరణాలను నియంత్రించగలిగాయి. మన పొరుగుదేశం చైనా వాహనాల తయారీ దశలోనే వేగనియంత్రణ చేయించి తమ పౌరుల ప్రాణాలను కాపాడుకుంటోంది. వాహనాల వేగాన్ని నియంత్రించడం ద్వారా 30% రోడ్డు ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉంటుందని నిపుణులు నివేదిస్తుంటే పట్టుమని పది నిమిషాల పాటు తిన్నగా వెళ్ళలేని రహదార్ల మీదకు ఆరేడు సెకన్లలో వంద కి.మీల వేగాన్ని అందుకునే వాహనాలు వస్తుంటే గుడ్లప్పగించి చోద్యం చూస్తున్న ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, మరణాలు దైవ్షానాలు అని భావిస్తున్నట్లు అనిపిస్తోంది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో కుటుంబం మృతి అనే వార్త దాదాపు ప్రతిరోజు దినపత్రికలో కనిపిస్తూనే ఉంటుంది. 50 కి.మీ.లకు ఒక టోల్‌గేటు చొప్పున పెట్టుకొని టోలుఫీజు వసూలు చేసే సంస్థలు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు అలా జాతీయ రహదారులపై లారీలు ఎక్కడపడితే అక్కడ ఆగకుండా గట్టి చర్యలు కూడా తీసుకోలేకపోతున్నారంటే వారివెంత పాషాణ హృదయులో కదా..! నివాస ప్రాంతాలకు దూరంగా వేయవలసిన రహదారులు వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం వారి ఒత్తిళ్ళకు లొంగి పట్టణాల మధ్యనుండి వేయడం చూస్తుంటే మన దగ్గర ఏదైనా సాధ్యమే ఒక్క భద్రత తప్ప అనిపించక మానదు. బాధ్యతే.. ప్రాణాలు కాపాడుతుంది..! రోడ్డు ప్రమాదాలకు కారణం కేవలం ప్రభుత్వ నిర్లిప్త వైఖరి మాత్రమే కాదు. ప్రజల బాధ్యతా రాహిత్యం కూడా. చిన్న చిన్న పట్టణాలే కాదు. హైదరాబాద్, బెంగుళూరు, ముంబై, ఢిల్లీ లాంటి మహానగరాల్లోని వారికి ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి కనీస పట్టింపు ఉండదు. లైన్ డ్రైవింగ్ పాటించరు, యుటర్న్ తీసుకొనేటపుడు అవతల ట్రాఫిక్ తగ్గేవరకు వేచి ఉండేంత ఓపిక ఉండదు. రెడ్ సిగ్నల్ పడ్డా నిర్లక్ష్యంగా ముందుకెళ్ళడంలాంటి ఉల్లంఘనలు మనకు నిత్యకృత్యం. పది మీటర్ల దూరానికి, దానికి ఖర్చయ్యే పెట్రోల్‌కి లెక్కలు కట్టి పిల్లల్ని స్కూలుకు తీసుకెళ్ళే తల్లిదండ్రులు రాంగ్‌రూట్ ఎంచుకుంటే ఆ పిల్లలకు మనమేం నేర్పుతున్నట్లు. త్వరగా వెళ్లడానికి మార్గం అక్రమమైనా తప్పులేదని సంకేతాలు ఇవ్వడమే కదా! హారన్లు తప్ప డ్రైవింగ్‌లో బుద్ధిని వాడని మన అల్పబుద్ధిని చూసి ప్రపంచం ఇప్పటికే నవ్వుకుంటోంది. చిన్న వాహనం కొనాలన్నా, అడ్వాన్స్ ఇవ్వాలన్నా, ఇంటికి తేవాలన్నా మహూర్తాలు చూడటం, వాహన పూజ, ప్రతీ కారు లోపల ఉండే ఆయా మతాల దేవుళ్ళ ప్రతిమలు, బొమ్మలూ ఇవ్వన్ని కూడా మన నమ్మకాలు మాత్రమే. కానీ కేవలం నమ్మకాలు మాత్రమే ప్రాణాలను కాపాడేట్టయితే మన దేశం రోడ్డు ప్రమాదాలలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండేది కాదు. నమ్మకాలతోపాటు డ్రైవింగ్ నిబంధనల గురించి, చట్టాల గురించి తెలుసుకోవడం, వాహనం నడిపే సమయంలో అనుక్షణం అప్రమత్తతతో ఉండడం, తగిన విశ్రాంతి లేకుండా వాహనాన్ని నడపకుండా ఉండడంలాంటివి తప్పక పాటించాలి.

# ఫలితాల పైన మరింత ఉత్కంఠ

## జగన్ 151 ప్లస్ ధీమా వెనుక, ఆ రిపోర్ట్ కీలకం - అక్కడే బిగ్ ట్విస్ట్...!!




అమరావతి : ఏపీలో అధికారం దక్కేదెవరికి. సీఎం జగన్ 2019 కంటే ఎక్కువ సీట్లతో అధికారంలోకి వస్తామంటూ ధీమా వ్యక్తం చేసారు. అసలు హోరా హోరీగా సాగిన ఎన్నికల సమరంలో ఇది సాధ్యమేనా అనే చర్చ రాజకీయంగా మొదలైంది. అయితే..జగన్ ఈ ప్రకటనకు ముందు చేసిన కసరత్తు...సేకరించిన సమాచారం..నివేదికల సారాంశం ఆసక్తి కరంగా కనిపిస్తోంది. కానీ, ఇక్కడే మరో ట్విస్ట్ ఉంది. దీంతో..అసలు ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

జగన్ అంచనాలతో

ఏపీలో ఈ నెల 13న పోలింగ్ జరిగింది. ఆ తరువాత మూడు రోజులకు జగన్ ఐ ప్యాక్ టీంతో సమావేశమయ్యారు. తొలి సారి ఎన్నికల తీరు పైన స్పందించారు. ఊహించని ప్రకటన చేసారు. 2019లో సాధించిన151 అసెంబ్లీ,22 ఎంపీ స్థానాల కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. తమకు వచ్చే సీట్లను ప్రశాంత్ కిశోర సైతం ఊహించలేరని చెప్పుకొచ్చారు. మరో అయిదేళ్లు ఇంత కంటే మంచి పాలన అందిస్తామని జగన్ చెప్పారు. ఇక..జగన్ చెప్పిన లెక్కల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కానీ, టీడీపీ నుంచి సహజసిద్దమైన కౌంటర్ కనిపించలేదు. టీడీపీ నేతలు కొందరు తమదే గెలుపు అని చెబుతున్నా..జగన్ చెప్పిన లెక్క ఏంటనేదే ఇప్పుడు చర్చగా మారింది.


జగన్ భారీ కసరత్తు

అయితే, వైసీపీ ముఖ్య నేతలు మాత్రం జగన్ ఈ ప్రకటన ఆషామాషీగా చేయలేదని చెబుతున్నారు. పోలింగ్ కు ముందే ఎగ్జిట్ పోల్, ఓటింగ్ సరళి, ఓటర్ల పల్స్ తెలుసుకొనేందుకు సీఎం జగన్ పూర్తిగా నేతలను సిద్దం చేసారు. వైసీపీకి రాజకీయంగా సహకారం అందిస్తున్న ఐప్యాక్, సొంత మీడియా సంస్థ, నిఘా వ్యవస్థతో పాటుగా మరో మూడు సర్వే సంస్థలను రంగంలోకి దించారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిబ్బందిని మోహరించారు. ప్రతీ కేటగిరిలో ఓటరు నాడి తెలుసుకొనేందుకు ఈ సిబ్బంది ప్రయత్నించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ను వినియోగించారు. ఆ యాప్ ద్వారా ఓటరు తమ అభిప్రాయం వెల్లడించేలా సర్వే నిర్వహించారు. ఈ మొత్తం నివేదికలు మంగళవారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.

జగన్ ధీమా వెనుక

ఐప్యాక్ తో సహా అన్ని సంస్థల ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. ప్రతీ పోలింగ్ బూత్ నుంచి నియోజకవర్గాల వారీగా వచ్చిన పోలింగ్ సరళిని అన్ని సంస్థల నివేదికలను పరిగణలకి తీసుకొని యావరేజ్ మద్దతు ఓటింగ్ శాతంతో లెక్కలు వేసారు. మహిళల్లో పెద్ద ఎత్తున మద్దతు..ఆశించిన వర్గాల నుంచి సపోర్ట్ దక్కిందనే నిర్ధారణకు వచ్చారు. కూటమి నుంచి గెలిచే స్థానాల పైన ఒక అంచనా కనిపించింది. ఆ తరువాతనే జగన్ ప్రకటన చేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే...పోలింగ్ ప్రక్రియ...కూటమి ఇచ్చిన పోటీ చూసిన వైసీపీ నేతలు జగన్ చెప్పినట్లుగా 151 పైగా గెలవటం సాధ్యమా అనే సంశయంలో కనిపిస్తున్నారు.అయితే, జగన్ ప్రచారం లేదా హైప్ కోసం ఇలాంటి ప్రకటనలు చేయరనేది మరో వాదన. దీంతో..తుది ఫలితాల పైన మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

# కంచుకోటల్లో క్రాస్ ఓటింగ్ ఆ పార్టీ ఆశలపై నీళ్లు..!!




అమరావతి : ఏపీలో ఎన్నికల పోలింగ్ లో అనూహ్య పరిణామాలు వెలుగులోకి వస్తున్నాయి. గతం కంటే ఏపీలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదలైంది. పెరిగిన పోలింగ్ శాతం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. గెలుపు పైన ప్రధాన పార్టీలు పైకి ధీమాగా ఉన్నా..లోలోపల టెన్షన్ పడుతున్నాయి. ఇదే సమయంలో ఏపీలో అధికారం డిసైడ్ చేసే గోదావరి జిల్లాల్లో క్రాస్ ఓటింగ్ ప్రచారం ఇప్పుడు కూటమి పార్టీలకు కంటి మీద కునుకు లేకండా చేస్తోంది. కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి.

హోరా హోరీ

గోదావరి జిల్లాల్లో అయిదు పార్లమెంట్, 34 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక్కడ ఏ పార్టీకి మెజార్టీ వస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది. మూడ పార్టీల కూటమికి ఇక్కడ సామాజిక సమీకరణాలు..ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అంచనా వేసారు. ఇక్కడ జగన్ పూర్తిగా సోషల్ ఇంజనీరింగ్..తన పథకాల పైనే నమ్మకం పెట్టుకున్నారు. పోలింగ్ పూర్తయింది. అయిదు పార్లమెంట్ స్థానాల్లోనూ భారీ పోలింగ్ నమోదైంది. పోలింగ్ సరళి పైన ప్రధాన పార్టీలు కసరత్తు చేసాయి. పోల్ అయిన ఓట్లు ఎవరికి ఎన్ని దక్కాయనేది తేల్చే పని మొదలు పెట్టాయి. మరో వైపు పలు సంస్థలు పోస్ట్ పోల్ సర్వేలు చేస్తున్నాయి. ఈ సమయంలోనే అనూహ్య అంశాలు తెర మీదకు వస్తున్నాయి.

క్రాస్ ఓటింగ్ తో

పోలింగ్ సరళి పైన విశ్లేషణ సమయంలో లింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తల నుంచి వచ్చిన సమాచారంతో క్రాస్ ఓటింగ్ పెద్దయెత్తున జరిగిందని చెబుతున్నారు. మూడు పార్టీల అభ్యర్దులు బరిలో నిలిచారు. మూడు గుర్తుల పైన పోటీచేసారు. ఇంటింటి ప్రచారంలోనూ ఎవరికి వారే తమ గుర్తును ప్రచారం చేసుకుని వెళ్లారు. మూడు గుర్తులు చెబితే ఓటర్లు కన్ఫ్యూజన్ కు గురవుతారని భావించి మూడు పార్టీలూ కూడా ఒక గుర్తు ను మాత్రమే ప్రచారం చేసి వెళ్లారు. అయితే కొన్ని చోట్ల రెండు గుర్తులకు ఓటు వేయాల్సి వచ్చింది. ఇది ఇబ్బందిగా మారింది. కాకినాడ పార్లమెంటుకు జనసేన అభ్యర్ధి పోటీ చేయగా, రాజమండ్రి పార్లమెంటు నుంచి బీజేపీ అభ్యర్థి పోటీ చేశారు. అసెంబ్లీ అభ్యర్దులు మరో గుర్తుతో పోటీలో ఉన్నారు.

ఫలితం తారు మారు

గోదావరిలో జిల్లా కేంద్రంగా ఉన్న ఒక కీలక నియోజకవర్గంలో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగిందనే లెక్కలు బయటకు వస్తున్నాయి. అయితే, అనూహ్యంగా అదే అభ్యర్ది గెలుపు పైన పెద్ద ఎత్తున బెట్టింగ్స్ జరుగుతున్నాయి. మరో జిల్లా కేంద్రంగా ఉన్న ఎంపీ సీటులో ఊహించని విధంగా ఎమ్మెల్యేకు ఒక విధంగా మద్దతు తెలిపిన ఓటర్లు..ఎంపీ స్థానంలో మాత్రం వారి ప్రత్యర్ధికి ఓటు వేసినట్లు లెక్కల ద్వారా అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా మారిన మరో ఎంపీ నియోజకవర్గంలోనూ స్థానిక సమీకరణాల ఆధారంగా పోలింగ్ జరగటం ప్రధాన పార్టీకి మింగుడు పడటం లేదు. దీంతో.. ఇప్పుడు ఈ క్రాస్ ఓటింగ్ ప్రభావం తో ప్రధాన పార్టీల్లో టెన్షన్ మొదలైంది.

# తెరపైకొచ్చిన హమాస్, హెజ్బొల్లా







ఢిల్లీ : ఇరాన్ అధ్యక్షుడు అయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైసీ అల్-సదటి కన్నుమూశారు. ఆయన వయస్సు 63 సంవత్సరాలు. హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో తుదిశ్వాస విడిచారు. ఇబ్రహీ రైసీతో పాటు మరో తొమ్మిది మంది ఈ దుర్ఘటనలో దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి కూడా ఉన్నారు.వాళ్లు ప్రయాణిస్తోన్న బెల్ 212 రకానికి చెందిన హెలికాప్టర్ పెను ప్రమాదానికి గురైంది. ఇరాన్-అజర్‌బైజాన్ సరిహద్దుల్లో కొత్తగా నిర్మించిన ఓ డ్యామ్ ప్రారంభోత్సంలో పాల్గొని తిరిగి వచ్చే సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ఇరాన్ హోం మంత్రి అహ్మద్ వహీదీ తెలిపారు. ఇబ్రహీ రైసీతో పాటు విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ హొస్సైన్ అమీరబ్దుల్లాహియాన్, అయతొల్లా సయ్యద్ ముహమ్మద్ అలీ అల్-హషెమ్, డాక్టర్ మాలిక్ రహ్మతి, సర్దార్ సయ్యద్ మెహదీ మౌసవి, అన్ అనసర్ అల్-మెహదీ కార్ప్స్, పైలెట్, కో పైలెట్, కృఛేవ్ అనే వ్యక్తి మరణించారు.ఇబ్రహీం రైసీ స్థానంలో ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా ముహమ్మద్ ముఖ్బార్ నియమితులు కానున్నారు. ప్రస్తుతం ఆయన ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తయింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖొమేనీ ఆమోదం తెలపాల్సి ఉంది. కాగా- ఇబ్రహీ రైసీ మృతి పట్ల హమాస్, హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులు సంతాపం తెలియజేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇజ్రాయెల్‌ను తమ శతృదేశంగా భావించే ఈ రెండు గ్రూపులు కూడా ఇరాన్‌తో సుదీర్ఘకాలంగా అసోసియేట్ అయి ఉన్నాయి.రైసీ మరణించినట్లు అధికారిక ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే వేర్వేరుగా సంతాపం తెలియజేశాయి ఈ రెండు మిలిటెంట్ గ్రూపులు. రైసీని ఇస్లామిక్ విప్లవజ్యోతిగా, అత్యున్నత నాయకుడిగా, మహోన్నతుడిగా అభివర్ణించాయి. ఇబ్రహీం రైసీ, విదేశాంగ శాఖ మంత్రి హొస్సైన్ దుర్మరణం దురదృష్టకరఘటనగా పేర్కొన్నాయి. ఇరాన్ ప్రజలకు తమ సంతాపాన్ని తెలియజేస్తోన్నామని, వారి ఆవేదనను పంచుకుంటోన్నామని వెల్లడించాయి. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేశాయి. ఇరాన్ పునరుజ్జీవనంలో రైసీ కీలక పాత్ర పోషించాడని, అత్యంత శక్తిమంతంగా తన దేశాన్ని మలచగలిగారని చెప్పారు. ,పాలస్తీనా అథారిటీ, జియోనిస్ట్ అస్తిత్వానికి వ్యతిరేకంగా, ప్రజల తరఫున న్యాయబద్ధమైన పోరాటానికి రైసీ ఇన్నాళ్లూ అండగా నిలిచారని గుర్తు చేశాయి. పాలస్తీనా ఉద్యమానికి ఆయన మద్దతు పలికారని, గాజా స్ట్రిప్ వాసుల చిరకాల వాంఛను నెరవేర్చడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని పేర్కొన్నాయి.


# పతంజలికి మరో దెబ్బ

## నాణ్యతా పరీక్షలో సోన్పాపిడి విఫలం- కంపెనీ అధికారి సహా ముగ్గురికి జరిమానాతో పాటు శిక్ష





న్యూఢిల్లీ: పతంజలికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సోన్పాపిడి నాణ్యతా పరీక్షలో విఫలమవ్వడంతో ఆ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సహ ముగ్గురు వ్యక్తులకు పిథోర్గఢ్లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2019లో ఉత్తరాఖండ్లోని పిథోరగఢ్లోని బెరినాగ్ మెయిన్ మార్కెట్లోని లిలాధర్ పథక్ దుకాణంలో పతంజలి నవరత్న ఇలాచీ సోన్ పాపిడి నాణ్యత గురించి ఆహార భద్రత ఇన్స్పెక్టర్కు సందేహం ఏర్పడటంతో స్వీట్ నమూనాలను సేకరించి రుద్రపూర్ టెస్టింగ్ లాబొరేటరీకి పరీక్షల కోసం పంపారు. నాణ్యతాలోపం ఉండటంతో రామ్నగర్లోని కనాహ జీ, హరిద్వార్లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్లకు నోటీసులు జారీ చేశారు. 2020 డిసెంబర్లో రుద్రపూర్లోని టెస్టింగ్ లాబొరేటరీ ఈ స్వీట్ నాణ్యత తక్కువగా ఉండటంపై రాష్ట్ర ఆహార భద్రతా విభాగానికి నోటీసు పంపింది. ఈ ఘటన తర్వాత వ్యాపారవేత్త లిలాధర్ పథక్, పంపిణీదారు అజరు జోషి, పతాంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్లపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ ముగ్గురికి రూ. 5వేలు, రూ. పది వేలు, రూ. 25 వేలు చొప్పున జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దీనితో పాటు గత నెలలో ఆ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీ సస్పెండ్ చేసిన 14 ఉత్పత్తు ల అమ్మకాలు ఆగిపోయాయా అని కూడా సుప్రీంకోర్టు పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ను ప్రశ్నించింది. పతంజలి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది బల్బీర్ సింగ్ ఈ ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు తెలిపారు.

# త్రిముఖ పోరులో వెనుకబడిన బీఆర్ఎస్.. ఇక కష్టమే!



తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ముగిసింది. 62 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. మొత్తం 17 స్థానాలు ఉండగా 10 స్థానాల్లో పోలింగ్ శాతం 70 దాటింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగింది. అయితే రెండు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో త్రిముఖ పోరు ఉంటుందని అంతా భావించారు. కానీ పోలింగ్డే మాత్రం పోలింగ్ సరళిని బట్టి చూస్తే రేసు నుంచి బీఆర్ఎస్ తప్పుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యే జరిగిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఇబ్బందులు పడుతోంది. చాలా మంది నాయకులు పార్టీని వీడారు. వీడేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీని కాపాడుకోవాల్సిన తరుణం వచ్చింది. ఓటమితో నైరాశ్యంలో ఉన్న గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారు. దాదాపు 10 నియోజకవర్గాల్లో యాత్ర చేశారు. కానీ దాని ప్రభావం ఎన్నికల్లో పెద్దగా చూపలేదని తెలుస్తోంది. ఇక తాజాగా లోక్సభ ఎన్నికల్లో ఓట్లు ఎక్కువగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే షేర్ చేసుకున్నట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్వైపు కాస్త ఎక్కువ మంది మొగ్గు చూపారని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ఉండాలన్న అభిప్రాయంతో గ్రామీణులు కూడా ఈసారి బీజేపీకి ఓటు వేశారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా ప్రధాన పోటీ రెండు జాతీయ పార్టీల మధ్యే సాగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్తోపాటు 16 స్థానాల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్లో బీజేపీ-ఎంఐఎం మధ్య పోటీ నెలకొనగా మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్ - బీజేపీ మధ్యే నువ్వా నేనా అన్నట్లు పోటీ సాగిందంటున్నారు. లోక్సభ ఎన్నికల్లో పోలింగ్ సరళిని బట్టి ఫలితాల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరి సగం పంచుకుంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీ 7 నుంచి 8 సీట్లు, కాంగ్రెస్ కూడా 7 నుంచి 8 సీట్లు గెలుస్తాయని భావిస్తున్నారు. హైదరాబాద్ సీటు ఎంఐఎం గెలిచే అవకాశమే ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలు నిజమైతే బీఆర్ఎస్కు ఇక కష్టమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ముగిసిన ఐదో విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్



దేశంలో ఐదో దశ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇందులో భాగంగా దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈరోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ను ప్రశాంత వాతావరణంలో అధికారులు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల వరకు 56.68 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. కాగా, ఐదో దశలో యూపీలోని 14, మహారాష్ట్రలోని 13, బెంగాల్లోని 7,ఒడిశాలోని 5, బిహార్లోని 5, జార?ండ్లోని 3, జమ్మూకశ్మీర్ ,లద్ధాఖ్లోని చెరో లోక్సభ స్థానానికి ఎన్నికల జరిగాయి. మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా.. వారిలో 613 మంది పురుషులు, 82 మంది మహిళలు ఉన్నారు.

# ఛత్తీస్గఢ్లో ఘోర రోడ్డు ప్రమాదం..

# వాహనం లోయలో పడి 18 మంది మృతి

రాయ్పూర్: ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం కావర్ధా ప్రాంతంలో పికప్ వాహనం అదుపు తప్పడంతో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. అది 20 అడుగుల లోయలో పడిపోవడంతో ఈ భారీ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. స్థానికులు కొందరు అడవి నుంచి తెండు ఆకుల్ని సేకరించి పికప్ వాహనంలో తిరిగివస్తుండగా




అదుపుతప్పి లోయలో పడింది. అప్పుడు అందులో 25 మంది వరకు ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలేనని వెల్లడించారు. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. ప్రమాదం గురించి తెలియగానే ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్శర్మ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# నైరుతి వచ్చేసింది

## నికోబార్ దీవులను తాకిన రుతు పవనాలు- 22 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం



న్యూఢిల్లీ: దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతు పవనాలు ఆదివారం విస్తరించాయి. ఈ మేరకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ వాతావరణ కేంద్రం ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి. 'మాల్దీవుల్లో కొన్ని ప్రాంతాలు, కొమోరిన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంలో కొన్ని ప్రాంతాలకు ఆదివారానికి నైరుతి ప్రభావంతో రుతుపవనాలు చేరుకున్నాయి' అని ఐఎండీ తెలిపింది. ఈ నెల 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది క్రమంగా ఈశాన్య దిశగా కదిలే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మే 24 నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ ఛత్తీస్గఢ్ నుంచి దక్షిణ అంతర్గత కర్నాటక వరకు తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 31 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ద్రోణి బలహీనపడిందని, ఆంధ్రప్రదేశ్, యానాంలలో దిగువ ట్రోపో ఆవరణంలో ఆగేయ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన మెరుపులు ఒకట్రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

### రుతుపవనాల రాకలో ఏటా వ్యత్యాసం

రుతుపవనాలు కేరళకు 31కు చేరుకుంటాయని ఐఎండి గతంలో ప్రకటించింది. ఐఎండీ డేటా ప్రకారం గత 150 సంవత్సరాల్లో కేరళకు నైరుతి రుతుపవనాల రాకలో ఏటా వ్యత్యాసం ఉంటుంది. అత్యంత తొందరగా 1918లో మే 11నే కేరళకు చేరుకోగా, 1972లో అత్యంత ఆలస్యంగా జూన్ 18న వచ్చాయి. గత ఏడాది కూడా ఆలస్యంగా జూన్ 8న వచ్చాయి. 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్1న కేరళకు రుతుపవనాలు వచ్చాయి. పసిఫిక్ మహా సముద్రంలో లా నినా పరిస్థితుల కారణంగా ఈ ఏడాది రుతుపవనాల సీజన్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గత నెలలోనే ఐఎండి అంచనా వేసింది. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అనేక పట్టణాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదవుతోంది. ఇది ప్రజల ఆరోగ్యం, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారీ ఉష్ణోగ్రతలతో పవర్ గ్రిడ్లు దెబ్బతింటున్నాయి. నీటి వనరులు ఎండిపోతున్నాయి. దేశంలో అనేక ప్రాంతాలు కరువు వంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందన్న అంచనా దేశానికి భారీ ఉపశమనం కలిగిస్తుంది. భారతదేశ వ్యవసాయ రంగానికి రుతుపవనాలు చాలా కీలకం. నికర సాగు విస్తీర్ణంలో 52 శాతం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. విద్యుదుత్పత్తికి, తాగునీటికి కీలకమైన రిజర్వాయర్లు కూడా రుతుపవనాల కాలంలోనే నిండుతాయి. జూన్, జులై నెలలను రుతుపవనాల నెలలుగా పరిగణిస్తారు.

# రెండు లక్షల ఉద్యోగాల దిశగా చర్యలు




పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేసిన పల్లా : మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి- వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి.. తీన్మార్ మల్లన్నను గెలిపించాలి నవతెలంగాణ-కోదాడరూరల్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టిందని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్రెడ్డి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కోరుతూ.. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతి నివాసంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం.. 400 సీట్లు ఇవ్వండి అంటూ ప్రచారం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మరో పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక అంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు రావడానికి కారణం వారు కదా అని ప్రశ్నించారు. ఆరేండ్ల పాటు పట్టభద్రులకు అండగా ఉండాలని పల్లా రాజేశ్వర్రెడ్డిని గెలిపిస్తే మూడేండ్లలోనే రాజీనామా చేసి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, బలమైన క్యాడర్ కాంగ్రెస్కు ఉందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్లక్ష్యం వహించకుండా పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలన్నారు. ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు ఇస్తున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మావతి, సామేలు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ధిక్కారస్వరాలను ఎన్నుకోవాలి



నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల బీఆర్ఎస్ అభ్యర్థి.. ఏనుగుల రాకేష్రెడ్డిని గెలిపించండి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నవతెలంగాణ-భువనగిరి అర్బన్ విద్యారంగ సమస్యలపై అనుభవం కలిగిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల అభ్యర్థి రాకేష్రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో రాకేశ్రెడ్డి గెలుపుకోసం భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని మాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఉప ఎన్నికలో.. పట్టభద్రుల అభ్యర్థిని గెలిపించేందుకు మండలాలు, వార్డుల వారీగా బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 34 నియోజకవర్గాల నుంచి 4.73 లక్షల పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోరాటకేంద్రాలు, చైతన్యవంతమైన ప్రజలు నివసిస్తున్న ఈ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో గతంలో నాలుగుసార్లు గులాబీ జెండా ఎగర్వేశారని గుర్తుచేశారు. 10 ఏండ్ల బీజేపీ పరిపాలనలో ప్రజల అభివృద్ధి వెనకబడిందని చెప్పారు. బీజేపీ ప్రతిపక్షాలు మాట్లాడకుండా వారిపైన దాడులు చేయించడం, కేసులు పెట్టించడం మాత్రమే చేసిందని విమర్శించారు. రైతు ఆదాయం డబుల్ చేస్తామని చెప్పి ఆదాయం పెంచకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. బీజేపీ గుడులను కట్టి ఓట్లు వేయాలంటున్నారని తెలిపారు. ఒకపక్క యాదాద్రి దేవాలయం నిర్మించి మరొకపక్క రిజర్వాయర్లు, ప్రాజెక్టులను నిర్మాణం చేసి కేసీఆర్ ఆధునిక దేవాలయాలను నిర్మించారన్నారు. ఆనాడు భువనగిరి పరిస్థితులను అంచనా వేసుకోవాలని ప్రస్తుతం ఉన్న భువనగిరిని గమనించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. నల్లగొండ ధాన్యగార కేంద్రంగా రూపుదిద్దుకున్నదని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోవడానికి చిన్నచిన్న కారణాలే ఉన్నాయని, చేసిన పనిని ప్రచారం చేసుకోలేదని, కొన్ని వర్గాలను దూరం చేసుకోవడంతో తమ వైపు నుంచి తప్పిదాలు ఉన్నాయని స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలుచేస్తుందని ప్రశ్నించారు. మాజీ మంత్రి జగదీశ్రెడ్డి మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పరిపాలన కొనసాగిస్తుందో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్రెడ్డి, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు తుంగబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా 'ఇతరులను నిందించటం మానుకోవాలి'



బీజింగ్: ఉక్రెయిన్ సంక్షోభానికి అమెరికా విధానాలే ప్రత్యక్ష కారణమని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ శుక్రవారం మాట్లాడుతూ అన్నాడు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు చైనా సహాయ, సహకారాలను అందిస్తున్నదన్న అమెరికా ఆరోపణకు సమాధానంగా చైనా ఈ ప్రకటన చేసింది. 'రష్యా రక్షణ రంగాన్ని బలోపేతం చేయటం' ద్వారా 'యూరోపియన్ భద్రతకు అతిపెద్ద ముప్పును పెంచుతూ' చైనా పశ్చిమ దేశాలతో బలమైన సంబంధాలను కలిగివుండలేదని గురువారం అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణకు ప్రతిగా, 'చైనాపై నిందలు మోపడం మానేయండి. చైనా, ఐరోపా మధ్య చీలికను తేవటానికి ప్రయత్నించవద్దు' అని వాంగ్ అమెరికాను కోరాడు. 'అమెరికా ఇప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధకాల మనస్తత్వాన్ని వదులుకోవటం లేదు. అందువల్లనే ఉక్రెయిన్ సంక్షోభం తీవ్రతరం కావడానికి దారితీసింది' అని అతను చెప్పాడు. రష్యా, ఉక్రెయిన్ల మధ్య వివాదంలో వాషింగ్టన్ స్పష్టంగా 'శాంతిని కోరుకునే బదులు శత్రువుల కోసం వెతుకుతోంది' అని చైనా ప్రతినిధి వాదించాడు. నిరాధారమైన ఆరోపణలతో 'అగ్నికి ఆజ్యం పోయడం' ఆపాలని, అందుకు బదులుగా సంక్షోభానికి ఒక 'రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంలో నిజమైన సహకారం అందించడం ప్రారంభించండి' అని అతను అమెరికా అధికారులను కోరాడు. 'ఉక్రెయిన్ సంక్షోభానికి చైనా కారణం కాదు. మేము శాంతి, సంభాషణల వైపు ఉన్నాము. శాంతి చర్చలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నాము. సమతుల్య, ప్రభావవంతమైన, స్థిరమైన యూరోపియన్ భద్రతా నిర్మాణానికి మేము చురుకుగా మద్దతు ఇస్తున్నాము' అని వాంగ్ పేర్కొన్నాడు. బీజింగ్ ఉక్రెయిన్ వివాదంపై తటస్థ విధానాన్ని కొనసాగించింది. రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాల ఒత్తిడిని తిరస్కరించింది. మాస్కోతో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర వాణిజ్యాన్ని విస్తరించడం కొనసాగించింది. చైనా నుంచి రష్యాకు జరుగుతున్న ఎగుమతుల్లో ద్వంద్వ-వినియోగ భాగాలు ఉంటున్నాయని, అవి ఆయుధాల తయారీకి ఉపయోగపడి రష్యా రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని అమెరికా, దాని నాటో మిత్రదేశాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఎగుమతులను ఆపకపోతే చైనాపై మరిన్ని ఆంక్షలు విధిస్తామని అమెరికా పదేపదే బెదిరిస్తోంది. అయితే తాము రష్యాకుగానీ, ఉక్రెయిన్కు గానీ ఆయుధాలను విక్రయించడం లేదని, రష్యా, చైనా మధ్య కొనసాగుతున్న 'సాధారణ' వాణిజ్య, ఆర్థిక సంబంధాలను అమెరికా 'అసమంజసంగా' విమర్శిస్తూ అమెరికా ఉక్రెయిన్కు బిలియన్ల డాలర్ల సహాయాన్ని అందిస్తున్నదని వాంగ్ విమర్శించాడు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రస్తుతం చైనాలో అధికారిక పర్యటనలో ఉన్నాడు. అక్కడ అధ్యక్షుడు జిన్పింగ్తో సమావేశమయ్యాడు. వారివురూ ఉక్రెయిన్ వివాదంపై తమ వైఖరిని పునరుద్ఘాటించారు. అది 'రాజకీయ మార్గాల ద్వారా పరిష్కరించబడాలి' అని గురువారం వారు విడుదల చేసిన ఓ సంయుక్త ప్రకటన పేర్కొంది.

## మహిళలు, రైతుల ఖాతాల్లో
# ఏపీ ప్రభుత్వం నిధుల జమ..!!




ఏపీలో ఎన్నికల ఫలితాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది. గెలుపు పైన ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్ విదేశాల్లో ఉన్నారు. చంద్రబాబు సైతం అమెరికా వెళ్లారు. ఇక..ఎన్నికల ముందు చర్చకు కారణమైన డీబీటీ పథకాల లబ్దిదారులకు నగదు జమ పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసీ సూచనలతో పోలింగ్ ముందు నిధులు విడుదల కాలేదు. ఇప్పుడు నాలుగు రోజుల్లోనే రూ 5868 కోట్లు జమ చేసారు. ఏపీలో ఎన్నికలు పూర్తవటంతో పథకాల నిధులు జమ అయ్యాయి. పోలింగ్ ముందు ఈ నిధుల విడుదల కోసం ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే, ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదు. పోలింగ్ పూర్తయిన తరువాత నిధులు విడుదల చేయాలని సూచించింది. ఈ అంశం పైన కోర్టుల్లోనూ విచారణ జరిగింది. పోలింగ్ పూర్తయిన తరువాత 15వ తేదీ నుంచి ఈ పథకాల పెండింగ్ నిధులు వరుసగా విడుదల చేసారు. అందులో భాగంగా..డీబీపీ పథకాల కింద వరుసగా నాలుగు రోజుల్లో రూ 5868 కోట్లను ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లోజమ చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన నిధుల్లో వైఎస్సార్ ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళలకు రూ. 1843 కోట్లు జమ చేశారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతుల ఖాతాల్లోకి రూ. 1236 కోట్లు విడుదల చేసారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.1552 కోట్లను లబ్ధిదారుల అకౌంట్లలో డిపాజిట్ చేసారు. ఈబీసీ నేస్తం కింద అగ్రవర్ణాల పేదలకు రూ.629 కోట్లు జమ అయింది. జగనన్న విద్య దీవెన పథకం కింద లబ్ధిదారులైన విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ కింద రూ.605 కోట్లు అకౌంట్లలోకి జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రచారం చివరి రెండు రోజుల్లో జగన్ ఈ పథకాల నిధుల విడుదల పైన హామీ ఇచ్చారు. పోలింగ్ పూర్తయిన తరువాత ఈ నిధుల జమ పూర్తయింది.

## భారతదేశంలో బంగారానికి చాలా డిమాండ్ ఉంటుంది.



ధనిక, పేద తేడా లేకుండా వారి స్థాయికి బట్టి ఎంతో కొంత బంగారం కొంటూనే ఉంటారు. అలాగే చాలామంది బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితంగా భావిస్తారు. అందుకే ఎక్కువగా నగల రూపంలో భద్రపరుస్తారు. అయితే ఇన్వెస్ట్‌మెంట్ రకానికి వస్తే బంగారం కంటే అధిక లాభాలు ఇచ్చే చాలా స్కీమ్స్ మార్కెట్‌లో ఉన్నాయి. ఇవి కొంచెం రిస్క్‌తో కూడుకున్నవి కావొచ్చు. కానీ తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించే అవకాశాలు ఉంటాయి. అలాంటి స్కీమ్స్ గురించి ఈ రోజు తెలుసుకుందాం. బంగారంలో కంటే రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో పెట్టుబడి పెడితే ఎక్కువగా సంపాదించవచ్చు. కొన్నేళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో విపరీతమైన లాభాలు వస్తున్నాయి. ఇందులో మూలధనం విలువ కచ్చితంగా పెరుగుతుంది. అయితే భూముల విలువ అనేది ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. అలాగే నగరాలలో అయితే అపార్ట్‌మెంట్స్ నిర్మించి అద్దెకివ్వడం వల్ల కూడా మంచి లాభాలు సంపాదించవచ్చు. దీని విషయంలో కొంచెం జాగ్రత్తగా వ్యవహరించాలి. నేటి ఆధునిక కాలంలో చాలామంది స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతున్నారు. గత పదేళ్లలో స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య ఎక్కువగా పెరిగింది. ఇందులో పెట్టుబడి పెడితే రిస్క్ ఉంటుందని అందరికి తెలుసు. అయినప్పటికీ చాలామంది రిస్క్‌ని తట్టుకుని ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇందులో పెట్టుబడి పెట్టడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచ్చు. అలాగే రిస్క్ తక్కువగా తీసుకునేవారు మ్యూచ్‌వల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. దీర్ఘకాలం లో ఇందులో ఇన్వెస్ట్ చేయడం వల్ల మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఇక ఎలాంటి రిస్క్ తీసుకోనివారు, తమ డబ్బుకు రక్షణ ఉండాలనుకునే వారు గవర్నమెంట్ బాండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఇవన్నీ బంగారంతో పోల్చితే మంచి రాబడి అందిస్తాయి.

## కులాల వారీగా ఏపీ ఓటర్ల జాబితా విడుదల..




దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎన్నో వార్తలు సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి. అయితే ఈ వార్తల్లో చాలా వరకు నిజాలు కనిపించడం లేదు. కొందరు తమ స్వార్థం కోసం ఇలాంటి తప్పుడు పోస్టింగులను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓట్ల పండుగ జరుగుతున్న వేళ ఇలాంటి అవాస్తవాలపై జాగ్రత్తతో ఉండాలని ఎన్నికల సంఘం సూచించింది.తాజాగా ఎన్నికల సంఘం పేరుతోనే ఓ పోస్టు వైరల్ అయ్యింది దానిపై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం స్పందించింది.

### వైరల్ అవుతున్న పోస్టు ఏంటి..?

మే 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం కులాలవారీగా ఓటర్ల జాబితాను విడుదల చేసిందంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్‌గా మారింది.బీపైగా ఇది ఏపీ ఎన్నికల సంఘం విడుదల చేసిందని పేర్కొంటూ పోస్టుపై లోగోను కూడా ఎడిట్ చేసి వేశారు. అయితే దీనిపై ఏపీ ఎన్నికల సంఘం స్పందించింది. ఎన్నికల సంఘం అసలు కులాల వారీగా ఓటర్ల వివరాలు ఎక్కడా విడుదల చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ అధికారిక ట్విటర్ అకౌంట్ ద్వారా స్పష్టం చేసింది.

### ఫ్యాక్ట్ చెక్ చేసిన ఎన్నికల సంఘం

వైరల్ అవుతున్న పోస్టు పై ఫ్యాక్ట్ చెకింగ్ నిర్వహించడం జరిగిందని ఈ పోస్టు మొత్తం ఫ్యాబ్రికేటెడ్ అని ఈసీ స్పష్టం చేసింది. ఈ తప్పుడు సమాచారంను నమ్మొద్దంటూ ఎక్స్ వేదికగా ఈసీ పేర్కొంది. మంచి మాటను నిజాన్ని ఇతరులకు పంచండి తప్పితే అబద్దాలు కాదంటూ ఈసీ ఎక్స్ వేదికగా సూచించింది.ఇలాంటి పోస్టులు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్న వారిపై సీరియస్ అయిన ఈసీ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రపంచంలో అత్యంత స్ట్రాంగ్ లీడర్ నరేంద్ర మోడీనే

ప్రపంచంలో అత్యంత స్ట్రాంగ్ లీడర్ నరేంద్ర మోడీనే అని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తాజాగా నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం కోదాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో 13,706 ఓట్లు ఉన్నాయి.చరిత్ర నిర్మాతలు పార్టీలు, నాయకులు కారు ప్రజలు మాత్రమే.మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలని ప్రజలు భావిస్తున్నారు. నల్లగొండలో బీజేపీకి డిపాజిట్ రాదు అనేది అవగాహన లేనివారు అహంకారంతో మాట్లాడేవి. ఎన్ని డబ్బులు పెట్టినా ధర్మం న్యాయం గెలుస్తుంది. బీజేపీకి 12 సీట్లు గెలుస్తం అని అమిత్ షా మాట్లాడారు. అదే నిజం కాబోతోంది. మొన్ననే నీకు ఓటు వేసి మోసపోయినం ఈసారి బీజేపీకి ఓటువేస్తాం అని ప్రజలు డిసైడ్ అయ్యారు. నాలుగవ తారీఖు డబ్బాలు ఇప్పాక మీ సంగతి ఎందో తెలుస్తుంది. ఇక్కడ ఉన్న మంత్రిగారు బీజేపీకి డిపాజిట్ రాదు అని చెప్పున్నారట మీ కుర్చీ కిందకు నీళ్ళు వచ్చాక తెలుస్తుంది బీజేపీ ఎంది అనేది. ప్రపంచంలో స్ట్రాంగ్ లీడర్ మోడీ. కాశ్మీర్ సమస్య తీర్చారు. లాల్ చౌక్ లో త్రివర్ణ పతాకాన్ని స్వేచ్ఛగా ఎగురవేసే పరిస్థితి తీసుకువచ్చారు.రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆపి మన విద్యార్థులను తీసుకువచ్చిన ఘనత మోదీ గారిది. ప్రపంచ యుద్ధం సమయంలో ఎక్కడ ఇలా జరగలేదు. అందుకే మోడీ గ్రేట్ అన్నారు ఈటల. అమెరికా సేనేటర్లు జై మోదీ అని నినాదం చేసే స్థాయికి భారత దేశం ఔన్నత్యం పెంచారు. 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవం కాపాడారు. జనదన్ అకౌంట్ ఓపెన్ చేసి.. డిజిటల్ ట్రాన్సాంక్షంన్ తీసుకువచ్చారు. అమెరికాలో ఇది పదేళ్లు పడితే భారత్ లో మూడేళ్లే పట్టింది. కాంగ్రెస్ హయాంలో కొల్ స్కాం, బోఫోర్స్ స్కాం, 2 స్కాంలు జరిగాయి. మంత్రులే జైళ్లకు పోయారు.ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదం ఇచ్చారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ రాహుల్ గాంధీ అదే నినాదం ఇస్తున్నారు అంటే వారు చేసిన అభివృద్ధి అర్థం చేసుకోండి. ఈ పదేళ్లలో నేషనల్ హైవేలు డబుల్ చేసిన ఘనత మోడీ గారిది. 76 ఉన్న ఎయిర్ ఫోర్ట్స్ ను 153 చేశారు. మోడీ కంటే ముందు 3 ఉంటే ఈ పదేళ్లలో 16 ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కల్పన ఉందా.. మీకు మోడీ గారికి పోలిక ఎక్కడిది.

# కొత్త రేషన్ కార్డుల జారీ పై రేవంత్ ప్రభుత్వం కీలక ప్రకటన..!!





తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని నాడు కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పైనా భరోసా కల్పించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు వీటి పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల సమస్య పరిష్కారం కోసం మంత్రి పొంగులేటి కీలక ప్రకటన చేసారు.

### కొత్త కార్డుల జారీ

తెలంగాణలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వాటిని స్క్రూటినీ చేసింది. ఎంత మందికి రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందనే అంచనాకు వచ్చింది. రేషన్ కార్డు ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటంతో..ప్రతీ నిర్ణయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తోంది. కేసీఆర్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవటంతో చాలా మంది ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవటం పైన లబ్దిదారుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. దీనిని గుర్తించిన కాంగ్రెస్ నేతలు కొత్త కార్డుల జారీకి నిర్ణయించారు.

### కోడ్ పూర్తయిన వెంటనే

తాజాగా మంత్రి పొంగులేటి ఈ అంశం పైన స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఎన్నికల కోడ్ పూర్తయిన వెంటనే దీని పైన స్పష్టమైన నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని, కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపై కూడా కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. రాష్ట్రంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### మంత్రివర్గం కసరత్తు

ఇందిరమ్మ ఇళ్లతో పాటు త్వరలోనే అర్హులు అందరికీ కొత్త పెన్షన్లు, పెంచిన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. దీంతో వీటన్నింటిపై రాష్ట్ర ప్రజలు ఎంతగానో ఆశలు పెట్టుకున్నారు. అలాగే పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ ముగియగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలు పెడాతానని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. ఇక..ఆగస్టు 15 లోగా రైతు రుణ మాఫీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ పదే పదే చెప్పారు. ఈ రోజు జరుగుతున్న మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని భావించినా.. ఎన్నికల సంఘం ఆంక్షలతో వాయిదా పడింది. కోడ్ ముగిసిన తరువాత నిర్ణయం తీసుకోనున్నారు.

# 'బిజెపి' కోడ్ ఉల్లంఘనలపై ఈసీఐకు ఏచూరి లేఖ







ఢిల్లీ : బిజెపి నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాన ఎన్నికల కమిషన్(ఈసీఐ)కు లేఖ రాశారు. ఈ మేరకు లేఖను ఎక్స్ ద్వారా పోస్టు చేస్తూ%ొ% ఎన్నికల సంఘం వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే బిజెపి నాయకులపై అనేక ఫిర్యాదులు చేశామని పేర్కొన్నారు. బిజెపి నాయకులు చేసిన పచ్చి అబద్ధాలు, కల్పితాలు, భయాన్ని పెంచడం మరియు బహిరంగంగా మతపరమైన విద్వేష ప్రసంగాలను ఈ ఫిర్యాదులలో ప్రధానంగా పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికీ ఈ ఫిర్యాదులలో ఏ ఒక్కదానిలోనూ ఈసీఐ దోషులను శిక్షించకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ప్రధానమంత్రికి వ్యతిరేకంగా చేసిన ఫిర్యాదులో ఈసీఐ పూర్వాపరాల నుండి నిష్క్రమించి, మోడీకి నోటీసు పంపడానికి బదులుగా బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసు పంపిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి, బిజెపి ఇతర నాయకులు పదేపదే ఉల్లంఘనలు చేయడం ద్వారా బిజెపిపై ఈ నోటీసు ఎటువంటి ప్రభావం చూపలేదని వెల్లడైందని పేర్కొన్నారు. బిజెపికి చెందిన చాలా మంది నాయకులు ఇప్పుడు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలతో ముస్లిం సమాజంపై ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. లేఖలో బిజెపి నాయకులు చేసిన ప్రసంగాలను ఆయన ప్రస్తావించారు. 2024 మే 16న ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, "ఎస్పీ మరియు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, రామ్ లల్లా మళ్లీ టెంట్‌లోకి వస్తారని, వారు రామ మందిరంపై బుల్డోజర్ నడుపుతారని" అన్నారు. మే 17, 2024న సరన్‌లో జరిగిన ర్యాలీలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ "ఇది కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలలో భాగమని అన్నారు. ముస్లింలకు మాత్రమే లబ్ది చేకూరేలా మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల కోటాలను కొల్లగొట్టి ముస్లింలకు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి." మే 18న సివాన్‌లోని రఘునాథ్‌పూర్‌లో జరిగిన ఎన్నికల సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి, బిజెపి స్టార్ క్యాంపెయినర్ హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ "ఎన్‌డిఎ తిరిగి అధికారంలోకి వస్తే, యుసిసిని తీసుకు వస్తుంది. "నాలుగు పెళ్లిళ్ల వ్యాపారానికి" స్వస్తి చెబుతాం. మదర్సాల గురించి మాట్లాడుతూ.. "మేము ముల్లాలను ఉత్పత్తి చేసే దుకాణాలను మూసివేస్తాము" అని కూడా అన్నారు. తాము ఇంతకుముందు ఈసీఐకి చేసిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ, పైన పేర్కొన్న ఫిర్యాదులకు సంబంధించి నరేంద్ర మోడీ, యోగి ఆదిత్యానాథ్, హేమంత బిశ్వాస్‌లపై తక్షణమే చర్య తీసుకోవాలని ఆయన కమిషన్‌ను కోరారు. ఉన్నత పదవుల్లో ఉన్నవారు నేరస్థులుగా ఉన్న సందర్భాల్లో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో విఫలమైతే, ఈసీఐ యొక్క నిష్పాక్షికత ప్రశ్నార్థకంగా మారుతుందని మరియు దాని విశ్వసనీయత దెబ్బతింటుందని ఆయన కమిషన్‌ని హెచ్చరించారు.

# ఏపీలో 33 చోట్ల హింసాత్మక ఘటనలు..



అమరావతి: ఏపీలో ఎన్నికల పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై సిట్ తన ప్రాథమిక నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందించింది. ఈ నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీకి అందజేశారు. మూడు జిల్లాల్లో రెండు రోజుల పాటు పర్యటించిన ఈ బృందం.. నిన్న అర్ధరాత్రి వరకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు గుర్తించారు. ఈ దమనకాండపై రెండు రోజులపాటు విచారణ జరిన సిట్.. అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి విచారణ జరిపింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదికలో పలు కీలకాంశాలను పొందుపరిచింది. మూడు జిల్లాల్లో దాదాపు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు తేల్చింది. పల్నాడు జిల్లాలోని 3 అసెంబ్లీ స్థానాల్లో 22 కేసులు, అనంతపురం జిల్లా తాడిపత్రిలో 7 కేసులు, తిరుపతి జిల్లాలోని 2 అసెంబ్లీ స్థానాల్లో 4 కేసులు నమోదైనట్లు సిట్ వెల్లడించింది. క్షేత్రస్థాయిలో పోలీసులు, బాధితులు, ఇతర వర్గాల నుంచి సాక్ష్యాలు సేకరించి నివేదిక రూపొందించినట్లు పేర్కొంది. 33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1,370 మంది నిందితులుగా ఉన్నారని, ఇప్పటి వరకు 124 మంది అరెస్టయ్యారని తెలిపింది. మిగతావారిని కూడా అరెస్ట్ చేయాలని సూచించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని తేల్చింది. కేసుల దర్యాప్తులోనూ తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. మరోవైపు నమోదైన ఎఫ్ఐఆర్‌లో కొత్త సెక్షన్లు చేర్చే అంశంపైనా సిట్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలా? వద్దా అనే అంశంపైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. హింస జరుగుతుందని తెలిసీ కొందరు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా సిట్ నిర్ధరించింది. స్థానిక నేతలతో కుమ్మక్కైన పోలీసులు హింస జరుగుతున్నా.. మిన్నకుండిపోయారని ఈ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు పోలీస్ అధికారులపైనా కేసులు నమోదు చేసే అవకాశం కనబడుతోంది. ఈ ఘటనల్లో ఉపయోగించిన రాళ్లు, కర్రలు, రాడ్లు వంటి సామగ్రికి సంబంధించిన ఆధారాలూ సేకరించిన సిట్.. ఈ ఘటనలతో సంబంధం ఉన్న పలువురు రాజకీయ నేతల్ని సైతం అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలపైనా కొన్ని సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను డీజీపీ.. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ప్రభుత్వం ద్వారా అందించనున్నారు. ఈ ఘటనలపై పూర్తి నివేదికను ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సిట్ కోరే అవకాశం ఉంది.

# ప్రపంచంలో ఘోర హెలికాప్టర్ ప్రమాదాలివే..



అత్యవసర సమయాల్లో హెలికాప్టర్లు ఎంత ఉపయోగకరమో వాటి చరిత్రే చెబుతోంది. అదే సమయంలో అనేక దుర్ఘటనలకూ అవి కారణమయ్యాయి. వీటిలో కొన్ని సాంకేతిక లోపాల వల్ల కూలిపోతే.. మరికొన్ని ప్రతికూల వాతావరణం వల్ల కుప్పకూలాయి. మరికొన్ని శత్రువుల దాడులకూ నేలకొరిగాయి. తాజాగా ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణంతో హెలికాప్టర్ ప్రమాదాలపై మరోసారి చర్చ జరుగుతోంది. ఈనేపథ్యంలో ఇప్పటివరకు ప్రపంచంలో సంభవించిన అత్యంత ఘోరమైన హెలికాప్టర్ ప్రమాదాలేంటో చూద్దాం. 1968- వియత్నాం- సీహెచ్-53ఏ: వియత్నాం యుద్ధంలో పలు హెలికాప్టర్లు నేలకొరిగాయి. 1968 జనవరి 8న సీహెచ్-53ఏ సీ స్టాలియన్ కూలిన ఘటనలో 46 మంది దుర్మరణం చెందారు. 10 రోజుల తర్వాత శకలాలు లభ్యమయ్యాయి. ప్రతికూల వాతావరణమే ఈ దుర్ఘటనకు కారణంగా తేల్చారు. 1977- ఇజ్రాయెల్- సీహెచ్-53డీ సీ స్టాలియన్: జోర్డాన్ వ్యాలీలో 1977 మే 10న సీహెచ్-53డీ సీ స్టాలియన్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 54 మంది మృతిచెందారు. దీనికి ఇప్పటివరకు కారణం తెలియరాలేదు. పాలస్తీనా లేదా జోర్డాన్‌కు చెందిన ఉగ్రవాదుల పని అని అనుమానించారు. 1981- ఇంగ్లాండ్- వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60: వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60 హెలికాప్టర్ ఆగస్టు 13, 1981న ప్రమాదానికి గురైంది. దీంట్లో ఇద్దరు పైలెట్లు సహా 13 మంది మరణించారు. మెయిన్ రోటార్ గేర్‌బాక్స్‌లో లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అంచనా వేశారు. ధ్రువీకరించడానికి శకలాలు కూడా దొరకలేదు.

### బెల్-212..ఇరాన్ అధ్యక్షుడు ప్రయాణించిన 'వర్క్‌హార్స్'!

1983- ఇంగ్లాండ్- సికోర్‌స్కీ ఎస్-61: సెల్టిక్ సముద్రంలో 1983 జులై 16న సికోర్‌స్కీ ఎస్-61 వాణిజ్య హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 20 మంది చనిపోయారు. ప్రతికూల వాతావరణాన్ని అంచనా వేయడంలో పైలెట్ తప్పిదమే ప్రమాదానికి కారణం. 1986- స్కాట్లాండ్- బోయింగ్ 234 ఎల్ ఆర్ చినూక్: 1986 నవంబర్ 6న జరిగిన ఈ హెలికాప్టర్ ప్రమాదంలో 45 మంది మృతి చెందారు. ఐరోపా చరిత్రలోనే అతిపెద్ద హెలికాప్టర్ ప్రమాదం. సంబర్గ్ విమానాశ్రయానికి సమీపంలోని సముద్రంలో ఇది మునిగిపోయింది. సాంకేతిక లోపం వల్ల ఇది జరిగింది. 1997- ఇజ్రాయెల్- సికోర్‌స్కీ ఎస్-65సీ-3: ఆగస్టు 17, 1997న ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదమే 2000లో లెబనాన్ సరిహద్దుల నుంచి ఇజ్రాయెల్ బలగాల ఉపసంహరణకు కారణమైంది. 73 మంది సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అసలు కారణం తెలియకపోయినప్పటికీ.. సాంకేతిక లోపం వల్లే జరిగినట్లు అంచనా వేశారు. 2002- రష్యా- మిల్ మీ-26: ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక హెలికాప్టర్‌గా మిల్ మీ-26కు పేరుంది. ఇది రెండో చెచెన్ యుద్ధంలో కుప్పకూలింది. చెచెన్ వేర్పాటువాదుల క్షిపణి వల్లే ఇది జరిగినట్లు రష్యా ప్రకటించింది. 127 మంది రష్యన్ సైనికులు మరణించారు. 2009- వెనిజువెలా- మిల్ మీ-35: వెనిజువెలాలోని తాచిరా ప్రాంతంలో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. 17 మంది సైనిక సిబ్బంది మరణించారు. దీనికి సరైన కారణం తెలియరాలేదు. ప్రతికూల వాతావరణం వల్లే సంభవించి ఉంటుందని అంచనా వేశారు.2020- యూఎస్ఏ- సికోర్‌స్కీ ఎస్-76బీ: కాలిఫోర్నియాలోని కాలబాసాస్ ప్రాంతంలో 2020 జనవరి 26న ఈ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎన్‌బీఏ లెజెండ్ కోబే బ్రయంట్ ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం వల్లే ప్రమాదం జరిగింది. 2021- భారత్- మిల్ మీ-17: భారత వాయుసేనకు చెందిన మిల్ మీ 17వీ-5 తమిళనాడులోని కోయంబత్తూరు-వెల్లింగ్టన్ మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో భారత త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్, ఆయన సతీమణి సహా 13 మంది మరణించారు. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణమైంది. లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రముఖ నటి సౌందర్య సైతం హెలికాప్టర్ ప్రమాదాల్లో మరణించిన విషయం తెలిసిందే. సంజయ్ గాంధీ, మాధవ్‌రావ్ సింధియా వంటి ప్రముఖ నేతలు విమాన ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోయారు.

# కాంగ్రెస్ కు కర్రు కాల్చి పెట్టాలి. మళ్ళీ మోసపోవద్దు - కేటీఆర్



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి పెట్టాలి ప్రజలు మళ్ళీ మళ్ళీ మోసపోవద్దని కోరారు కేటీఆర్. భద్రాద్రి ఇల్లందులో పట్టభద్రుల ఎన్నికల హైదరాబాద్: ప్రచారంలో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ లో నాట్లేసేటప్పుడు రైతు బంధు పడడం లేదని..ఓట్లేసేటప్పుడు రేవంత్ రెడ్డి కి రైతు బంధు గుర్తుకు వస్తోందని ఫైర్ అయ్యారు. ఆరు నెలలు గడిచిన రైతు బంధు రాలేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు కావాలి ప్రభుత్వాన్ని ప్రశంసించేవి కాదని వెల్లడించారు. ప్రభుత్వానికి మంద బలం వుంది15 వేలు రైతు బంధు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.. ఇప్పటి వరకు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రజలను పిచ్చోళ్ళ ను చేస్తున్న రేవంత్ రెడ్డి.ఆరు గ్యారంటీ లో ఒక్క గ్యారంటీ మాత్రమే అమలు చేశారని ఆగ్రహించారు. ఆ ఫ్రీ బస్ వల్ల మహిళలు, మగవాళ్ళు తిట్టుకుంటున్నారన్నారు. మొన్నటి స్వల్ప ఓటింగ్ తేడా తో ఓటమి చెందిందని 14 సీట్ల లో ఓటమి పాలయ్యామన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ఉదరకొట్టింది కాంగ్రెస్ పార్టీ అని.. అరచేతిలో వైకుంఠం కాంగ్రెస్ చూపించిందని ఆగ్రహించారు.


## ఐఆర్‌జీసీకి ఆప్తుడు.. ఎవరీ హెుస్సేన్ అమీర్ అబ్దొల్లహియన్



ఢిల్లీ : ఇరాన్ సైన్యం కంటే దౌత్య బృందం బలంగా శక్తిమంతమైనది. భౌగోళిక రాజకీయాల్లోని వివిధ వివాదాల్లో చిక్కుకొన్న దేశాన్ని అంతర్జాతీయ వేదికలపై సమర్థించే బాధ్యతను వారే చూసుకొంటారు. ఆ బృందానికి నాయకత్వం వహించడం అంత తేలిక కాదు. ప్రస్తుతం ఇరాన్ విదేశాంగ మంత్రి హెుస్సేన్ అమీర్ అబ్దొల్లహియన్ ఆ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ, నిన్న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అధ్యక్షుడితోపాటు ఆయన మరణించడం టెహ్రాన్‌కు పెద్ద ఎదురు దెబ్బ. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్దొల్లహియన్ (60) బలమైన సంప్రదాయ నేత. ఆయనకు ఆ దేశ అత్యున్నత దళమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ మద్దతుంది. 1964లో సమ్నన్ ప్రావిన్స్‌లోని డామ్‌ఘన్‌లో ఆయన జన్మించారు. అంతర్జాతీయ సంబంధాలపై ఫ్యాకల్టీ ఆఫ్ ది మినిస్ట్రీ ఆఫ్ ఫారెన్ అఫైర్స్ నుంచి డిగ్రీ చేశారు. టెహ్రాన్ విశ్వవిద్యాలయం నుంచి ఇదే అంశంపై మాస్టర్స్, డాక్టరేట్ అందు కొన్నారు. 1990లో ఇరాక్ రాయబార కార్యాలయంలో విధుల్లో చేరారు. ఆ తర్వాత క్రమంగా ఎదిగిన ఆయన అరబ్, ఆఫ్రికన్ అఫైర్స్ డిప్యూటీ మంత్రిగా పనిచేశారు. బహ్రెయిన్‌లో దౌత్యవేత్తగా విధులు నిర్వహించారు. ఖుద్స్ ఫోర్స్ అధిపతి ఖాసీం సులేమానీతో అబ్దొల్లహియన్‌కు మంచి సంబంధాలున్నాయి. సులేమానీ మరణం వరకు ఆయన ఇరాక్,గ్రూపుల సమన్వయం కూడా చూసుకొన్నారు. అక్కడి 'దౌత్య విభాగం ఖాసీం సులేమానీ'గా ఇరాన్ సంప్రదాయ వాదులు ఆయన్ను కీర్తిస్తారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం సందర్భంగా తక్షణమే స్పందించాల్సిన అంశాలపై అబ్దొల్లహియన్ మాట్లాడుతూ తరచూ మీడియాలో కనిపించారు. అంతేకాదు.. పశ్చిమ, అరబ్ దేశాల విదేశాంగ మంత్రులను సమన్వయం చేసుకోవడంలో కూడా ఈయనదే కీలక పాత్ర.

## రాయ్బరేలి కుటుంబ ఆస్థా?

- సోనియాపై మోడీ ఫైర్



న్యూఢిల్లీ: రాయ్బరేలిని వదిలివేసిన కాంగ్రెస్ నేత సోనియా గాంధీ ఇప్పుడు తన కుమారుడు రాహుల్ గాంధీ కోసం ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జంషెడ్పూర్లో ఆదివారం ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మోడీ మాట్లాడారు. రాయ్బరేలిలో ప్రచారానికి వెళ్లిన సోనియా గాంధీ తన కొడుకును ప్రజలకు అప్పగిస్తున్నానని చెప్పారని, కానీ అక్కడ దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలు ఎవరూ లేరా అని మోడీ ప్రశ్నించారు. రాయ్బరేలి స్థానాన్ని వారు తమ కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు. కోవిడ్ అనంతరం తన నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడని సోనియా గాంధీ ఇప్పుడు కొడుకు కోసం ఓట్ల వేటకు వచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ యువరాజు ఎన్నికల్లో పోటీ చేసేందుకు వాయనాడ్ నుంచి రాయ్బరేలి పారిపోయి వచ్చారని ఎద్దేవా చేశారు. రెండు లోక్సభ స్థానాల నుంచి రాహుల్ పోటీ చేయడాన్ని మోడీ తప్పుపట్టారు. ఇది తన తల్లి ప్రాతినిధ్యం వహించిన స్థానమని చెప్పుకుంటూ రాహుల్ తిరుగుతున్నారని అన్నారు. పార్లమెంటరీ స్థానాలను సైతం ఈ కుటుంబ పార్టీలు తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. ఈ తరహా కుటుంబ పార్టీల నుంచి జార్ఖండ్ను కాపాడుకోవాలని ప్రధాని మోడీ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణంపై మోడీ దిగ్భ్రాంతి..




హైదరాబాద్ : హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విచారకర సమయంలో ఇరాన్ కు అండగా ఉంటామని భరోసా కల్పించారు. "ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారత్ - ఇరాన్ సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబ సభ్యులకు, ఇరాన్ ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విచారకర సమయంలో ఇరాన్కు అండగా ఉంటాం" అని ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరాన్-అజర్బైజాన్ సరిహద్దుల్లో కిజ్ కలాసీ, ఖొదావరిన్ అనే రెండు డ్యాంలను ఇరు దేశాలు కలిసి నిర్మించాయి. అజర్బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్తో కలిసి రైసీ ఆదివారం వాటిని ప్రారంభించారు. అనంతరం విదేశాంగ మంత్రి హెుస్సేన్, తూర్పు అజర్బైజాన్ ప్రావిన్సు గవర్నర్, తబ్రిజ్ ప్రావిన్సు ఇమామ్లతో కలిసి తబ్రిజ్ పట్టణానికి హెలికాప్టర్లో రైసీ ప్రయాణమయ్యారు. మరో రెండు హెలికాప్టర్లు కూడా వెంట బయలుదేరాయి. జోల్ఫా నగర సమీపంలోకి రాగానే రైసీ, ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రతికూల వాతావరణం కారణంగా అటవీ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో రైసీతో పాటు అందులో ప్రయాణిస్తున్న వారంతా దుర్మరణం చెందారు.

# ఐదో విడతలో జోరెవరిదో!

49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్‌రాయ్‌బరేలీ, అమేథీలపై అందరి దృష్టి

బెంగాల్‌లో భారీగా బలగాల మోహరింపు

ముంబయి నుంచి ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన సిబ్బంది




ఢిల్లీ : కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ దేశంలో మరో దశ పోలింగ్‌కు రంగం సిద్ధమైంది. సార్వత్రిక ఎన్నికల ఐదో విడతలో భాగంగా ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాలకు సోమవారం ఓటింగ్ జరగనుంది. వీటిలో మొత్తంగా 695 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ జాబితాలో రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, స్మృతి ఇరానీ తదితర కేంద్ర మంత్రులతోపాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా వంటి ప్రముఖులు ఉన్నారు. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్‌లో 7, బిహార్‌లో 5, ఝార?ండ్‌లో 3, జమ్మూకశ్మీర్‌లో 1, లద్దాఖ్‌లో 1 స్థానానికి పోలింగ్ జరుగుతుంది. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలను ఏడు విడతల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశంలో మొత్తంగా 543 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఐదో దశతో కలిపితే 428 సీట్లకు పోలింగ్ పూర్తవుతుంది.

రాయ్‌బరేలీ, అమేఠీలపై అందరి దృష్టి

ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, అమేఠీ స్థానాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ రెండూ కాంగ్రెస్‌కు కంచుకోటల్లాంటి సీట్లు. అయితే అయిదేళ్ల కిందట అమేఠీలో రాహుల్‌గాంధీపై స్మృతి ఇరానీ విజయం సాధించి సంచలనం సృష్టించారు. ప్రస్తుతం రాహుల్ రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్నారు. అమేఠీలో స్మృతి ఇరానీపై గాంధీ కుటుంబ సన్నిహితుడు కిశోరీలాల్ శర్మను కాంగ్రెస్ బరిలో దించింది. లఖ్‌నవూలో హ్యాట్రిక్‌పై రాజ్‌నాథ్ సింగ్ గురిపెట్టారు.

బారాముల్లాలో 500 మందికిపైగా శతాధిక వయస్కులు

జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గానికి ఈ విడతలో పోలింగ్ జరగనుంది. ఇక్కడ 17.37 లక్షల ఓటర్లు ఉన్నారు. అందులో 500 మందికిపైగా శతాధిక వయస్కులు కావడం గమనార్హం. బారాముల్లాలో మొత్తం 22 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వారిలో 14 మంది స్వతంత్రులు. ఇక్కడ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాకు మాజీ మంత్రి సజ్జాద్ లోన్ నుంచి గట్టి సవాలు ఎదురవుతోంది. జైల్లో ఉండి పోటీ చేస్తున్న అవామీ ఇత్తెహాద్ పార్టీ నేత అబ్దుల్ రషీద్ షేక్ అలియాస్ ఇంజినీర్ రషీద్‌నూ తక్కువగా అంచనా వేయలేం. పశ్చిమ బెంగాల్‌లో ఏడు సీట్లకు ఈ దశలో పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రతి విడతలోనూ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీనికితోడు ఐదో విడతలోని 57% పోలింగ్ కేంద్రాలను సున్నితమైనవిగా గుర్తించడంతో.. ముందుజాగ్రత్త చర్యగా 60 వేలకుపైగా కేంద్ర బలగాలతోపాటు 29,172 మంది రాష్ట్ర పోలీసులను మోహరించారు. ఒడిశాలో ఐదు లోక్‌సభ స్థానాలతోపాటు 35 అసెంబ్లీ నియోజకవర్గాలకు సోమవారం పోలింగ్ జరగనుంది.

పట్టణ ఓటర్లకు ఈసీ పిలుపు

ముంబయి, ఠాణె, లఖ్‌నవూ నగరాల ప్రజలు గత ఎన్నికల్లో ఓటింగ్ పట్ల ఉదాసీనత కనబరిచారని ఎన్నికల సంఘం (ఈసీ) పేర్కొంది. ఈ దఫా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తి ఓటుహక్కును వినియోగించుకోవాలంటూ ఆ ప్రాంతాలవారికి పిలుపునిచ్చింది. ఓటు వేసేందుకు ఉత్సాహం చూపరంటూ పట్టణ ఓటర్లపై ఉన్న అపవాదును చెరిపేయాలని కోరింది.

## భుజాలు తడుముకున్న ఇజ్రాయెల్: 5 రోజుల సంతాపం: భారత్‌లో ఇరాన్ జెండాలు అవనతం




ఢిల్లీ : ఇరాన్ అధ్యక్షుడు అయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైసీ అల్-సదటి కన్నుమూశారు. హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఇబ్రహీ రైసీతో పాటు మరో తొమ్మిది మంది ఈ దుర్ఘటనలో దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి కూడా ఉన్నారు. వాళ్లు ప్రయాణిస్తోన్న బెల్ 212 రకానికి చెందిన హెలికాప్టర్ పెను ప్రమాదానికి గురైంది. ఇరాన్- అజర్‌బైజాన్ సరిహద్దుల్లో కొత్తగా నిర్మించిన ఓ డ్యామ్ ప్రారంభోత్సంలో పాల్గొని తిరిగి వచ్చే సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇబ్రహీం రైసీ. డ్యామ్ ప్రారంభోత్సవం ముగిసిన తరువాత హెలికాప్టర్‌లో రాజధాని టెహ్రాన్‌కు తిరుగుముఖం పట్టారు. ఈస్ట్ అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని వర్జ్హాఖాన్- జోల్ఫా మధ్య విస్తరించి ఉన్న దట్టమైన డిజ్మర్ అడవుల మీదుగా హెలికాప్టర్ ప్రయాణిస్తోన్న సమయంలో అది కుప్పకూలింది. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ఇరాన్ హెూం మంత్రి అహ్మద్ వహీదీ తెలిపారు. ఇబ్రహీ రైసీతో పాటు విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ హెుస్సైన్ అమీరబ్దుల్లాహియాన్, అయతొల్లా సయ్యద్ ముహమ్మద్ అలీ అల్-హషెమ్, డాక్టర్ మాలిక్ రహ్మతి, సర్దార్ సయ్యద్ మెహదీ మౌసవి, అన్ అనసర్ అల్-మెహదీ కార్ప్స్, పైలెట్, కో పైలెట్, కృషేవ్ అనే వ్యక్తి మరణించారు. వాళ్లందరి పార్థివదేహాలను సహాయక సిబ్బంది సంఘటన స్థలం నుంచి తరలించారు. ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా తబ్రిజ్ సిటీకి తీసుకెళ్లినట్లు ఇరాన్ అధికారిక మీడియా ప్రెస్ టీవీ వెల్లడించింది. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. దీని వెనుక కుట్రకోణం ఉండొచ్చంటూ వార్తలు వెల్లువెత్తాయి. ప్రత్యేకించి- ఇరాన్ శత్రుదేశంగా గుర్తింపు పొందిన ఇజ్రాయెల్ ప్రమేయం ఉండచ్చనే అనుమానాలు చెలరేగాయి. ఈ వార్తలను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. రైసీ హెలికాప్టర్ ప్రమాదానికి గురి కావడం వెనుక తమ ప్రమేయం ఏమీ లేదని తేల్చి చెప్పింది. ఈ దుర్ఘటన తమ వల్ల సంభవించలేదు.. అంటూ పేరు చెప్పడానికి నిరాకరించిన ఇజ్రాయెల్ అత్యున్నత అధికారి ఒకరు స్పష్టం చేశారు. కాగా- రైసీ మృతి నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం అయిదు రోజుల సంతాపం తెలిపింది. ఈ అయిదు రోజుల పాటు ఎలాంటి అధికారిక కార్యక్రమాలను నిర్వహించట్లేదని పేర్కొంది. మతపరక్రమాలు, సమావేశాలను కూమైన కార్యడా జరపకూడదని సూచించింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖొమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవంక- భారత్‌లో అన్ని చోట్లా కూడా ఇరాన్ జాతీయ జెండాలను అవనతం చేశారు. రైసీ మృతికి సంతాప సూచకంగా ఇరాన్ రాయబార కార్యాలయం, కాన్సులేట్ జనరల్ ఆఫీస్, హైకమిషనర్ కార్యాలయాలపై ఎగురవేసిన ఆ దేశ జాతీయ పతాకాలను అవనతం చేశారు. అయిదు రోజుల పాటు వాటిని అలానే ఉంచనున్నారు.

# ఆపరేషన్ ఝాడు(చీపురు)

- ఆప్ను ఖతం చేయటానికి ప్రధాని మోడీ వ్యూహం
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్
- బీజేపీ కార్యాలయానికి ఆప్ భారీ ప్రదర్శన
- అడ్డుకున్న పోలీసులు..

144 సెక్షన్ విధింపు




న్యూఢిల్లీ : ఆప్ను అంతమొందించేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదని ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఆప్ నేతలను అరెస్ట్ చేసి జైలు పాలు చేసేందుకు ప్రధాని మోడీ, బీజేపీ ఆపరేషన్ ఝాడు (చీపురు) చేపట్టాయని ఆరోపించారు. స్వాతి మలివాల్పై దాడి కేసులో, కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ అరెస్టు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు ఢిల్లీలో బీజేపీ ప్రధాన కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. అయితే దీనిని ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ బీజేపీకి దీటుగా ఆప్ ఎదగకుండా నిరోధించేందుకు బీజేపీ, ప్రధాని మోడీ కుట్రపూరితంగా ఆపరేషన్ ఝాడును తెరపైకి తీసుకొచ్చాయని అన్నారు. ఈ ఆపరేషన్లో భాగంగా ఆప్ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అరెస్టతో పాటు, ఆప్ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేస్తారని విమర్శించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఆప్ బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని ఈడీ న్యాయవాది ఇప్పటికే కోర్టులో స్టేట్మెంట్ ఇచ్చారని కేజ్రీవాల్ వెల్లడించారు. ఖాతాలను ఇప్పుడే ఫ్రీజ్ చేస్తే ఆప్కు సానుభూతి లభిస్తుందనే ఉద్దేశంతో, లోక్సభ ఎన్నికల అనంతరం ఆ పని చేసేందుకు కాషాయ పాలకులు స్కెచ్ వేశారని విమర్శించారు. ఎన్నికల అనంతరం పార్టీ కార్యాలయాన్ని దిగ్బంధించి, రోడ్డు మీదకి తీసుకువస్తారని దుయ్యబట్టారు. బీజేపీ ఈ ప్రణాళికలతో ముందుకెళు తున్నదని కేజ్రీవాల్ పార్టీ శ్రేణులకు తెలిపారు. మరోవైపు ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శ్రేణుల ఆందోళనలతో ఉద్రిక్తంగా మారింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ పిలుపుమేరకు కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఉదయం నుంచే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా వారితోనే ఉన్నారు. ఆప్ కార్యాలయం నుంచి ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయానికి ఆప్ శ్రేణులు బయలుదేరగానే పోలీసులు అడ్డుకున్నారు. 144 సెక్షన్ ఉందని, గుంపులుగా వెళ్లడానికి వీల్లేదని అనుమతి నిరాకరించారు. దాంతో ఇరు వర్గాలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మంత్రులు, ఆప్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆప్ నేతలు భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అల్లర్లు.. డీజీపీకి నివేదిక అందించిన సిట్



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల రోజు, ఆ తర్వాత రాష్ట్రంలో జరిగిన అల్లర్లపై సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) నివేదిక రూపొందించి.. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందజేసింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో మొత్తం 33 చోట్ల అల్లర్లు జరిగినట్టు అందులో పేర్కొంది. 1370 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా.. 124 మందిని అరెస్ట్ చేశామని, 94 మందికి నోటీసులు ఇచ్చినట్టు పేర్కొంది. 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీ.. సీఈవో, సీఈసీకి పంపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ రోజు హింసాత్మక ఘటనలపై విచారణ జరిపేందుకు ఇన్‌స్పెక్టర్ జనరల్ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని రాష్ట్ర పోలీసు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఆంధ్రప్రదేశ్ పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) హరీశ్ గుప్తాకు సిట్ నివేదిక సమర్పించింది. మే 20. పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో నమోదైన హింసాత్మక ఘటనలకు సంబంధించి నమోదైన కేసుల్లో విధానపరమైన లోపాలను గుర్తించిన తర్వాత సిట్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అనంతర హింసాకాండలో 1370 మంది నిందితులు ఉన్నారని జిల్లాల్లో మొత్తం 33 కేసులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో 124 మందిని అరెస్టు చేయగా, మరో 94 మందికి సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. హింసకు పాల్పడిన సమూహాలు కూడా రాళ్లు రువ్వడంతో అనేక నేరాలు "అత్యంత తీవ్రమైనవి" అని సిట్ తన నివేదికలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పోలీసుల నివేదికను భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కి పంపనున్నారు. మే 13న ఏపి లో అసెంబ్లీ మరియు, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి జరిగాయి. అయితే ఆ రోజు పోలింగ్ తర్వాత అనేక హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఈ ఘటనలకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ), ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రెండూ పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. ఆంధ్రాలో హింసాత్మక ఘటనలపై వార్తలు రావడంతో ఈసీ డీజీపీకి సమన్లు ??పంపింది. డిజిపి హరీష్ గుప్తా కార్యాలయం నుండి మీడియా ప్రకటన ప్రకారం.. సిట్ (ఇందులో ఒక సూపరింటెండెంట్, ఒక అదనపు సూపరింటెండెంట్, నలుగురు డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఏడుగురు ఇన్స్పెక్టర్లు సహా 12 మంది సభ్యులు ఉన్నారు) సభ్యులను పల్నాడు, అనంతపురము, తిరుపతి జిల్లాలకు పంపారు. పోలీసు అధికారులు సంబంధిత జిల్లాల్లో క్యాంపు చేసి కేసులను ఆధారాలతో సహా సమీక్షించారు.

## అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని పొడిగించండి.. కోర్టుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



మద్యం పాలసీకి సంబంధించిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని 14 రోజుల పాటు పొడిగించాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. జూన్ 2న ఆయనను లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు గతంలో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని సోమవారం (మే20) వరకు పొడిగించింది. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ ఆయన అధికారిక నివాసంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ కేసులో ఈడీ మద్యం పాలసీకి సంబంధించిన చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో అరవింద్ కేజ్రీవాలతో పాటు ఆయనకు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీని నిందితులుగా పేర్కొంది. సిట్టింగ్ సీఎం, రాజకీయ పార్టీ మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా 200 పేజీల అనుబంధ చార్జిషీట్‌ను త్వరలోనే విచారణకు స్వీకరించే అవకాశం ఉంది. నిందితులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అభియోగాలు మోపాలని కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ప్రధాన సూత్రధారి అని ఈడీ తెలిపింది. సీఎంతో పాటు ఆప్ నేతలు, ఇతరులతో కుమ్మక్కయ్యారని ఆరోపించింది. ప్రస్తుతం రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించారని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ ఒక సెవెన్ స్టార్ హోటల్‌లో బస చేశారనేందుకు తమ వద్ద ప్రత్యక్ష సాక్ష్యం ఉందని చెప్పారు. మద్యం పాలసీలో వచ్చిన డబ్బులను గోవా ఎన్నికలకు మళ్లించినట్లుగా ఈడీ ఆరోపిస్తున్నది. అయితే, ఈ ఆరోపణలు కేజ్రీవాల్ కొట్టిపడేశారు.

## ఓటు వేయని 3 గ్రామాల ప్రజలు.. కారణమేంటంటే..





దేశంలో ఐదవ దశ లోక్‌సభ ఎన్నికలు కాసేపటి క్రితమే ముగిశాయి. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ కొనసాగింది. అయితే.. ఉత్తర ప్రదేశ్ లోని రెండు గ్రామాలు, జార?ండ్‌లో ఒక గ్రామ ప్రజలు ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. దీనికి కారణమేంటని ఆరా తీయగా.. తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదని.. అందుకే తాము ఓటు వేయడం లేదని తెలుపుతున్నారు. తమ గ్రామ అభివృద్ధి గురించి పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలోని హిసంపూర్ మర్హోలో వేలాది మంది ఓటర్లు ఇంటికే పరిమితమయ్యారు. అంతకుముందు.. గ్రామంలో కూడల్ల వద్ద గ్రామస్తులు ఎన్నికల బహిష్కరణ నిర్ణయాన్ని ప్రకటిస్తూ పోస్టర్లు వెలిశాయి. తమ "గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు లేదు.. ఎక్కడికైనా వెళ్లాలంటే రైలు పట్టాలు దాటాలి.. పిల్లలు స్కూల్‌కి వెళ్లాలంటే పట్టాలు దాటాల్సిందే.. దాదాపు డజను మందిని రైళ్ల కింద పడి చనిపోయారని.. ఈ క్రమంలో ఓవర్‌బ్రిడ్జి నిర్మిస్తామని ఇచ్చిన హామీలు నెరవేరలేదు" అని గ్రామస్తులు అంటున్నారు. మరోవైపు.. ఓటింగ్ ప్రారంభమైన కొన్ని గంటల తర్వాత గ్రామంలోని ఎవరూ పోలింగ్ బూత్ వద్దకు రాకపోవడంతో సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ మహేంద్ర శ్రీవాస్తవ , ఇతర అధికారులు కలిసి గ్రామస్తులను ఓటు వేయమని అభ్యర్థించారు. అయినప్పటికీ గ్రామాస్తులు.. అభివృద్ధి జరిగే వరకు ఓటు వేసేది లేదని తేల్చి చెప్పారు. మరోవైపు.. పరాహాజీ గ్రామ ప్రజలు కూడా ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. వారి సమస్య కూడా వంతెన కోసమే. అటు.. జార?ండ్‌లోని కుసుంభ గ్రామంలోని 2 వేల మందికి పైగా ఓటర్లు ఓటు వేయలేదు. ఈ క్రమంలో.. డిప్యూటీ కమిషనర్ నాన్సీ సహాయ్ మాట్లాడుతూ, "కుసుంభలోని రెండు పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. నేను, ఎస్పీ అరవింద్ కుమార్‌తో కలిసి ఓటు వేయమని గ్రామానికి వెళ్ళాము." బ్రిడ్జి కావాలన్న తమ డిమాండ్ నెరవేరితే ఓటేస్తామని గ్రామస్తులు చెప్పినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. హజారీబాగ్‌లో ప్లాంట్ ఉన్న నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌ను గ్రామస్తులు వంతెన కోసం కోరినట్లు అధికారులు వివరించారు. అయితే అండర్‌పాస్‌ను నిర్మించాలని ఎన్‌టీపీసీ నిర్ణయించింది. అయితే దీనివల్ల తాగునీరు, నిత్యావసర సరుకులు, వైద్య సేవలకు ఇబ్బందిగా మారుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయమై గత రెండు నెలలుగా ఎన్టీపీసీతో మాట్లాడుతున్నామని జిల్లా యంత్రాంగం తెలిపింది.

# ఇజ్రాయెల్-హమాస్ చర్చలలో 'ప్రతిష్టంభన'



మీడియాజెరూసలెం: ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు తీవ్ర విబేధాల కారణంగా నిలిచిపోయాయని ఇజ్రాయెలీ బ్రాడ్కాస్టర్ కాన్ వార్తాసంస్థ అనామక మూలాలను ఉటంకిస్తూ నివేదించింది. కతార్, ఈజిప్ట మధ్యవర్తిత్వంతో కొనసాగుతున్న చర్చలలో 'ప్రతిష్టంభన' ఏర్పడిందని హారెట్జ్ పత్రిక ధవీకరించింది. గత అక్టోబరులో గాజాలోని హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1,200 మందిని చంపి, వందలాది మందిని అపహరించారు. వారిలో ఎక్కువ మంది పౌరులు, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం జనసాంద్రత కలిగిన పాలస్తీనియన్ భూభాగం గాజాపైన అప్పటి నుంచి భారీ వైమానిక బాంబు దాడులను చేస్తోంది. గాజాలోని హమాస్-నియంత్రిత ఆరోగ్య అధికారుల ప్రకారం ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ 35,000 మంది పాలస్తీనియన్ల ప్రాణాలను బలిగొంది. దాదాపు 80,000 మంది గాయపడ్డారు. ఖతారీ, ఈజిప్షియన్, అమెరికా మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించేలా చేయటానికి నెలల తరబడి ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రయత్నాలు స్పష్టంగా ఫలించలేదు. 'ఈజిప్ట్, ఖతార్ లు హమాస్ వాదనను సమర్థించటం వల్ల' చర్చలు 'ప్రస్తుతం జరగడం లేదు' అని కాన్ శుక్రవారం తన నివేదికలో ఆరోపించింది. కాన్ మీడియా సంస్థ ప్రకారం, బందీలను విడుదల చేయడానికి బదులుగా కాల్పుల విరమణను పాటించాలని మధ్యవర్తులు సూచించారు. పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్, ఇజ్రాయెల్ మధ్య 'తీవ్ర స్థాయిలో' అభిప్రాయ భేదాలు ఉన్నాయని, ప్రత్యేకించి ప్రతి ఒక్కటి 'యుద్ధం ముగింపు'ని ఎలా నిర్వచించాలనే దానిపై కాన్ దాని అనామక మూలాలను ఉటంకిస్తూ పేర్కొంది. గ్రూప్ అభ్యర్థన మేరకు ఖైదు చేయబడిన హమాస్ మిలిటెంట్లను బేషరతుగా విడుదల చేయడానికి ఇజ్రాయెల్ నిరాకరించడం వివాదాస్పదమైన మరొక ప్రధాన అంశంగా ఉంది. చర్చలు 'ప్రస్తుతం ప్రతిష్టంభనలో ఉన్నాయి. ఎటువంటి పురోగతి లేదు' అని చర్చల గురించి తెలిసిన పేరులేని విదేశీ మూలాన్ని ఉటంకిస్తూ శనివారంనాడు ఇజ్రాయెల్ వార్తా పత్రిక హారెట్జ్ నివేదించింది. ఇటీవలి వారాలలో 'కొంత కదలికను' చూశామని, అయితే 'దురదష్టవశాత్తు విషయాలు సరైన దిశలో కదలటం లేదని' మంగళవారం ఖతార్ ప్రధాన మంత్రి, షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్రహ్మాన్ అల్ థానీ వెల్లడించాడు. 'ప్రస్తుతం, మేము దాదాపు ప్రతిష్టంభన స్థితిలో ఉన్నాము' అని అతను చెప్పాడు. 'యుద్ధాన్ని ముగించాలని కోరుకునే ఒక పార్టీ ఉంది, అది బందీల గురించి మాట్లాడుతుంది. బందీల విడుదలను కోరుకునే పార్టీ ఉంది. అది యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకుంటుంది' అని షేక్ అల్ థానీ అన్నాడు. ఈ ప్రాథమిక సమస్యపై ఇజ్రాయెల్, హమాస్ ఒక అవగాహనకు రాకపోతే చర్చల పురోగతిపై పెద్దగా ఆశ లేదని ఆయన హెచ్చరించాడు. ఇజ్రాయెల్ చిత్తశుద్ధితో శత్రుత్వానికి ముగింపు పలకాలని కోరుతున్నదా? అని కూడా ఖతార్ ప్రధాని ప్రశ్నించాడు.

# గంగమ్మ ప్రక్షాళన జరిగేనా



నది నిండా మురుగు పారిశ్రామిక వ్యర్థాలే - పదేండ్లలో రూ.40 వేల కోట్లు ఖర్చు - అయినా ఆగని దుర్గంధం తగ్గని కాలుష్యం - పట్టించుకోని కేంద్రం '2014లో నేను మొదటిసారి పోటీ చేసినప్పుడు గంగమ్మ తల్లి నన్ను వారణాసికి పిలిచిందని అనుకున్నాను. ఇప్పుడు పదేండ్ల తర్వాత గంగమ్మ తల్లి నన్ను దత్తత తీసుకున్నదని భావిస్తున్నా. కాశీ (వారణాసి)కి, నాకు మధ్య ఉన్న అనుబంధం తల్లీ కొడుకుల సంబంధం' అని ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 7వ తేదీన ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. వారం రోజుల తర్వాత అంటే 14వ తేదీన మరో ఇంటర్వ్యూలో అవే మాటలను పునరుద్ఘాటించారు. తన తల్లి మరణానంతరం ఇప్పుడు గంగమ్మే తన తల్లి అయిందని ఆయన చెప్పారు. 14వ తేదీన వారణాసిలో నామినేషన్ దాఖలు చేయడానికి ముందు మోడీ గంగా హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయితే ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని పూజలు చేసినా గంగా నది పది సంవత్సరాల క్రితం ఎలా ఉన్నదో ఇప్పుడూ అలాగే కన్పిస్తోంది. అదే దుర్గంధం%ొ%అదే కాలుష్యం. వారణాసి : ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత 2014లో మోడీ గంగా నది ప్రక్షాళన కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నమామి గంగ ప్రాజెక్టును చేపట్టారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆ ప్రాజెక్టుపై రూ.40,000 కోట్లు ఖర్చు చేశారు. అయితే ఇప్పటికీ ఆ నదీ జలాలు నలుపు రంగులోనే కలుషితమై ఉన్నాయి. తాగేందుకు అవి ఏ మాత్రం పనికిరావు. నదిని స్వచ్ఛ పరచిన దాఖలాలు కూడా పెద్దగా కన్పించడం లేదు. అక్కడ ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు సమర్థవంతంగా పనిచేయడం లేదు. కొన్ని ప్లాంట్లు మూతపడ్డాయి. కాగితాలపై మాత్రం అవి పనిచేస్తూనే ఉన్నాయి. నియంత్రణ లేని ఇసుక తవ్వకాలు, డ్రెడ్జింగ్ పనులు, పర్యాటక ప్రాజెక్టులతో పాటు నదీ జలాల అనుసంధానం వంటి పైప్లైన్ ప్రాజెక్టులు నదికి నష్టం కలిగిస్తున్నాయని నిపుణులు తెలిపారు.

### 97 పట్టణాల నుండి మురుగు

దేశంలో అత్యంత పొడవైన నదుల్లో గంగ ఒకటి. 1980వ దశకం మధ్య నుంచే దీని ప్రక్షాళనకు కార్యక్రమాలు చేపట్టారు. ఎందుకంటే మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాల కారణంగా గంగ కలుషితమై పోతోంది. గంగా నది ఒడ్డున ఉన్న 97 పట్టణాల నుంచి ప్రతి రోజూ 2,953 మిలియన్ లీటర్ల మురుగు నీరు వచ్చి గంగలో కలుస్తోందని 2020లో ప్రభుత్వం అంచనా వేసింది.

### ఖర్చంతా ఆ నీటి పైనే

నమామి గంగ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం డిసెంబర్ 31 వరకూ రూ.38,438.05 కోట్ల వ్యయంతో 457 ప్రాజెక్టులు చేపట్టినట్లు ఫిబ్రవరి 8న లోక్సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో జల్శక్తి శాఖ సహాయ మంత్రి విశ్వేశ్వర్ తుడు తెలిపారు. వీటిలో కేవలం 280 ప్రాజెక్టులు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో ఎక్కువ భాగం మురుగు నీటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సంబంధించినవే. ఈ ప్రాజెక్టులు, ఖర్చు అంతా నదిని, నదీ జలాల ప్రవాహాన్ని మెరుగపరచడానికి కాదని, నదిలోకి మురుగు నీరు ప్రవహించకుండా చేసేందుకేనని నిపుణులు తెలిపారు. లక్ష్యాలు, డిజైన్కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు పనిచేయకపోతే పెట్టిన ఖర్చంతా వృథాయేనని వారు అన్నారు. వారణాసిలో సైతం మురుగునీటి శుద్ధి సరిగా జరగడం లేదని నిపుణులు పెదవి విరిచారు. దీవీవీఅసలు మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని తెలిపే సమాచారమేదీ అందుబాటులో లేదు. ఉన్న సమాచారం కూడా విశ్వసించదగినది కాదు. అన్ని స్థాయిల్లోనూ విశ్వసనీయమైన, స్వతంత్ర, ప్రజాస్వామిక, భాగస్వామ్య పాలన అవసరమని జల నిపుణులు స్పష్టం చేశారు. అసలు నదీ ప్రవాహ నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు.

### ప్రకృతి ఆరాధనతో ప్రక్షాళన అవుతుందా?

ప్రకృతి ఆరాధన ద్వారా గ్లోబల్ వార్మింగ్ను అడ్డుకోగలమని ప్రధాని మోడీ ఈ నెల 24న వారణాసిలో తెలిపారు. అయితే దీనికి శాస్త్రపరమైన రుజువేమీ లేదు. ప్రకృతిని ఆరాధించడం ముఖ్యమే కావచ్చు. కానీ దానితో పాటు అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ఇప్పుడు ఆ చర్యలే కొరవడ్డాయి. ఈ విషయం సాధువులకు కూడా తెలుసు. ఉదాహరణకు గంగానది ప్రక్షాళన కోసం ప్రభుత్వం, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హరిద్వార్లోని మాత్రీ సదన్ సాధువులు పలు సందర్భాల్లో నిరాహారదీక్షలు చేశారు. 86 సంవత్సరాల వయసులో 2018 జూన్ 22న స్వామి జ్ఞాన్ స్వరూప్ సనంద్ నిరాహార దీక్ష ప్రారంభించారు. 112వ రోజున చనిపోయారు.

### అంచనాలే వేయని ప్రభుత్వం

గంగ ప్రక్షాళన కోసం కోట్లాది రూపాయల పన్ను చెల్లింపుదారుల సొమ్మును వెచ్చించినప్పటికీ మురుగు నీటి ప్రవాహం ఆగడం లేదు. దానిని నియంత్రించే నాథుడే లేదు. అక్రమ ఇసుక తవ్వకాలు పరిస్థితిని మరింత క్షీణింపజేస్తున్నాయి. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్ట్ కారణంగా నదిలో నీటి ప్రవాహం తగ్గే ప్రమాదం ఉంది. నదీ పర్యాటక ప్రాజెక్టులు కూడా గంగ ప్రక్షాళనకు అవరోధంగా ఉన్నాయి. ఇలాంటి కార్యకలాపాల ప్రభావాన్ని ప్రభుత్వం అంచనా వేయడం లేదు.

# కాంగ్రెస్‌లో మమత చిచ్చు!

**కూటమిలో టీఎంసీ పాత్రపై ఖర్గే వర్సెస్ అధీర్**
**అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించాల్సిందే లేదంటే బయటకు వెళ్లిపోవచ్చు: ఖర్గే**
**పార్టీ సేవకుడిగా నా పోరాటాన్ని ఆపలేను మమతా బెనర్జీని సమర్థించలేను: అధీర్**

కోల్‌కతా, : ఇండియా కూటమిలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వ్యవహారం కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతోంది. దీనిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ పీసీసీ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌదరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అధీర్ చౌదరి వైఖరి పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సీరియస్ అయ్యారు. ఇండియా కూటమి విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని అల్టిమేటం జారీచేశారు. ఇష్టంలేని వారు వెళ్లిపోవచ్చని హెచ్చరించారు. టీఎంసీ విషయంలో అధీర్ చౌదరి వైఖరితో అధిష్ఠానం ఏకీభవించడం లేదన్నారు. ఖర్గే ఘాటుగా హెచ్చరించినప్పటికీ అధీర్ ఏమాత్రం లెక్క చేయలేదు. మమత విషయంలో తన వైఖరి మారదని మరోసారి స్పష్టం చేశారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై తనకు నమ్మకం లేదని, ఆమె బీజేపీవైపు వెళ్లవచ్చని కాంగ్రెస్ నేత అధీర్ చౌదరి చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందించారు. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్టీ అధిష్ఠానమే తప్ప అధీర్ కాదని స్పష్టం చేశారు. 'ఇండియా కూటమికి బయటి నుంచి మద్దతిస్తానని మమత బెనర్జీ చెప్పారు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఎదురయ్యాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ హయాంలోనూ కమ్యూనిస్టులు బయటి నుంచి మద్దతిచ్చారు' అని ఖర్గే గుర్తుచేశారు. అయితే ఇక్కడ నిర్ణయాలు తీసుకునేది అధీర్ చౌదరి కాదని.. కూటమి విషయంలో ఏదైనా కాంగ్రెస్ అధిష్ఠానమే నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ఆ నిర్ణయాన్ని అందరూ పాటించాల్సిందేనని, అలా చేయని వారు బయటకు వెళ్లవచ్చని ఘాటుగానే హెచ్చరించారు. ముంబైలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ.. మమత ఇండియా కూటమిలో భాగమేనని అన్నారు.

### ఎవరు చెప్పినా వినను: అధీర్

ఇండియా కూటమిలో మమత పాత్రపై ఖర్గే స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ.. టీఎంసీ అధినేత్రిపై కాంగ్రెస్ నేత అధీర్ చౌదరి విమర్శలు కొనసాగించారు. ఎవరు ఏం చెప్పినా.. సీఎం మమత, ఆమె పార్టీపై విమర్శలు కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. తనను,




కాంగ్రెస్ పార్టీని అంతం చేయాలనుకున్న మమత గురించి తాను సానుకూలంగా మాట్లాడలేనని తేల్చిచెప్పారు. 'పార్టీ సేవకుడిగా నా పోరాటాన్ని ఆపలేను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు. టీఎంసీకి వ్యతిరేకంగా నా ఈ పోరాటం సైద్ధాంతిక పోరాటం. బెంగాల్‌లో పార్టీని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో టీఎంసీ, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయి' అని అన్నారు.

### బెంగాల్‌లో ఖర్గే పోస్టర్లు ధ్వంసం

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధీర్ చౌదరిపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడిన మరుసటి రోజే.. ఆ రాష్ట్రంలో ఖర్గే పోస్టర్లు ధ్వంసమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఎదుట ఖర్గే పోస్టర్లు, హోర్డింగులపై నల్ల రంగు పూసిన గుర్తు తెలియని వ్యక్తులు.. వాటిపై 'తృణమూల్ కాంగ్రెస్ ఏజెంట్' అని రాశారు. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగి ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అగ్రనేతలు, అధీర్ చౌదరి మధ్య విభేదాలు సృష్టించాలనే ఉద్దేశంతో టీఎంసీనే ఈ పని చేసి ఉంటుందని కాంగ్రెస్ నేత ఒకరు ఆరోపించారు. ప్రస్తుతం బహరంపూర్‌లో ఉన్న అధీర్ చౌదరి కూడా ఈ సంఘటనపై అసంతృప్తి వ్యక్తం చేశారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారని పేర్కొన్నారు.

### యూపీలో బీజేపీకి ఒక్క సీటే

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఒకే ఒక్క స్థానంలో గెలుస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అలహాబాద్ లోక్‌సభ స్థానం ఇండియా కూటమి అభ్యర్థి, కాంగ్రెస్ నేత ఉజ్వల్ రమణ్ సింగ్‌కు మద్దతుగా ప్రయాగ్‌రాజ్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీతోపాటు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'మీరు ఇది విన్నారా? నరేంద్రమోదీ బీజేపీ కోసం ఉత్తరప్రదేశ్‌లో క్యోటో(వారాణసీ) సీటును మాత్రమే గెలుస్తున్నారు' అని అన్నారు. వారాణసీని జపాన్‌లోని సుందర నగరం క్యోటోలా తీర్చిదిద్దుతానని ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను రాహుల్ ఎద్దేవా చేశారు. అంతకుముందు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. కరోనా టీకాతో ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టిన బీజేపీ ఇప్పుడు రాజ్యాంగంపై దాడి చేస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ప్రయాగ్‌రాజ్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఫూల్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో తొక్కిసలాట జరిగింది. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ఇద్దరు ఈ సభకు హాజరవ్వగా ఇరుపార్టీల కార్యకర్తలు వేదిక దగ్గరకు వచ్చేందుకు యత్నించడంతో తొక్కిసలాట జరిగింది. కార్యకర్తలు, అభిమానులు ప్రశాంతంగా ఉండాలని రాహుల్, అఖిలేష్ పలుమార్లు కోరినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో చేసేది లేక ఎలాంటి ప్రసంగం చేయకుండానే ఇరువురు నేతలు సభ నుంచి వెళ్లిపోయారు. అనంతరం ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని ముంగారీకి వెళ్లిన వారికి అక్కడ కూడా ఇదే అనుభవం ఎదురైంది. ముంగారీలో సభలో తోపులాట జరిగింది.

### 'ఇండియా' అధికారంలోకి రాగానే సీబీఐ, ఈడీలకు తాళాలు!

ప్రతిపక్ష ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రాగానే సీబీఐ, ఈడీ కార్యాలయాలకు తాళాలు వేయాలని తాను ప్రతిపాదిస్తానని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ చెప్పారు. ఒక ఆంగ్ల పత్రిక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'సీబీఐ, ఈడీ మూతపడాల్సిందే. ఎవరైనా మోసానికి పాల్పడితే నిగ్గు తేల్చడానికి ఐటీ శాఖ ఉంది. ఇక సీబీఐ ఎందుకు? ప్రతి రాష్ట్రానికీ అవినీతి నిరోధక శాఖ ఉంది. అవసరమైతే దాన్ని ఉపయోగించుకోవచ్చు. బీజేపీ రాజకీయ ప్రత్యర్థులపైకి మాత్రమే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నా, కూల్చాలన్నా వాటిని వినియోగిస్తున్నారు. సీబీఐ, ఈడీలను ప్రయోగించి బీజేపీ ఏ విధంగా దోపిడీకి పాల్పడిందో ఎన్నికల బాండ్ల వ్యవహారం బట్టబయలు చేసింది' అని అఖిలేశ్ యాదవ్ వివరించారు.

## అధ్యక్షుడు రైసీ మృతిపై 5 రోజుల జాతీయ సంతాపం ప్రకటన



ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతికి సంతాపంగా ఐదు రోజుల పాటు జాతీయ సంతాపం దినాలుగా సుప్రీం లీడర్ ఖమేనీ ప్రకటించారు. గత రాత్రి హెలికాప్టర్ ప్రమాదంలో ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్-అబ్దోల్లాహియాన్ మరణించారు. ఇరానియన్-అజర్‌బైజానీ సరిహద్దులో క్విజ్ ఖలాసి డ్యామ్ ప్రారంభోత్సవం తర్వాత ఇరాన్ నగరమైన తబ్రిజ్‌కు వెళుతుండగా ఉన్నతాధికారులతో కూడిన విమానం పర్వత భూభాగాన్ని దాటుతుండగా కూలిపోయింది. ఇదిలా ఉంటే ఇబ్రహీం రైసీ స్థానంలో తాత్కాలిక అధ్యక్షుడిగా మొహమ్మద్ మొఖ్బర్ బాధ్యతలు స్వీకరించారు. మొఖ్బర్‌కు సుప్రీం లీడర్ అలీ ఖమేనీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అంతేకాకుండా అనుభవజ్ఞుడైన రాజకీయ వ్యక్తిగా పేరుగాంచారు. పాలనలో గణనీయమైన ప్రభావం చూపిన చరిత్ర ఉంది. మొహమ్మద్ మొఖ్బర్ సెప్టెంబరు 1, 1995లో జన్మించారు.. ఇరాన్ రాజకీయ, ఆర్థిక రంగాల్లో బలమైన వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2021 ఎన్నికల్లో రైసీ విజయం సాధించడంతో ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం సిట్టింగ్ ప్రెసిడెంట్ మరణం తర్వాత మొదటి వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మొఖ్బర్(69)కు అవకాశం దక్కింది. తాత్కాలిక హోదాలో ఈ అధ్యక్ష పదవిని చేపట్టారు. మరో 50 రోజుల్లో శాశ్వత అధ్యక్షుడి నియామకం జరుగుతుంది.

## జగన్నాథ ఆలయంలో ప్రధాని మోడీ పూజలు..



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. "పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మరియు మమ్మల్ని పురోగతి యొక్క కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని" తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ (ట్రెజరీ ఫండ్) తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్(బీజేడీ) ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.

## విద్యావంతులు, నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచన చేసి ఓటు వేయాలి..



ఎన్నికలకు ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇవాళ ఆయన నల్లగొండ జిల్లా దేవరకొండలో మాట్లాడుతూ.. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసిందన్నారు హరీష్ రావు. విద్యావంతులు, నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచన చేసి ఓటు వేయాలని, కాంగ్రెస్ కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుందన్నారు హరీష్ రావు. ముప్పై రోజులైనా వడ్లు కొనలేదని, తడిసిన ధాన్యం కొనుగోలు చేసే నాథుడు లేడని ఆయన వ్యాఖ్యానించారు. బోనస్ విషయంలో చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ కు శిక్ష తప్పదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా 30 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారో చెప్పాలన్నారు హరీష్ రావు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్ట భద్రులు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు తెలిపారు. తూకంలో కోతలు, ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సన్నాళ్లకే బోనస్ ఇస్తామన్నారని.. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఈ మాట అంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. మీడియా సమావేశం ఏర్పాటు చేయగానే కరెంట్ పోయిందని.. కరెంట్ తాను తెప్పించినాని రేవంత్ అంటాడని.. అసలు కేసీఆర్ ఉన్నప్పుడు ఎప్పుడైనా కరెంట్ పోయిందా? అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## స్పితిలో కంగనా రనౌత్ ఎన్నికల ప్రచారం..

## 'గో బ్యాక్' అంటూ నినాదాలు



బీజేపీ తరుపున మండి లోక్?సభ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగనా రనౌత్ కు నిరసన సెగ తగిలింది. సోమవారం హిమాచల్ ప్రదేశ్‌లోని లాహౌల్-స్పితి లోయలో ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్లింది. ఈ క్రమంలో.. అక్కడి ప్రజలు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. అంతేకాకుండా.. కంగనా రనౌత్, ప్రతిపక్ష నేత జైరాం ఠాకూర్‌ల కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో ఓ బీజేపీ కార్యకర్త గాయపడ్డాడు. కంగనా గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. కాగా.. కంగనా రనౌత్ మొదటిసారి కాజాలో ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వచ్చారు. ఇదిలా ఉంటే.. కొన్ని సంవత్సరాల క్రితం లో టిబెటన్ మత గురువు దలైలామా జ్ఞాపకాన్ని కంగనా షేర్ చేసింది. దీనిపై కూడా వివాదం చెలరేగింది. తర్వాత కంగనా క్షమాపణలు చెప్పింది. గత నెలలో.. కంగనా మెక్‌లియోడ్‌గంజ్‌కు వెళ్లి దలైలామాను కలుసుకుంది. ఈ క్రమంలో.. మీమ్‌పై తన వైఖరిని తెలియజేసింది. లాహౌల్ స్పితి జనాభాలో 70 శాతం మంది బౌద్ధమతాన్ని అనుసరిస్తున్నారు. లాహౌల్ స్పితికి రావడంపై నిరసనల గురించి ఇప్పటికే హెచ్చరించింది. ఈ క్రమంలో.. హెలిప్యాడ్‌కు 100 మీటర్ల దూరంలో బీజేపీ తన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై ప్రతిపక్ష నాయకుడు (ఎల్ఓపి) జైరామ్ ఠాకూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. ఈ ఘటన దురదృష్టకరమని, పక్కా ప్రణాళికతో కూడిన కుట్ర అని పేర్కొన్నారు. మరోవైపు.. కంగనా రనౌత్ కాన్వాయ్‌పై జరిగిన దాడులకు కాంగ్రెస్‌దే బాధ్యత అని బీజేపీ పేర్కొంది. ఈ క్రమంలో.. రాళ్లు రువ్వడం, నినాదాలు చేయడంపై బీజేపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.

# ఐదు శతాబ్దాల మేళత్తూరు భాగవత మేళ





శ్రీరంగంలోని రంగనాథాలయం జరుపుకునే ఉగాది మీకు తెలుసా? ఆ కావేరీ రంగనాథుడు తెలుగు ఉగాదే జరుపుకుంటాడు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు అనగానే భౌతికమైన ప్రాంతాలు అనే నిర్వచనాన్ని అలవోకగా తీసుకోవడం వల్ల కొన్ని కీలకమైన విషయాలు చేజారిపోయాయేమో అని అనిపిస్తుంది. ప్రతి ఏటా నరసింహ జయంతికి తంజావూరుకు సమీపంలో ఉండే మేళత్తూరు అనే గ్రామంలో తెలుగు భాగవతమేళ సాంప్రదాయం సుమారు ఐదు శతాబ్దాలుగా ఉందంటే తెలుగు పునాదులు ఏ స్థాయిలో ఉన్నాయో గమనించాలి. కావేరీ తీరంలో ఉండే ఈ మేళత్తూరు, తెలుగు భాషతో కర్ణాటక సంగీతానికి పీఠాన్ని, చట్టాన్ని సిద్ధం చేసిన త్యాగరాజస్వామి సమాధి ఉండే తిరువయ్యారుకు ఎంతో దూరంలో లేదు. 1550లో విజయనగర సామ్రాజ్య చక్రవర్తులు చెవ్వప్ప నాయకుని కుమారుడైన అచ్యుతరాయలను తంజావూరు పాలకుడిగా నియమించారు. కళాదృష్టితో భాగవతమేళ సంప్రదాయ నైపుణ్యంలో నిష్ణాతులైన 500 మంది బ్రాహ్మణులకు భూదానం సమృద్ధిగా చేసి ఆశ్రయం కల్పించారు. అదే అచ్యుతాపురం లేదా ఉన్నతాపురం. దీనినే తమిళంలో మేళత్తూర్ లేదా మేళట్టూర్ అని అంటారు. త్యాగరాజ స్వామికి సమకాలీనులైన మేళత్తూరు వెంకటరామశాస్త్రి రచించిన పది నాట్యనాటకాలను ఇప్పుడు ఈ మేళత్తూరు భాగవత మేళ కళారూపానికి ప్రామాణికంగా పరిగణిస్తున్నారు. వెంకట్రామశాస్త్రి తండ్రి గోపాలకృష్ణయ్య, కూచిపూడి సిద్ధేంద్రయోగికి మిత్రులు, సమకాలీనులనీబీ వీరిద్దరూ నారాయణ తీర్థుల శిష్యులని అంటారు. అంతకుమించి నారాయణ తీర్థులు కూడా కొంతకాలం ఈ మేళత్తూరులో ఉన్నారని కూడా నమ్ముతున్నారు. కూచిపూడి, భరతనాట్యం వలే సంపద్వంతమైన శాస్త్రీయ కళ 'మేళత్తూరు భాగవతమేళ'. అయితే ఇది నాట్య పద్ధతుల కన్నా విభిన్నమైనది. ఎందుకంటే ఈ కళారూపం నాట్యం, నాటకం మేళవింపు. అంతకుమించి నాట్యంలో అవకాశాలు లేని పురుషులకు అవకాశం కల్పించాలని ఈ ప్రయోగం జరిగింది కనుకనే, ఇందులో నటన, నాట్యం, గానం, సంగీతం ఈ మూడింటిని పురుషులే నిర్వహిస్తారు. అంతకుమించి స్త్రీ పాత్రలను కూడా (ఇప్పటికీ) పురుషులే ధరిస్తున్నారు. అందువల్లనే స్త్రీ పాత్రలకు సంభాషణలు చాలా చాలా తక్కువగా ఉంటాయి లేదా ఉండనే ఉండవు. భరతనాట్యం తమిళ ప్రాంతంలోనూ కూచిపూడి తెలుగు ప్రాంతంలోనూ వృద్ధి చెంది ప్రాచుర్యం గడించాయి. అయితే మేళత్తూరు భాగవతమేళ పూర్తి సాంప్రదాయ బద్ధంగా, కొన్ని కుటుంబాల మధ్యనే నిలిచిపోయింది. సరైన గుర్తింపు, వేదిక లేకపోవడంతో దీనిని జానపద కళారూపంగా కూడా పేర్కొనడం కూడా ఉంది. ఇది తెలుగు కళారూపం కానీ, నిలబడి సాగుతున్నది తమిళ ప్రాంతానికి కేంద్ర స్థానం వంటి తంజావూరు చెంత. కనుకనే రెండు, మూడు దశాబ్దాల క్రితం దాకా ఈ భాగవతమేళ గురించి ప్రధాన స్రవంతి సమాచారంగా కూడా మనకు తెలుగుప్రాంతంలో అందుబాటులో ఉండేది కాదు. ఒకప్పుడు చాలా ప్రాంతాల్లో ఈ భాగవతమేళ నడిచేది. మొన్న మొన్నటిదాకా తంజావూరు ప్రాంతంలో శాలియమంగళం, శూలమంగళం, నల్లూరు, ఊతకాడు, పులిమేడు, గోవిందాపురం, తిరువిళ నెల్లూరు, తేపేరమానల్లూరు వంటి గ్రామాల్లో విరివిగా ప్రదర్శనలు జరిగేవి. ఇప్పటికీ చెదురుమదురుగా జరుగుతున్నాయి కూడా. అయితే వీటిలో ఊరు ఊరుకూ ప్రదర్శనల్లో కొంత తేడా కూడా కనబడుతుంది. కొన్ని చోట్ల నాట్యం ప్రధానంగా ఉండడం, కొన్నిచోట్ల నాటకంలాగా ఎక్కువ సంభాషణలు ప్రధానంగా ఉండడం కూడా గమనించవచ్చు. నిజానికి తెలుగు, తమిళ భాషల్లో మహోరక్తి కట్టిన 'భక్త ప్రహ్లాద' సినిమాకు కూడా ఈ కళారూపమే మాతృక అని అన్నా ఆశ్చర్యం లేదు. ఏడెనిమిది సంవత్సరాల క్రితం మేళత్తూరు ప్రదర్శనకు వెళ్ళినప్పుడు, తెల్లవారుజామున మూడు, నాలుగు ఊర్లు కూడా వెళ్లి ఆయా ప్రదర్శనలను కొంత కొంత పరిశీలించిన అనుభవం భవదీయుడుకు ఉంది. అయితే కేంద్ర స్థానం మాత్రం మేళత్తూరు మాత్రమే. ఇప్పటికీ ప్రతి నరసింహ జయంతికి విద్యుత్ దీపాలు లేకుండా, అరటి బోదెల మీదుంచిన ఆముదం దీపాల వెలుగులో ఈ ప్రదర్శనను మహానిష్టగా చేస్తున్నారు. వెంకట్రామశాస్త్రికి ముందే ఈ కళారూపం మొదలై స్థిరపడి ఉండాలి. అయితే శాస్త్రి పది నాట్యనాటకాలను రచించి చట్రాన్ని సిద్ధం చేశారు అందులో 9 తెలుగు కాగా ఒకటి తమిళం. ప్రహ్లాద చరిత్ర, రుక్మిణి కళ్యాణం, సీతా కళ్యాణం, ఉషా పరిణయం, కృష్ణ జనన లీల, మార్కండేయ చరిత్ర, పార్వతీ కళ్యాణం, ధ్రువ చరిత్ర, హరిహర లీలా విలాసం, హరిశ్చంద్ర. తంజావూరు ప్రాంతం తెలుగు నాయకులు, తర్వాత మరాఠీ ప్రభువుల చేతికి వెళ్ళింది. వారు కూడా ఈ కళా సంప్రదాయాన్ని ప్రోత్సహించారనడానికి ఆధారాలు ఉన్నాయి. 1696-1797 మధ్యకాలంలో జీవించిన మహారాజు రెండవ ఏకోజి 'శాకుంతలం' అనే మరాఠీ భాగవత మేళను రచించారు. ఈ కళాసంప్రదాయాలు తాళపత్ర గ్రంథాల కాలం నాటివి. అవి ఉచ్ఛ దశలో ఉన్నప్పుడు అచ్చు సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. కనుక ప్రధానంగా మౌఖికంగానే వాటిని నేర్చుకొని, నైపుణ్యం సాధించారు. తర్వాతి కాలంలో ఈ కళారూపంలో ప్రవేశించిన వారు తమిళ లిపిలో రాసుకుని ప్రదర్శించడం మొదలైంది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి ముందు, తర్వాత ఈ కళారూపం పట్ల పెద్దగా ఆసక్తి చూపినట్టు లేదు. అంతకుముందు కాలంలో రాజసంస్థానాల తోడ్పాటుతో పరిఢవిల్లాయి. గడచిన ఏడు దశాబ్దాలలో మేళత్తూరు గ్రామం తెలుగు ప్రాంతపు సరిహద్దుకు 500 కిలోమీటర్లు కావడంతో మనం చాలా సాంస్కృతిక మూలాలను మరిచిపోయినట్టే దీన్ని కూడా మరచిపోయామేమో! 1964లో భాగవతమేళా నాట్య విద్యా సంఘం ఏర్పడింది. అంతకు ముందు ఎటువంటి బ్యానర్ లేకుండా ఈ ప్రదర్శనలు జరిగేవి. అయితే భారతం నటేశమయ్యర్ ఎంతో కృషి చేశారు. అంటే 60 ఏళ్లుగా ప్రతి నరసింహ జయంతికి తప్పనిసరిగా ఈ మేళత్తూరు వెంకట్రామ శాస్త్రి రచించిన 'ప్రహ్లాద చరిత్ర'ను ప్రదర్శింపబడుతూనే ఉంది. అలాగే మద్రాస్, కాంచీపురం, తిరవయ్యారు, తిరువనంతపురం ఇలా ఈ ప్రదర్శనలు ఆదరణ పాత్రమయ్యాయి. 'హరిశ్చంద్ర' నాట్య నాటకం తాళపత్ర ప్రతి ఈ విద్యా సంఘం దగ్గర జాగ్రత్తగా భద్రపరచబడింది. అలాగే నటేశమయ్యర్ చేసిన పరిశోధనలకు సంబంధించిన ఆధారాలు కూడా ఈ సంస్థ దగ్గరే ఉన్నాయి. 1995లో 'మార్కండేయ' ప్రతిని తొలిసారి వ్యాఖ్యానంతో ప్రచురించారు. 2013లో 'ఏన్షియంట్ టెంపుల్ థియేటర్ ఫామ్స్ ఆఫ్ సౌత్ ఇండియా' మోనోగ్రాఫ్‌ను కూడా ఈ విద్యా సంఘం ప్రచురించింది. ఇప్పుడు రెండు బృందాలు ఈ మేళత్తూరు భాగవతమేళ కళారూపాన్ని పరిరక్షిస్తూ ప్రచారం చేస్తున్నాయి. ఒక బృందానికి సారథి అయిన నటరాజన్ కొన్ని సంవత్సరాల క్రితం కనుమూయగా వారి తమ్ముడు కుమార్ ఈ కృషి కొనసాగిస్తున్నారు. మరొక వ్యక్తి ఆర్.మహాలింగం అయ్యర్. మేళత్తూరులో కె.రామలింగ అయ్యర్, భాగ్యలక్ష్మి దంపతులకు 1954 సెప్టెంబర్ 13న జన్మించిన మహాలింగం ఎనిమిదేళ్ల వయసులో ఈ కళారూపంలోకి స్త్రీ పాత్రల ద్వారా ప్రవేశించారు. 1975లో ఎకనామిక్స్‌తో బీఏ పూర్తి చేసినా, ఈ కళారూపం మీద మక్కువతో ఏ ఉద్యోగంలో చేరకుండా అదే ఊరులోనే ఉండిపోయారు. పద్మశ్రీ బాలు భాగవతార్‌తో పాటు కలైమామణి పీకే సుబ్బయ్యర్, కలైమామణి టిజి పావు పిళ్ళై, కలైమామణి హేమాంబరనాథన్ వంటి వారు మహాలింగం గురువులు. 1989 నుంచి ఒక నిష్ఠగా, మహాలింగం ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా ఉత్సవంగా కొనసాగిస్తున్నారు. దాతల విరాళం ఉంటుంది, కానీ కొన్నిసార్లు అది సరిపోక ఇబ్బంది పడిన సందర్భాలు లేకపోలేదు. ఒకసారి అగ్ని ప్రమాదంలో ఎంతో నష్టం సంభవించింది కూడా. సినీనటుడు అరవిందస్వామి తండ్రి విడి.స్వామి మేళత్తూరు గ్రామానికి చెందినవారే. వీరు స్థాపించిన 'మెలట్టూరు భాగవతమేళా నాట్య నాటక ట్రస్ట్' నల్లి కుప్పస్వామి చైర్మన్‌గా ఈ కార్యక్రమాలు చేస్తోంది. ఆ గ్రామంలో ఉండే నరసింహ దేవాలయం ప్రాంగణంలోనే ఒక స్థిరమైన ఆడిటోరియం కూడా ఇప్పుడు నిర్మాణమైంది. వీటన్నిటికీ కేంద్ర బిందువుగా నిలిచింది మహాలింగం అయ్యర్. మహాలింగం తన బృందంతో ప్రదర్శనలను మేళత్తూరులో ఏటా నిర్వహిస్తూనేబీ తిరుపతి, హైదరాబాదు, గుంటూరు, రాజమండ్రి వంటి తెలుగు ప్రాంతాలతో సహా ఇతర ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. దీనికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం, తెలుగు విశ్వవిద్యాలయం వంటివి ఎంతో కొంత సాయం చేస్తున్నాయి. కానీ ఇంకా పెద్ద ఎత్తున దోహదపడాల్సిన అవసరం ఉంది. ఈ భాగవతమేళలో పాల్గొనే నటులు వేర్వేరు ఊళ్ళలో ఉద్యోగాలు చేస్తూ ప్రదర్శన ఉన్న సమయంలో మాత్రం తప్పనిసరిగా వచ్చి పాల్గొనడం రివాజు. ప్రధాన మేళత్తూరు భాగతమేళా ప్రతులన్నీ తెలుగులోనే ఉన్నాయి, వీటిని తెలుగు తెలియని వారు కంఠస్థం చేసి ప్రదర్శన ఇస్తున్నారు. ఇలా జరిగినప్పుడు జరగబోయే, జరిగే ప్రమాదాలు గమనించి మహాలింగం అయ్యర్ 2016 నుంచి వీటిని పరిష్కరించి ప్రచురిస్తున్నారు. అది కూడా తెలుగులో ఒక పేజీ, దానికెదురు పేజీలో సంస్కృతంలో ఉంటుంది. ఇంతవరకు ప్రహ్లాద చరిత్ర, సీతా కళ్యాణం, మార్కండేయ చరిత్ర, ఉషా పరిణయం, కృష్ణ జననం ప్రచురించారు. ఈ సంవత్సరం మే 21వ తేదీ నరసింహ జయంతి రోజున మేళత్తూరులో 'హరిశ్చంద్ర' పుస్తక ఆవిష్కరణతో పాటు 'ప్రహ్లాద చరిత్ర' ప్రదర్శన కూడా ఉంటుంది.

# వ్యవసాయ విద్యుత్-కొత్త డిస్కాం-పర్యవసానాలు



కమిషన్ ఇచ్చిన చార్జీల ఉత్తర్వు ప్రకారం 2024-25లో రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు 11299 మి.యూ అవసరం. ఎల్.టి, హెచ్.టి కేటగిరీలలో వ్యవసాయానికి, అనుబంధ కేటగిరీలకు కలిపి మొత్తం 18279 మి.యూ అవసరం. కమిషన్ నిర్ధారణ ప్రకారం డిస్కాంలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే సంప్రదాయేతర, ఆర్.ఇ 17578 మి.యూ. ఇందులో సెప్టెంబరు నుండి వచ్చే ఏడాది మార్చి వరకు 'సెకి' నుండి లభించే సౌర విద్యుత్ 3204 మి.యూ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే జల విద్యుత్ కలిపి ఇది 21452 మి.యూ అని కమిషన్ నిర్ధారించింది. 'సెకి' సరఫరా చేసే విద్యుత్‌తోనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరాన్ని తీర్చాలంటే కొత్త డిస్కాంకు 2026-27 నుండే సాధ్యమవుతుంది. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ, దాని అనుబంధ కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తెస్తే, దానికి ఇంకా అదనంగా విద్యుత్ అవసరమవుతుంది. కొత్త డిస్కాం కింద చేయబోయే ఏర్పాటును బట్టి ప్రస్తుత డిస్కాంలపై దాని ప్రభావం ఎలా ఉంటుందనేది పరిశీలించాల్సి వస్తుంది. ప్రస్తుత డిస్కాంల కిందనున్న కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తీసుకు వచ్చిన మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ మేరకు పంపిణీ నష్టాలు కూడా తగ్గి, అవి కొనుగోలు చేసే ఆర్.ఇ శాతంగా పెరుగుతుంది. 2027-28 నుండి ప్రస్తుత మూడు డిస్కాంలు కనీసం ఏ మేరకు ఆర్.ఇ కొనుగోలు చేసి తీరాల్సి వస్తుందనేది ఆ సంవత్సరం నుండి అమలులోకి వచ్చే విధంగా భవిష్యత్‌లో కమిషన్ జారీ చేసే ఆర్‌పిపిఓపై ఆధారపడి ఉంటుంది. కొత్త డిస్కాం పరిధిలోకి తెచ్చే కేటగిరీల డిమాండు మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ విధంగా మిగులు విద్యుత్ పెరిగిన మేరకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించి, ఆ మేరకు కొనుగోలు చేయని విద్యుత్‌కు స్థిర చార్జీల భారాన్ని మూడు డిస్కాంల వినియోగదారులపై మోపాల్సి వస్తుంది. 17000 మి.యూ సౌర




విద్యుత్‌ను కొత్త డిస్కాంకు బదిలీ చేశాక, ప్రస్తుత మూడు డిస్కాంల పరిధిలో అమలులో ఉన్న పిపిఎల ప్రకారం సగటున యూనిట్ విద్యుత్ కొనుగోలు వ్యయం పెరుగుతుంది. దానితో పాటు మూడు విద్యుత్ పంపిణీ కంపెనీల పరిధిలోని కేటగిరీల వినియోగదారులకు యూనిట్‌కు కాస్ట్ ఆఫ్ సర్వీస్ (సిఒఎస్) పెరుగుతుంది. తత్ఫలితంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీగాని, చార్జీలుగాని, రెండూగాని పెరుగుతాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు ఏ ప్రాజెక్టుల నుండి ఎంత విద్యుత్‌ను ఏ ధరలకు కొంటున్నారు? ఏ డిస్కాం ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారనే వాటి వల్ల ఉచిత విద్యుత్ విధానం కొనసాగినంత కాలం తేడా ఏమీ ఉండదు. అయితే, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, నేరుగా ప్రయోజనం బదిలీ (డిబిటి) అమలు జరిగితే పర్యవసానాలు ఎలా ఉంటాయనేది చూడాలి. ప్రైవేటు డిస్కాంలను మోడీ ప్రభుత్వ విధానం ప్రకారం అనుమతిస్తే, వాటి పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ చేయాల్సిన బాధ్యత కొత్త డిస్కాం ఏర్పాటు వల్ల వాటికి ఉండదు. అధిక లాభాలు వచ్చే ప్రాంతాల, కేటగిరీల వినియోగదారులు ప్రైవేటు డిస్కాంల పరిధిలోకి వచ్చే మేరకు ప్రస్తుత మూడు డిస్కాంల డిమాండు ఆ మేరకు తగ్గి, మిగులు విద్యుత్, దానితో ముడిపడిన భారాలు వినియోగదారులకు పెరుగుతాయి. క్రాస్ సబ్సిడీ ఆదాయం, లాభాలు తగ్గుతాయి. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం ప్రధానంగా ఎ.పి జెన్కో థర్మల్ ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి తగ్గించాల్సి వస్తుంది. జెన్కో, డిస్కాంలకు సిబ్బంది అవసరం తగ్గి, వారి ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. అవి ఆర్థిక సంక్షోభంలో పడే ముప్పు ఏర్పడుతుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2005 జూన్ 8న జారీ చేసిన విద్యుత్ నిబంధనల ప్రకారం, సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను రాష్ట్ర కమిషన్ మార్చగూడదు. సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను పరిగణించి సంబంధిత ప్రాజెక్టు నుండి డిస్కాంలు విద్యుత్ కొనుగోలు చేయవచ్చా అనేది రాష్ట్ర కమిషన్ నిర్ణయించవచ్చు. అయితే 'సెకి' విషయంలో సిఇఆర్‌సి చార్జీలను నిర్ణయించక ముందే ఎపిఇఆర్‌సి డిస్కాంలు ఆ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. సెయిల్ పి1 నుండి 625 మె.వా విద్యుత్ కొనుగోలుకు కమిషన్ షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన తీరును గత జనవరి 29న జరిగిన బహిరంగ విచారణలో మేము ప్రశ్నించగా, కొత్తగా విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునే ముందు తమ అనుమతి పొందాలని గత కమిషన్ ఆదేశం జారీ చేసిందని, ఆ ఆదేశం చట్ట విరుద్ధమైనదని కమిషన్ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. అయితే, ఆ ఆదేశం ఉన్నది గనుక దాని ప్రకారం 'సెయిల్' నుండి విద్యుత్ కొనుగోలుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చామని ఆయన చెప్పారు. గత కమిషన్ ఇచ్చిన ఆదేశం చట విరుద్ధమైనపుడు, ప్రస్తుత కమిషన్ దానిని పాటించకుండా, విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు కమిషన్‌లో ముందస్తు అనుమతి డిస్కాంలకు అవసరం లేదని ఆదేశం ఇచ్చేందుకు అడ్డంకి ఏమీ లేదు. డిస్కాంలు కమిషన్‌లో పిపిఎ, సంబంధిత ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం, చార్జీలు, ఆ విద్యుత్ అవసరాన్ని వివరిస్తూ, సంబంధిత పత్రాలతో పిటిషన్ దాఖలు చేసినపుడే, కమిషన్ వాటిని తన వెబ్‌సైట్లో ఉంచి, ఆసక్తిగల వారి నుండి నివేదనలను ఆహ్వానించి, వాటిపై బహిరంగ విచారణ జరిపి, ఉత్తర్వులు ఇచ్చే విధానం 25 ఏళ్ళుగా అమలు జరుగుతున్నది. సెయిల్, సెకి వ్యవహారాలు దానికి విరుద్ధంగా ఉన్నాయి. 'సెకి' వ్యవహారానికి సంబంధించిన పత్రాలను, ఒప్పందాలను బహిర్గతం చేయకుండా, బహిరంగ విచారణలు జరపకుండా కమిషన్ పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యం సూత్రాలకు తిలోదకాలిచ్చింది. చార్జీలు, ట్రూఅప్ క్లెయిములపై తప్ప మిగిలిన అంశాలపై బహిరంగ విచారణలు అవసరమని చట్టంలో లేదని తన పత్రికా పకటనలో పేర్కొన్న కమిషన్ 25 ఏళ్ళుగా ఎపిఇఆర్‌సి అనుసరిస్తున్న విధానాలను విస్మరిస్తున్నది.

విద్యుత్ చట్టం-2003 ప్రకారం తన అధికారాలను వినియోగించేటపుడు, విధులను నిర్వర్తించేటపుడు, రాష్ట్ర కమిషన్ పారదర్శకత ఉండేటట్లు చూడాలి (సెక్షన్ 86(3)). కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంలో అదానీ గ్రూపుకు ఎడాపెడా ప్రయోజనాలు చేకూరుస్తున్న, వాస్తవాలను మరుగు పరుస్తున్న, అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై విచారణకు చర్యలు తీసుకోకుండా దాటవేస్తున్న నేపథ్యంలో 'సెకి' వ్యవహారంలో ఎపిఇఆర్‌సి వ్యవహరించిన తీరును చూడాలి.

# బ్లాక్ చీరలో ఇస్మార్ట్ అందం అదుర్స్



నన్ను దోచుకుందువటే సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ అమ్మడు తెలుగు లో ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలో నటనకు మరియు డైలాగ్ డెలవరీకి బాడీ లాగ్వేంజ్ కి మంచి మార్కులు దక్కించుకుంది. / ఇస్మార్ట్ శంకర్ తర్వాత కచ్చితంగా ఈ అమ్మడు బిజీ అవ్వడం ఖాయం అని అంతా అనుకున్నారు. కానీ ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. కరోనా వల్ల కొన్నాళ్లు ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆ తర్వాత కూడా ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవకాశాలు దక్కలేదు. సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడి అందాల ఆరబోత రెగ్యులర్ గా కంటిన్యూ అవుతుంది. తాజాగా బ్లాక్ చీర కట్టు లో కన్నుల విందు చేసింది. సాధారణంగా చీర కట్టు లో ముద్దుగుమ్మలు చాలా అందంగా ఉంటారు. అలాంటిది తెలుపు మరియు నలుపు రంగు చీరల్లో మరింత అందంగా ఉంటారు. నభా నటేష్ బ్లాక్ చీర కట్టు లో నడుము అందం చూపిస్తూ వయ్యారాలు పోతూ చేసిన సందడి అంతా ఇంతా కాదు. కుర్రకారు చూపు తిప్పుకోనివ్వనంత అందంగా ఉన్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న నభా నటేష్ కి ఆఫర్లు ఎక్కువ రాకపోవడం విడ్డూరంగా ఉంది. ముందు ముందు అయినా ఇంతటి అందంకు వరుస ఆఫర్లు రావాలని కోరుకుంటున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# కియారా బ్యూటీ కేన్స్ కే కొత్తకళ!

కియారా బ్యూటీ కేన్స్ కే కొత్తకళ! భారతీయ అందాలతో కేన్స్ ఉత్సావాలు కళకళలాడుతున్నాయి. బాలీవుడ్ భామలు అందచందాలతో ఒకరికొకరు పోటీ పడుతోన్న వైనం వావ్ అనిపిస్తుంది. రెడ్ కార్పెట్ పై ఏ భారతీయ నటి వాక్ చేసినా? ఒక్కసారిగా అక్కడో వేవ్ మొదలైపోతుంది. అంతగా కేన్స్ ఈవెంట్ కి బాలీవుడ్ భామలు కనెక్ట్ అయిపోయారు. ఇప్పటికే ఐశ్వర్యారాయ్, శోభిత ధూళిపాళ, ఊర్వశి రౌతేలా లాంటి భామల హొయలు చూసాం. తాజాగా కియారా అద్వాణీ కూడా కేన్స్ ఫ్యాషన్ ఎంపికలో భాగంగా మెరిసింది. వైట్ కలర్ డిజైనర్ దుస్తుల్లో కియారాని చూడటానికి రెండు కళ్లవు చాలవు అన్నంత అందంగా ప్రాజెక్ట్ అయింది. తెలుపు రంగు స్లీవ్ లెస్ ఎంతో ఫ్లజెంట్ గా కార్పెట్ పై వాక్ చేసింది. అమ్మడు ముస్తాబైన విధానం ప్రతీది కియారాని ఎంతో అద్భుతంగా హైలైట్ చేసాయి. ముఖ్యంగా కియారా చెవులకు ధరించిన డిజైనర్ చెవులీలు మాత్రం మరింత హైలైట్ అనాలి. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ వైట్ కలర్ యాక్సరసీస్ మరింత బ్యూటీని యాడ్ చేసాయి.ఆ ఈవెంట్ కి సంబంధించిన ఫోటోలు కొన్ని లాంగ్ షార్ట్ లో క్లోజ్ లో నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమా నులంతా కియారా అందానికి మంత్రముగ్దులవుతున్నారు. ఓట్ పర్ కియారా అంటూ భారతీయులంతా ఆమెని సపోర్ట్ చేస్తున్నారు. మోడ్రన్ గాళ్ ల్ గా కియారాకి మంచి గుర్తింపు ఉంది. ఇన్ స్టాలో అమ్మడు ఎలాంటి డిజైనర్ దుస్సందర్భాలెన్నో. ఇక కియారా సినిమాల విషయానికి వస్తే తుల్లో అలరిస్తుందో చెప్పాల్సిన పనిలేదు. మోడ్రన్ కా బాప్ అనిపించిన రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజర్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తన పాత్రకి సంబంధించి షూటింగ్ కూడా ముగించిందని వార్తలొచ్చాయి. ఈసినిమా హిట్ అయితే కియారా పేరు పాన్ ఇండియాలో మారు మ్రోగిపోతుంది. అలాగే బాలీవుడ్ లో నూ కొన్ని ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది.






# థై థండర్ షోస్‌తో మతులు చెడగొడతోంది!



"ఈ కాళ్లను పట్టుకు వదలనన్నవి చూడే నా కళ్లు.. ఆ చూపులనల్లా తొక్కుకు వెళ్లకు దయలేదా అసలు?".. సిధ్ శ్రీరామ్ ఆలపించిన అల వైకుంఠపురములో పాట (సామజవరగమన)ను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. చార్ట్ బస్టర్ రింగ్ టోన్ ఇంకా చాలా మొబైల్స్ లో మోగుతూనే ఉంది. / నిజానికి పూజా హెగ్డే పొడుగు కాళ్ల సౌందర్యం గురించి ఎంత వర్ణించినా తక్కువే. సిరివెన్నెల సీతారామ శాస్త్రి ఇహలోకంలో లేరు కానీ ఇప్పుడు ఇదిగో ఈ థై - థండర్ సొగసును ఇలా చూస్తే 'సామ జవరగమన'కు సీక్వెల్ సాంగ్ రాసేవారేమో! .. కానీ ఇప్పుడు కుర్రకారు ఎవరికి వారే సామజవరగమన సీక్వెల్ సాంగ్ ని ఊహించుకుంటున్నారు. అల వైకుంఠపురములో సాంగ్ లో పూజా పొడుగు కాళ్ల అందాన్ని అంతే అందంగా విజువలైజ్ చేసారు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాల్లో పూజా కాలి సౌందర్యం ఎలివేషన్ అంతకుమించి అనిపిస్తోంది. తాజాగా ఇన్ స్టాలో పూజా షేర్ చేసిన ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో దుమ్ము దులుపుతోంది. ఇంతందం థై సొగసులు ఆరబోస్తుంటే యూత్ కామెంట్లతో చెలరేగిపోతున్నారు. కాఫీ రన్ అంటూ సింపుల్ ఫోజ్ తో పూజా కట్టి పడేసింది. అయితే తన థై అందాలను కవర్ చేస్తూ పూజా ధరించిన డెనిమ్ ఫ్రాక్ పిక్చర్ పర్ఫెక్ట్ సొగసును ఆవిష్కరించడంతో ఇప్పుడు బోయ్స్ కి మైండ్ బ్లాంక్ అయింది అంతే! ఇటీవల అవకాశాలు చేజారినట్టే కనిపించినా కానీ పూజాకు కెరీర్ పరంగా ఎలాంటి ఢోఖా లేదు. పూజా తదుపరి షాహిద్ కపూర్ సరసన ఓ క్రేజీ చిత్రంలో నటిస్తోంది. అలాగే నాగచైతన్య సరసన అవకాశం అందుకుందని కథనాలొచ్చాయి. పూజా ఇటీవలే 45 కోట్ల విలువ చేసే కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. ముంబైలో ఖరీదైన ఏరియాలో ఈ ఇల్లు ఉంది.





# సామ్.. జంప్ సూట్ లో సింపుల్ గా!

ఏ మాయ చేసావే అంటూ ఫస్ట్ మూవీతోనే తెలుగు సినీ ప్రియులను మాయ చేసిన సమంత.. 14 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతోంది. తన యాక్టింగ్ తో సత్తా చాటుతోంది. కెరీర్ స్టార్టింగ్ లో కమర్షియల్ సినిమాలు చేసిన సమంత.. ఈ మధ్య సోలో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తూ అదరగొడుతోంది. అక్కినేని నాగచైతన్య తో పెళ్లి అయిన తర్వాత కూడా నంబర్ వన్ హీరోయిన్ గా సాగిన ఈ అమ్మడు.. విడాకుల తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొంది. / కొన్ని నెలల క్రితం మయోసైటిస్ వ్యాధి బారిన పడ్డ సమంత.. కొన్నేళ్లుగా ట్రీట్మెంట్ తీసుకుంటోంది. విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన తర్వాత విదేశాలకు వెళ్లిపోయింది. సినిమాలకు కూడా సామ్ గ్యాప్ ఇచ్చింది. విదేశాల్లో ఫుల్ రెస్ట్ తీసుకుని కొండల్లో, కోనల్లో సేదతీరింది. పలు ఆధ్యాత్మిక ప్రదేశాలు కూడా విజిట్ చేసింది. ఇక రీసెంట్ గా సమంత.. ఇండియాకు చేరుకుంది. వరుస సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఇక సినిమాలకు దూరంగా ఉన్నా.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటోంది సమంత. ఎప్పటికప్పుడు పిక్స్ పోస్ట్ చేస్తుంటోంది. ఒక్కోసారి గ్లామర్ గేట్లు ఎత్తేసి అందాలు ఆరబోస్తుంటోంది. అదిరిపోయే ఔట్ ఫిట్లలో ఫోటోస్ దిగి పంచుకుంటోంది. తన ఫాలోవర్స్ ను డైలీ పలకరిస్తూ ఉంటోంది. కొన్ని సార్లు హెల్త్ కు సంబంధించిన విషయాలు కూడా షేర్ చేస్తుంటోంది. సామ్ క్రేజీ పిక్స్ డైలీ ట్రెండింగ్ లోనే ఉంటుంటాయి. అయితే సమంత.. తాజాగా ఇంట్రెస్టింగ్ పిక్స్ అండ్ వీడియోస్ షేర్ చేసింది. ఫస్ట్ పిక్ లో సామ్.. డీసెంట్ జంప్ సూట్ లో సింపుల్ గా పోజు ఇచ్చింది. మరో ఫోటోలో వైట్ టీ షర్ట్, జీన్ ప్యాంట్ తో అట్రాక్ట్ చేస్తోంది. తన పెట్స్ పిక్స్ కూడా షేర్ చేసింది. ఓ పెట్ ను ఆడిస్తూ ముద్దు పెడుతున్న వీడియో పోస్ట్ చేసింది. కారు అండ్ ఫ్లైట్ లో ట్రావెల్ చేస్తున్న గ్లింప్స్ కూడా పంచుకుంది. ప్రస్తుతం సామ్ పిక్స్, వీడియోస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక త్వరలోనేడియోలో సమంత.. సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో సందడి చేయనుంది. అమెజాన్ ప్రైమ్ వీఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన సిటాడెల్ సిరీస్ కోసం సామ్ చాలా కష్టపడింది. రీసెంట్ గా తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పై 'మా ఇంటి బంగారం' సినిమాను అనౌన్స్ చేసింది. కానీ ఆ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించలేదు. మరి ఈ చిత్రం అప్డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

